# ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక : " క్రీస్తులో "




**శీర్షిక :** ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది** : క్రీ.శ. 60

**రచన స్థలం :** రోమ (చెరశాల నుండి)

**ఎవరి కోసం వ్రాశాడు :** ఎఫెసీలో ఉన్న సంఘానికి

**ముఖ్య వచనాలు :** "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకు అనుగ్రహించెను.. కాబట్టి మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వీకముతోను నడుచుకొనవలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (ఎఫెసీ 1:3, 4:1).

**ముఖ్య పదాలు :** "లో" (93 సార్లు), "కృప" (12 సార్లు), "నడత" (8సార్లు), "శరీరము" (8 సార్లు)

**ఉద్దేశం :** "క్రీస్తులో" ముఖ్యపదం

రోమా పత్రిక **:** "క్రీస్తులో" మనం నీతిమంతులుగా తీర్చబడ్డాము (3:24)

1 కొరింథీ **:** "క్రీస్తులో" మనం పవిత్రపరచబడ్డాము (1:2)

2 కొరింథీ : "క్రీస్తులో" మనం నిరూపించబడ్డాం (11:19)

గలతీయులకు : "క్రీస్తులో" మనం విమోచించబడ్డాం (2:4)

ఎఫెసీయులకు : "క్రీస్తులో" మనం హెచ్చించబడ్డాం (1:3)

ఫిలిప్పీయులకు : "క్రీస్తులో" మనం అతిశయం పొందాము (1:26)

కొలొస్సయి : "క్రీస్తులో" మనం సంపూర్ణులం (2:9)

ఫిలేమోను : “క్రీస్తులో” మనం కృపనొందితిమి (15:3)

1 థెస్సలోనీయులకు : “క్రీస్తులో” మనం నిరీక్షణ కలిగియున్నాము (1:3)

2 థెస్సలోనీయులకు : “క్రీస్తులో” మనం మహిమపరచబడ్డాము (1:12)

1 తిమోతి: “క్రీస్తులో” మనం విశ్వాసనీయులం (1:18)

2 తిమోతి: “క్రీస్తులో” మనం విజేయులం (14:6)

తీతు : “క్రీస్తులో” మనం మాదిరిలము (2:7)

**అంశము :** విశ్వాసుల పరలోక స్థాయి, ఈ స్థాయికి తగిన జీవనశైలి.

నీ సమీప బంధువు ఒకడు చనిపోతూ, తనకున్న యావదాస్తిని, నీ పేరున వ్రాయుబడిన వీలునామా ప్రతిని లాయరు నీ కోసం వెదకి పట్టుకొచ్చి ఇచ్చాడనుకొనుము. అది ఇంతకుముందే నీ సొంతం అయితే ఆ విషయం లాయరు చెప్పేదాకా నీకు తెలియదు. ఇది అసాధ్యమని అనిపించవచ్చును గాని ఇది నిజం. దేవుడు నీతో సంప్రదించాలని ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. ఎఫెసీ పత్రికలో మనం స్వాస్థ్యముగా పొందబోయే ఐశ్వర్యాన్ని గురించి మనకు తెలియచేస్తూన్నాడు. భౌతిక సంపద మనతో రాదు, అది పాడైపోతుంది. కాని నిత్యం మనతోఉండే సంపద అధ్యాత్మిక సంపదే.

**ఎఫెసీపట్టణం:** ఆ రోజుల్లో మూడు ముఖ్య పట్టణాల్లో ఎఫెసీ ఒకటి. న్యూయార్కు సిటీలాంటిది. మూడు సంవత్సరాలపాటు పౌలు ఇక్కడ కాలం గడిపెను. సంఘానికి ఇది వ్యూహాత్మక స్థలం.

**క్రీస్తులో మనం : (1-3) -** తండ్రియైన దేవుడు రక్షణను ఏ విధంగా ప్రణాళిక చేశోడో (ఎంపిక-గతం, ప్రస్తుతం, భవిష్యత్ 1:4-6), ఆయనే శిల్పి ఆ తరువాత కుమారుడైన దేవుడు దానిని సమకూర్చాడు (విమోచన-గతం, ప్రస్తుతం, భవిష్యత్( (1:13-14). దేవుని ప్రణాళిక ప్రకారం, యేసు నిర్మించిన దానికి వీలునామా పత్రాన్ని మనకు అందించేవాడు పరిశుద్ధాత్మ దేవుడు. అయితే ఇదంతయు కృపచేతనే సాధ్యమైంది (2:8-9). దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు. ఆయనకు మన గురించి సమస్తం తెలుసు, అయినా ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. ఆ ప్రేమ మనకు ఉ చితముగా భేషరతుగా ఇవ్వబడింది. కృప అందులో ఉంది. ఆయన ప్రేమను సంపాదించేది, పోగొట్టేది లేదు. అయితే ఆయన ప్రేమను తిరస్కరించవచ్చును

దేవుని సహితం తిరస్కరించవచ్చును. అయితే ఆయన మనలను ప్రేమించకుండా ఆపలేము. ఆయన ప్రేమను గుర్తించి, అంగీకరించేందుకు తీర్మానం చేసుకుంటే, ఇంతకు ముందెన్నడు లేని విధంగా ఆనందాన్ని అనుభవిస్తాము.

**మనలో క్రీస్తు - (4:6)**

| **1-3 జీవించుట ఎలా** | **నీవేమై ఉన్నావు 4-6** |
|---|---|
| విశ్వాసి **స్థాయి** | విశ్వాసి **అభ్యాసం** |
| పరలోకంలో **హోదా** | భూలోక **స్థాయి** |
| క్రీస్తులో మన **స్వాస్థ్యం** | క్రీస్తులో మన జీవితం |
| సిద్ధాంతం | ఆచరణ |

ఆయన వాడుక ప్రకారం మొదట (భాగంలో) చెప్పబడిన సిద్ధాంతాలను రెండవ భాగంలో అన్వయింపచేస్తాడు పౌలు. క్రీస్తులో మనకున్న స్థానాన్ని బట్టి ఆయనవలె మనం జీవించాలి. పరిశుద్ధమైన జీవితాన్ని జీవించాలి. భర్తలకు, భార్యలకు, తల్లితండ్రులకు, పిల్లలకు, దాసులకు యజమానులకు అన్వయింపచేస్తాడు. ముఖ్యమైన అధ్యాత్మిక పోరాటం, సర్వాంగ కవచం గురించి వివరిస్తూ ముగిస్తాడు. యేసువలె జీవించడానికి ఇష్టపడేవారు, యేసుకోసం జీవించేవారు, ఆధ్యాత్మిక ఎదుగుదల విముక్తికై పోరాడటానికి సిద్ధంగా ఉండాలి. ఎందుకనగా ఎదుగుటకు చేసే ప్రతి ప్రయత్నాన్ని శత్రువు లయపరచుటకు ప్రయత్నం చేస్తూ ఉంటాడు.

## ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక సంక్షిప్త వివరణ

ప్రారంభము 1:1-2

**1. క్రీస్తులో మనం ( విశ్వాసుల స్థానం - పరలోకంలో) 1-3**

ఎ) ఎంపికచేయబడి ముద్రించబడినవారు 1:3-23

1) అధ్యాత్మిక ఆశీర్వాదాలు 1:3

2) తండ్రియైన దేవుడు ప్రణాళిక చేశాడు 1:4-6

3) కుమారుడైన దేవుడు సమకూర్చెను 1:7-12

4) పరిశుద్ధ దేవుడు వ్రాయింపచేసెను 1:13-14

5) పౌలు ప్రార్థన 1:15-23

బి) కృపచేత రక్షింపబడ్డాం 2:1-10

1) సమస్య - 2:1-3

2) పరిష్కారం 2:4-8

3) స్థితి - విశ్వాసం 2:8-10

సి) ఒకే శరీరంలో ఐక్యత 2:11-12

డి) శరీరంలో సమానత్వం 3:1-21

**2. మనలో క్రీస్తు (విశ్వాసి జీవనశైలి - ఇహలోక స్థితి) 4-6**

ఎ) ఇతర విశ్వాసులతో సంబంధము 4:1-16

బి) ఆధ్యాత్మిక వరాలతో సంబంధము 4:7-16

సి) గత జీవితంతో సంబంధం 4:17-32

డి) కీడులో సంబంధం 5:1-17

ఈ) పరిశుద్ధాత్మతో సంబంధం 5:18-21


యఫె) గృహ జీవితంతో సంబంధం 5:22,6:4

జి) దాసులకు, యజమానులతో సంబంధం 6:5-9

హెచ్) సహవాసులతో సంబంధం 6:10-20

ముగింపు 6:21-24

# ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక : ఆనందం




**శీర్షిక :**ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది** : క్రీ.శ. 60-61

**రచన స్థలం :** రోమ్ (చెరశాల నుండి)

**ఎవరి కోసం వ్రాశాడు :** ఫిలిప్పులోనున్న సంఘానికి

**ముఖ్య వచనాలు :** "ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలి 4:4).

**ముఖ్య పదాలు:** "ఆనందం" (18సార్లు), "మనస్సు లేదా ఆలోచన" (10 సార్లు)

**ఉద్దేశం:**

| గలతీయులకు | ఎఫెసీయులకు | ఫిలఫ్పీయులకు |
|---|---|---|
| శైలీ | హేతుబకద్ధవాదన (ధర్మశాస్త్రంనుండి విడుదల) | బోధ ఆన్వయం సమాచారం, ఆదరణ |
| ముఖ్యఅంశం | రక్షణ విశ్వాసి స్వాస్థ్యం, | ఆనందమయ జీవితం |
| ఉద్దేశం సరిదిద్దుట | శిక్షణ ఇచ్చుట | ప్రేరేపించుట |
| స్వరం హెచ్చరిక | నెమ్మదిగాజయకరంగా | మృదువు ఆనందముగా |

**అంశం:** ప్రభువునందు ఆనందించుడి!

ప్రఖ్యాతిగాంచిన జర్మనీ వేదాంతి నిజ్కె ఒకసారి క్రైస్తవులను గురించి ఇలా అన్నాడు –" రక్షింపబడిన వారు మామూలు వ్యక్తులకంటె కొంచెం భక్తిగలవారిగా కనబడితే వారి రక్షణను నేను నమ్ముతాను." ఆదిమ సంఘం ఆనందంగా జీవించుట ద్వారా సమాజం మీద గొప్ప ప్రభావాన్ని చూపించగలిగారు. వారి ఆనందంలో వారిని ప్రోత్సహించుటకు తనకు ప్రీతికరమైన సంఘాలలో ఒకటైన ఫీలిఫ్పీ సంఘానికి వ్రాస్తున్నాడు. సరిదిద్దటానికి సమస్యలు లేవు పంచుకోవటానికి ఆనందం మాత్రమే మిగిలి ఉంది. పౌలు చెరశాలలో నుండి ఈ పత్రికను వ్రాశాడు.

**ఫిలిప్పీ పట్టణం :** ఈ పట్టణం థెస్సలోనిక పట్టణానికి సమీపముగా ఉన్నది. అది గ్రీకుల పట్టణం. ఈ పత్రికను వ్రాయుటకు 6-7 సంవత్సరముల క్రితం తన మూడవ మిషనరీ ప్రయాణంలో పౌలు ఈ పట్టణాన్ని సందర్శించాడు. పౌలు చెరశాలలో ఉన్నాడని ఫిలిప్పీ సంఘస్తులు విన్నప్పుడు  గృహ నిర్బంధములో ఉన్నందున ఇంటి అద్దె భోజన ఖర్చుల నిమిత్తం అతనికి డబ్బు అవసరం ఉండెను గనుక పౌలును చూసి రమ్మని కొంత సొమ్మును అందచేయుటకు ఎఫఫ్రోదీతును రోమ్ కు పంపించారు. ఎఫఫ్రోదీతు అక్కడే కొన్ని రోజులు ఉండి పనిచేసి సంపాదించి మొత్తాన్ని  పౌలుకు అందచేసెను. ఈ సమయంలోనే ఎఫఫ్రోదీతు రోగగ్రస్తుడై చనిపోయేటంతగా నీరసపడిపోయెను. పౌలు నేను బాగానే ఉన్నాను, ఎఫఫ్రోదీతు కూడా బాగున్నాడు. ఆనందంగా ఉండండి అని వ్రాసి పంపెను.

**1. సహాయంలో ఆనందం ( 1:3-11)** వారు తనకు పంపించిన సహాయం నిమిత్తం వారికి కృతజ్ఞతస్తుతులు తెలుపుతూ తన పత్రికను ప్రారంభించెను. వారు కొరకు ప్రారించి, తరువాత తన మనసులో ఉన్న మాటను వ్రాసెను.

**2. శ్రమలో ఆనందం (1-12-30)** వారనుకున్నారు చెరశాలలో వేయబడటంతో పౌలు పరిచర్య ఆగిపోయిందని అయితే పౌలు అంటాడు, పరిచర్య అగిపోలేదు. తానుపడుతున్నా శ్రమలు సువార్తవ్యాప్తికి దోహాదం చేశాయి అని వ్రాసెను. రక్షకభటులకు, కైసరు కుటుంబానికి తన సాక్ష్యాన్ని పంచుకునే అవకాశం ఆ విధంగా దొరికింది. వారిలో చాలామంది విశ్వాసులైయ్యారు. ఆంతేకాక ప్రార్థించుటకు కావలసినంత సమయం దొరికింది. తాను చెరలోవున్నవార్త క్రైస్తువులలో ఐక్యతను తీసుకొని వచ్చి కలిసికట్టుగా తనకోసం ప్రార్థించేలా చేసింది. అలాగే ఫిలిఫ్పీ కొలిస్సీ ఎఫెసీ ఫిలిమోను పత్రికలను వ్రాసి అవకాశం దొరికింది. నిజంగా ప్రభువు ప్రేమించువారికి సమస్తం సమకూడి జరుగును.(రోమా 8:28) అదనంగా శ్రమలు తనను క్రీస్తువలె మార్చే సాధనములుగా పౌలు చూసెను. మీరు కూడా శ్రమలగుండా వెళ్ళుచున్నప్పుడు కదలక స్థిరులై ఉండుడి అని వారిని హెచ్చరించెను.

**3. విధేయతలో ఆనందం - (2:1-10)** సమస్తములో యేసును ప్రధమస్థానం ఇచ్చుట ద్వారా ఆనందాన్ని పరిపూర్ణం చేసుకోండి అని పిలుపునిస్తున్నాడు. ఐక్యత, దీనత్వం ఆత్మత్యాగాలను అలవరచుకొనండి అని పిలుపునిస్తున్నాడు. ఉదాహరణలుగా క్రీస్తును, తనను, తిమోతి ఎఫఫ్రోదీతులను చూపెను

**4. రక్షణలో ఆనందం -(3:1-4:3)** అన్ని చోట్ల విస్తరించి వున్న అబద్ధ బోధకులను అనుసరించక, తనను అనుసరించమని వారికి సవాలు చేస్తున్నాడు.

**5. సమృద్ధిలో ఆనందం (4:4-19)** మీరు చేస్తున్న సమస్త విషయాలలో ఆనందం సమాధానాన్ని అనుభవించాలని ప్రార్థన చేస్తున్నాడు. వారు తనపై చూపిన శ్రద్ధ, అందించిన సహాయాన్ని బట్టి ఆనందిస్తున్నానని వారికి వ్రాశాడు. వారు తనకు డబ్బు పంపించే స్థితిలో లేరు అయిన వారు పంపించారు వారి చూపించిన శ్రద్ధ, వారు పంపించిన డబ్బు కంటే ఎంతోగొప్పది వారి విశ్వాసపూరితమైన ఇచ్చుటనుబట్టి దేవుడు సమృద్ధిగా దీవిస్తాడని వారికి అభయమిస్తూ వ్రాసెను. తరువాత తన పత్రికను ముగించాడు. ఫీలిఫ్పీలో ఉన్న కొందరికీ శుభాలు , క్లుప్త సందేశాలని పంపిస్తూ ముగించాడు. ఆ దినాలలో అది ఆనవాయితీ. తనతో వున్న వారి ద్వారా కూడా వారికి తెలిసినవారికి, సందేశాలను, శుభాలను అందులో పొందుపరచెను. వారిపట్ల తనకున్న ప్రేమ వారు తనపట్ల చూపినప్రేమ విధితమే. ఆ విధంగా ఒకరి పట్ల ఒకరు ఆనందిస్తున్నారు నీలోవున్న ఆనందాన్ని ఇతరులు గుర్తించి యేసుక్రీస్తు కారణం అని చెప్పు కుంటున్నారా? రక్షకుని యొద్దకు ఇతరులను ఆకర్షించే ఆనందాన్ని నీవు కలిగివున్నావు. అలాగే లేకపోతే ఆత్మఫలం కోసం దేవున్ని నేడే అడుగుము.

## ఫిలిప్పీ పత్రిక సంక్షిప్త వివరణ

ప్రారంభము 1:1-2

**1. సహాయములో ఆనందం - 1:3-11**

ఎ) వారి సహాయముకై పౌలు ధన్యవాదాలు 1:3-8

బి) వారి కోసం పౌలు ప్రార్థన 1:9-11

**2. శ్రమలో ఆనందము 1:12-30**

ఎ) సువార్తను వ్యాపింపచేయుటకు ఇబ్బందులు 1:12-18

బి) క్రీస్తును ఘనపరుచటకు ఇబ్బందులు 1:19-26

సి) శ్రమపడుటకు హెచ్చరికలు 1:27-30

**3 . విధేయతలో ఆనందం 2:1-30**

ఎ) హెచ్చరిక 2:1-4

బి) మాదిరి 1:క్రీస్తు 2:5-11

సి) అన్వయం 2:12-16

డి) మాదిరి 2 తిమోతి 2:17-18

ఈ) మాదిరి 3: తిమోతి 2:19-24

యఫ్) మాదిరి - 4 - ఎపఫ్రోదీతు 2:25-30

**4. రక్షణలో ఆనందం - 3:1-4:3**

ఎ) జాగ్రత్తలు 3:1

బి) ఛేదన ఆచరించువారి విషయమై జాగ్రత్త 3:2-6

సి) పౌలు ఉద్దేశం 3:7:16

డి) హెచ్చరిక 3:17-4:3

**5. సమృద్ధిలో ఆనందం 4:4-19**

ఎ) సమాధానం 4:4-9

బి) శక్తి 4:10-13

సి) సమకూర్పు 4:14-19

**ముగింపు** 4:20-23

# కొలస్సయిలకు వ్రాసిన పత్రిక:క్రీస్తు అన్నింటిలో మిన్న

**శీర్షిక :** కొలస్సయులకు వ్రాసిన పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 60

**రచన స్థలం** : రోమ్ (చెరశాలలో నుండి)

**ఎవరికోసం వ్రాయబడినది :** కొలస్సయి పట్టణంలో ఉన్న సంఘానికి

**ముఖ్యవచనాలు** : "అతడు ఆత్మయందలి మీ ప్రేమను మాకు తెలిపినాడు... మరియు ఆయనయందు మీరును సంపూర్ణులై ఉన్నారు ఆయన సమస్త ప్రధానులకును, అధికారులకును శిరస్సైయున్నాడు. (1:8, 2:10)

ముఖ్యపదం : "శిరస్సు" (3 సార్లు)

అంశం : క్రీస్తు ఆధిపత్యాన్ని చూపించుట – కేవలం సంఘానికి మాత్రమే శిరస్సు కాదు, మొత్తం విశ్వానికి శిరస్సు.

| | నిజమైన భోధను అందించుట | తప్పుడు భోధను సరిచేయుట |
|---|---|---|
| రక్షణను గురించి | రోమా పత్రిక | గలతీ పత్రిక |
| క్రీస్తు గురించి | ఎఫెస్సీ పత్రిక | కొలస్సీ పత్రిక |

మా పట్టణంలో ముఖ్య వీధికి దగ్గరలో ఒక భవంతి ఉంది. ఆ పట్టణం అది అతిపెద్దది లేదా అతి చిన్న భవంతి కాదు. నా చిన్నతనంలో ఆ బిల్డింగ్ మీదుగా అనేకసార్లు వెళ్లాను గానీ ఎప్పుడు దగ్గరగా వెళ్ళి తరచి చూడలేదు. ఒక రోజున ఆ బిల్డింగ్ లోపలికి వెళ్ళి చూస్తే అక్కడ ఆరాధన జరుగుతుంది. సహవాసం, స్తుతి ఆరాధన, మంచి వాక్య సందేశం ఎంతో ఆకర్షణీయంగాను, ఆనందంగా ఉండెను. ఒకప్పుడు ఆ బిల్డింగ్ అంటే అంతా ఆసక్తి ఉండేది కాదు గానీ ఇప్పుడు అది నాకెంతో ఇష్టమైనది. కారణం అక్కడ జరిగే ఆరాధనను బట్టి.

అలాంటి అనుభూతి కలిగించే గ్రంథమే బైబిల్‌లో ఒకటి ఉంది – అదే కొలస్సయులకు వ్రాసిన పత్రిక. అంత పెద్దది కాదు,అంత చిన్నది కాదు. అప్పుడప్పుడు పేజీలు తిరిగేస్తూ ఉంటాము గానీ ఎముందో తెరచి చూడము.

**నేపథ్యము :** లవోదేకియా పట్టణానికి సమీపంలో కొలస్సయి అనే చిన్న పట్టణం ఉంది. పౌలు ఈ పట్టణాన్ని ఎన్నడూ సందర్శించలేదు. పౌలు చుట్టూప్రక్కల ప్రాంతాలను దర్శించి సంఘాలను స్థాపించాడు. ఈ సంఘాన్ని, పౌలు స్థాపించిన సంఘాలలోని ఒక సంఘంవారు స్థాపించారు. చెరసాలలో ఉన్నప్పుడు ఈ పత్రికలో కూడా అంశాలు ఉంటాయి, దేవునికి నమ్మకంగా ఉంటామని వారిని ప్రోత్సహిస్తూ పౌలు ఈ పత్రికను వ్రాశాడు. "గ్నోస్టిసిజం" అనే అబద్ధ భోధను ఖండిస్తూ వ్రాసెను. యూదా, 1 యోహాను పత్రికలు ఇలాంటి భోధను ఖండిస్తాయి. మానవాళి అంతటి మీద జ్ఞానోదయం పొందిన కొంతమంది మేధావులు అధికారం కలిగి ఉంటారు అనేది "గ్నోస్టిసిజం" వాదం. దేవుడు ఒక వ్యక్తి కాదు ఒక శక్తి మాత్రమే. పాపం నుండి రక్షణ పొందాలి అని వారు నమ్మరు "న్యూఏజ్" అనే వేదిక మీది నుండి అలనాటి ఆ దుర్భోదే ఇప్పుడు మళ్ళీ పుంజుకునేలా సాతానుడు చేస్తూన్నాడు. పౌలును అలాంటి భోధను ఖండిస్తూ ఈ పత్రికను వ్రాసెను. యేసు సత్యవంతుడు అని ఋజువుపరుస్తూ రాశాడు. ఇలాంటి తప్పుడు భోధను ఖండిస్తూనే యేసు సత్యం అని చూపాలి. క్రీస్తు అందరికంటెను, అన్నింటిలోను మిన్న అనే సత్యాన్ని గట్టిగా నొక్కి చెప్పాల్సిన అవసరం మనకు కూడా ఉంది. అబద్ధ బోధకులను ఎత్తిచూపే బదులు యేసే సత్యం అనే విషయాన్ని ఎత్తి చూపాలి. క్రీస్తు అందరి కంటెను, అందరిలోను శ్రేష్టుడని చూపిస్తాడు.

**1. హెచ్చించబడిన క్రీస్తు (1:15:29) –** సర్వసృష్టికి, సంఘానికి క్రీస్తు హెచ్చించబడెను. సమస్తాన్ని సమాధానపరచే వ్యక్తిగా కూడా హెచ్చింపబడెను. మానవుని, దేవున్ని సమాధానపరిచిన ఒకే ఒక వ్యక్తి క్రీస్తు. మనకు మారుగా శిలువలో ఆయన చేసిన బలియాగాన్ని బట్టి ఆయన సమాధానపరిచే పరిచర్యకు శ్రీకారం చుట్టాడు. యేసును

ఎరుగుటే నిజమైన జ్ఞానము, అన్నింటికీ జవాబు గలదని ఉప్పొంగే నకిలీ వ్యవస్థలను నమ్మవద్దని పౌలు కొలస్సయులనూ, సంఘస్తులనూ హెచ్చరిస్తూ వ్రాసెను.

**2. హెచ్చించబడిన క్రైస్తవుడు (2:1-23)** - వేదాంతంపైన కూడా హెచ్చించబడిన క్రీస్తు మనకున్నాడు గనుక అబద్ధ భోదల నుండి పూర్తిగా వైదొలగుడి. ధర్మశాస్త్రంమీద ఆధారపడిన ఏ వ్యవస్థైన విఫలం కాక తప్పదు. క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానం ద్వారా మనం వాటినుండి విడుదల పొందాం. మర్మయుక్తమైన మన సంప్రదాయ భోధలకంటెను క్రీస్తు అధికుడని పౌలు రాస్తున్నాడు.

**3. హెచ్చించబడిన పిలుపు - 3:1 - 4:6** త్వరలోనే  యేసు మన కోసం తిరిగి వస్తాడు, అయినప్పటికీ మనం అయనలా ఉండాలి. ఆయన వచ్చినప్పుడు పూర్తిగా ఆయనవలె మారుతాము. క్రీస్తు స్వారూప్యము జీవితంలోని అన్ని రంగాలలో; కుటుంబ, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక జీవితంలో ప్రస్ఫుటం కావాలి. క్రీస్తు అందరికి ప్రభువు కాకపోతే ఆయన అసలు ప్రభువే కాడు. ఆయన నీ జీవితంలో ప్రథమ స్థానం పొందేలా చూడుము. ఆయన నీ జీవితంలో అన్నింటిలో మిన్న. ఆయన నీ జీవితంలో అన్నీ తానై ఉండక పోతే ఆయనకు తగిన స్థానం నీవు ఇవ్వలేదని  అర్థం.

**కొలస్సీయులకు వ్రాయబడిన పత్రిక సంక్షిప్త వివరణ:**

**1. హెచ్చించిబడిన క్రీస్తు (క్రీస్తు అన్నింటికి సరిపోయినవాడు) 1అధ్యా.**

ఎ) క్రీస్తు గుణలక్షణాలు 1:15-23

1) సర్వసృష్టికి శిరస్సు 1:15-20

2) సర్వసమాధానకర్త 1:21-23

బి) క్రీస్తు ఆజ్ఞ 1:24-29

**2. హెచ్చించబడిన క్రైస్తవుడు (క్రీస్తును గురించిన అబద్ధ భోధ) 2 అధ్యా.**

ఎ) వేదాంతానకి పైగా హెచ్చించబడినవాడు 2:1-10

బి) ధర్మశాస్త్రంపైన పైగా హెచ్చింపబడినవాడు 2:11-17

సి) మర్మభోధకంటెపైన హెచ్చింపబడినవాడు 2:18:19

డి) మత పీఠాలపైన హెచ్చించబడినవాడు 2:20-23

**3. హెచ్చించబడిన పిలుపు (క్రీస్తు నుండి పునరుత్థాన జీవితం) 3-4 అధ్యా.**

ఎ) పిలుపు ఖచ్చితత్వాలు 3:1-4

బి) మన పిలుపు లక్షణాలు 3:5-4:6

1) అనుదిన జీవితం 3:15-17

2) గృహంలో 3:18-21


3) దాసుని యజమానుని సంబంధాలలో 3:22-4:1

4) ప్రార్థనలో 4:2-4

5) సాక్ష్యము మరియు సందేశం 4:5-6

ముగింపు 4:7-18

# ఫిలోమోను : క్రైస్తవ సౌజన్యం




**శీర్షిక :** ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 60

**రచన స్థలం :** రోమ్ (చెరసాలలోనుండి)

**ఎవరికోసం వ్రాశాడు :** కొలస్సయిలోవున్న ధనవంతుడు, పలుకుబడిగల ఫిలోమోనుకు

**ముఖ్య వచనం :** "కాబట్టి నీవు నన్ను నీతో పాలవానిగా ఎంచిన యెడల నన్ను చేర్చుకొన్నట్టు అతనిని చేర్చుకొనుము. అతడు నీకు ఏ నష్టమైనను కలుగ జేసిన యెడలను నీకు ఏమైన ఋణమున్న యెడలను, అది నా లెక్కలో చేర్చుము. పౌలను నేను నా స్వహస్తముతో ఈ మాట వ్రాయచున్నాను. అది నేనే తీర్తును. అయినను నీ ఆత్మ విషయములో నీవే నాకు పడి యున్నావని నేను చెప్పనేల?" (17-19)

**ముఖ్యపదాలు:** "ప్రేమ" "వేడుకొనుచున్నాను" "దాసుడు" "ప్రయోజకుడు"

**ఉద్దేశము:** ఒనేసిమస్ విషయంలో కనికరంతో వ్యవహరించుమని ఫిలేమోనును వేడుకొనుట. ఒనేసిమస్ ఫిలేమోను దాసుడు, అతనిని తిరిగి పంపించే ఉద్దేశంతో వ్రాశాడు.

**అంశం :** క్రైస్తవ సౌజన్యం, క్షమాపణ

కొన్ని సంవత్సరాల క్రితం రీడర్ డైజెస్ట్ అనే ఆంగ్ల పత్రికలో ఒక విషయం అచ్చు వేయబడింది – ఈ మధ్యకాలంలో ఒక స్నేహితునితో మాట్లాడుతూ, పేరు ప్రఖ్యాతి చిహ్నములు ఎంతో కష్టమై పోయాయి. అనేక మంది గొప్పవారు నూతన కారు, బొచ్చుతో తయారు చేయడిన కోటు, ఫ్లోరిడాలో విహార యాత్ర, ఒక పడవ, ఒక క్లబ్‌లో సభ్యత్వం, కాలేజీ డిగ్రీ ఇంకేమి మిగిలాయి? అని ఆ వ్యక్తిని అడిగాను అయనిచ్చిన జవాబు – "సంస్కారం". పౌలు వ్రాసిన ఈ చిన్ని పత్రికలో గొప్ప వ్యక్తి, ఎంత చక్కటి సంస్కారాన్ని అలవరచుకున్నాడో పౌలును చూస్తే తెలుస్తుంది.

**నేపథ్యం :** తాను చెరసాలనుండి విడుదల పొందకముందు ఫిలేమోనుకు పౌలు వ్రాశాడు. ఫిలేమోను యొక్క దాసుడైన ఒనేసిమస్ చెప్పాపెట్టకుండా పారిపోయాడు. రోమ్‌లో పౌలును కలుసుకున్నాడు. అక్కడ సువార్త విని రక్షణ పొందెను. ఒనేసిమస్ పౌలుకు ఎంతో ప్రయజనకరంగా ఉండెను. ఫిలేమోను పౌలుకు మంచి స్నేహితుడు. అతను కూడా పౌలు ద్వారా రక్షణ పొందెను. కొలస్సీయలో వున్న సంఘ నాయకులతో అతడు ఒకడు. అతని ఇంటిలోనే ఒక చర్చ్ నడిచేది. ఇప్పుడు పౌలు ఒనేసిమస్‌ను తిరిగి ఫిలేమోను దగ్గరకు పంపిస్తున్నాడు. అతని క్షమించి చేర్చుకొనుమని, జాగ్రత్తగా ఈ పత్రికను అధ్యాయనం చేసే క్రైస్తవ సౌజన్యం గురించి మనం తొందరగా నేర్చుకొనగలము.

ఒక స్నేహితునికి వ్రాసిన పత్రిక ఇది. పౌలు ఇక్కడ తన అపొస్తలత్వపు అధికారాన్ని వాడుకొనుటలేదు. సౌజన్యం చిన్న చిన్న త్యాగాలతో కట్టబడుతుంది. ఇతరులకు తనకంటే ముందు అవకాశమివ్వడం. ఇది హృదయంలో నుండి రాయాలి, సౌజన్యం ఇతరుల పట్ల నిజమైన ప్రేమ వైఖరీ.

**1. ఫిలేమోనును ప్రశంసించుట (4-7)** పౌలు ఫిలేమోను ప్రశింసిస్తూ, దేవుడు అతనిని మరింత అధికముగా జీవించమని ప్రార్థిస్తూ మొదలుపెడతాడు. పౌలు పట్ల అతడు వ్యవహరించే తీరును బట్టి మెచ్చుకొంటాడు. సువార్త వ్యాప్తికి ఏ విధముగా సహాయపడ్డాడో వివరించాడు. విమర్శ చేయడం చాలా తేలికే గాని దాని వలన ఎవరికి ఏ మేలు జరుగదు. మొత్తం సంఘం ఎదుట ఈ పత్రిక మొదట వినిపించబడిందని గుర్తు చేసుకొనుము. అది కేవలం ఫిలేమోనుకు మాత్రమే అందించబడింది అయినా మొత్తం సంఘం దానిని బట్టి మేలుపొందింది. విన్నపం చేయకముందు పౌలు ఫిలేమునును ప్రశంసించెను. ఇది క్రమము.

**2. ఒనేసిమసు కొరకు విన్నపం (8-17)** ఫిలేమోను విషయంలో తాను ఏ విధంగా తన హక్కును వదులుకున్నాడో అదే విధంగా ఒనేసిమస్ విషయంలో ఫిలేమోను తన హక్కును వదులుకోవాలని పౌలు కోరుతున్నాడు. ప్రేమను బట్టి కనికరముతోను, మర్యాదగాను వ్యవహిరించాలి అని ఫిలేమోనును కోరుతున్నాడు. ఒనేసిమస్ ను

క్షమించమని ఫిలేమోను పై వత్తిడి చేయక, అతని మీద నున్న ప్రేమను బట్టి ఒనేసిమస్‌ను తిరిగి పంపిస్తున్నాడు. ఒనేసిమస్‌ను మన్నించుట ద్వారా తిరిగి చేర్చుకొనుట ద్వారా ప్రేమను చూపించమని కోరుతున్నాడు. చెరసాలలో ఉన్నప్పుడు ఒనేసిమస్ తనకు ఎంతో సహకారిగా ఉన్నాడని పౌలు కితాబిస్తున్నాడు. ఒనేసిమస్ ను సహృదయంలో అంగీకరించుట నన్ను అంగీకరించుటే అని పౌలు తేటపరుస్తున్నాడు. ఈ విషయంలో ఫిలేమోను దైవభక్తిగల వానికి తగినట్లుగా వ్యవరిస్తాడని వాదిస్తున్నారు. అయితే ఈ విషయంలో ఏ మాత్రం ఒత్తడి చేయడం లేదు, బలవంత పెట్టుటలేదు. ఫిలేమోను సముచిత రీతిలో వ్యవహారిస్తాడనే అశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాడు. బంగారు నియమాన్ని ఆచరించి చంపిస్తున్నాడు.

ఒనేసిమస్ ఇప్పుడు ఫిలేమోను స్నేహితుడు, జతపనివాడు, సహోదరుడు, భాగస్వామి ఒనేసిమస్ ను తృణీకరించడం అంటే, పౌలును తృణీకరించడమే అది ఫిలేమోను చేయజాలడు. ఒనేసిమస్ ఫిలేమోనును విడిచి వెళ్ళుటకు చాల కారణాలను విశ్లేషించుట లేదు, అలాగు చేస్తే పరిస్థితి ఇంకా వికటిస్తుంది. క్రైస్తవ సౌజన్యం అనగా దోషియనిగాని, నిర్దోషియనిగాని నిరూపించడం కాదు.

**3. పౌలు వాగ్దానం (18-22 :** ఒనేసిమస్ అప్పును కూడా తానే తీర్చుతానని ఫిలేమోనుకు వాగ్ధానం చేస్తున్నాడు. పౌలు దగ్గర నుండి ఫిలేమోను డబ్బును తీసుకోడనుకోండి. ఫిలేమోను నుండి పౌలు ఏమీ ఆశీస్తున్నాడో ఆ విధంగానే ఫిలేమోను వ్యవహరిస్తాడని పౌలు నమ్మకం. విమర్శ కంటె, ఖండించడం కంటె ఒక వ్యక్తి పట్ల సద్భావన కలిగి ఉండటం అన్ని విషయంలో శ్రేయస్కరం. చెరసాల నుండి విడుదల పొందిన తరువాత ఒకసారి వీలు చూసుకొని కలువడానికి వస్తానని వాగ్ధానం చేశాడు. ఒక వ్యక్తిగా ఇతర విశ్వాసులతో ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉండాలో ఈ పత్రిక ద్వారా పౌలు తెలియజేస్తున్నాడు. మనకు కూడా ఇది చక్కటి ఉదాహరణ. గుర్తుంచుకోండి, సౌజన్యానికి పరిమితి లేదు!

**ఫిలేమోను సంక్షిప్త వివరణ:**

ప్రారంభం - 1-3

**1.** ఫిలేమోనును ప్రశంసించుట 4-7

ఎ) ఫిలేమోను ప్రార్థన 4

బి) ఫిలేమోను స్తుతి 5-6

సి) ఫిలేమోను సంతోషం 7

**2. ఒనేసిమసు విన్నపం 8-17**

ఎ) పౌలుతో వ్యక్తిగత పరిచయం 8-10

బి) ఒనేసిమస్ ప్రయోజనకత్వం 11-16

సి) ఒనేసిమస్ క్షమాపణ 17

**3. పౌలు వాగ్ధానం 18-22**

ఎ) ఒనేసిమస్ చెల్లింపు 18-20

బి) పౌలు ప్రతిజ్ఞ - 21

సి) పౌలు ఉద్దేశం 22

పౌలు వ్యక్తిగత ద్వేషకులు 23-25

# 24 జి. అఖరు ప్రయాణాలు

**పౌలు ఆఖరు ప్రయాణాలు**

**మార్క్ 60 – మార్చ్ 62 –** విడుదల చేయబడక ముందు రోమ్‌లో పౌలు రెండు సంవత్సరాలు ఖైదీగా ఉండెను. అక్కడ అప్పటికే బలమైన సంఘం స్థాపించబడినందున అక్కడ వున్న సంఘ నాయకులలో కొందరికి బోధించెను తన కథను వారికి వినిపించగా అనేక మంది యూదులైన నాయకలు వచ్చి ఎంతో శ్రద్ధగా విన్నారు. తిమోతీ, ఎపఫ్రా, లూకా, ఒనేసిమస్, మార్క్, థేమస్ అనువారు పౌలుతో ఉండిరి. చెరసాలలో ఖైదీగా వున్నప్పుడే ఎఫేసీయులకు, కొలస్సయులకు, ఫిలిప్పీయులకు, ఫిమేమోనుకు పత్రికలు వ్రాసెను. ఇప్పుడు అవి మన బైబిలులో పుస్తకాలు. తరువాత ఆయన విడుదల పొందెను. అతని విడదలను యూదులు వ్యతిరేకించలేదు, అతనిని ఆపలేమని వారికి తెలుసు.

**ఇతర సంఘటనలు** : ఈ సమయంలోనే ఆదిమ సంఘంలో ఇతర సంఘటనలు జరుగుచుండెను. క్రీ.శ. 60లో మత్తయి, లూకా సువార్తలను వ్రాశారు. క్రీ.శ. 62లో యేసు సహోదరుడైన యాకోబు హతసాక్షి అయ్యెను. అదే సమయంలో పేతురు రోమ్ పట్టణాకి వెళ్ళెను.

**మార్చ్ 62 – 67** వరకు ఈ 5 1/2 సంవత్సరాలు పౌలు ఎంతో స్వేచ్ఛ కలిగి ఉండెను. అతడు విరివిగా ప్రయాణం చేసి పరిచర్య చేశాడు. అయితే అతని ఆరోగ్యం క్షీణించింది. ఇతరులు సంఘానికి ముందుకు తీసుకొని పోవుచుండిరి. అయినా పౌలు విషయంలో దేవునికి ఒక నిర్ధిష్టమైన పని ఉండెను. ఈ సమయంలో పౌలు సంచార సూవార్తికునిగా అనేక చోట్లను దర్శించెను.

**వసంతం 62 – ఆఖరు వరకు –** తిమోతితో పాటు ఎఫెసీ పట్టణానికి వెళ్ళెను. అక్కడ తిమోతిని విడిచి వేరేచోటికి వెళ్ళెను (1 తిమోతి 1:3).

**62–63 శీతాకాలం –** తనకిష్టమైన మాసిదోనియా సంఘం, ఫిలిప్పీకు పౌలు వెళ్ళెను

(ఫిలి 1:26, 2:24). ఎఫెసీ, ఫిలిప్పీ ఈ రెండు సంఘాలంటే పౌలుకు ఎంతో ఇష్టం. శీతాకాలం మొత్తం ఇక్కడే గడిపెను. ఇక్కడ ఉన్నప్పుడే తిమోతికి పత్రికను వ్రాసెను. ఎఫెసీ సంఘంలో కాపరిగా తిమోతి పని చేయుచుండెను. నోటి దురుసుగల స్త్రీలు, అబద్ధ భోధకులు తిమోతిని ఎంతో ఇబ్బందులపాలు చేసినందున, తిమోతి ఎఫెసీని విడిచివెళ్లాలనే నిర్ణయానికి వచ్చెను, అయితే పౌలు తిమోతిని వారించి, ధృఢంగా ఉండమని ఉద్భోదించెను. తిమోతిని కలుసుకోవాలనుకున్నప్పుడు గానీ, వ్యక్తిగతంగా కలుసుకోవటం వీలుకానందున పత్రికను వ్రాసి పంపించెను.

**వసంత 63-64 వరకు** :చిన్నాసియాలో గడిపెను. మొదటి సంక్షోభ స్థితిని ఎదుర్కొంటున్న తిమోతిని ధైర్యపరుచుటకు ఎఫెసీ పట్టణానికి వెళ్ళెను. చిన్నాసియాలో వున్న సంఘాలన్నింటికీ ఎఫెసీ ముఖ్య కేంద్రం. యోహాను, మరియలు ఎఫెసీలోనే నివాసం చేశారు. చుట్టు ప్రక్కల వున్న 7 సంఘాలకు (ప్రకటన 2-3 అధ్యాయాలలో పేర్కొనబడినది)

లవోదికయ మరియు హీరాపోలిస్‌లో ఎఫఫ్రా నాయకుడు. అతడు పౌలు ప్రాణ స్నేహితుడిగా చెరశాలలో ఉన్నప్పుడు కలుసుకున్నాడు. ఆ ప్రాంతములో అబద్ధ బోధకులు హెచ్చుగా ఉండినందున సంఘములో సత్యాన్ని స్థిరపరచుటకు పౌలు అక్కడికి వెళ్ళెను. ఈ రెండు పట్టణాలు ఒకే లోయలో 6మైళ్ళ దూరంలో ఉండేవి. ఈ రెండిటి మధ్య నది ప్రవహించేది. కొలోస్సీ ఈ రెండింటికి పైన 10 మైళ్ళ దూరంలో ఉంది. పౌలు కొలొస్సీయులకు వ్రాసిన పత్రికను ఎఫఫ్రా వారికి అందజేశాడు. ఈ కాలంలో పౌలు కొలొస్సీకి మొదటి విదేశీప్రయాణాన్ని చేశాడు ఆయన ఆ పట్టణాన్ని దర్శించక ముందే వారికి పత్రికను వ్రాసి పంపాడు. పౌలు చెరశాలలోఉన్నప్పుడు ఆ పట్టణ వాస్తవ్యుడు ఎఫఫ్రా సంఘాన్ని స్థాపించెను. ఆయనను అనువైనప్పుడు దర్శిస్తానని వ్రాసెను. ఒనేసిమస్ అక్కడివాడే. పౌలు చెరశాలలో ఉన్నప్పుడు వీరు ఎంతో సహాయం చేశారు. అందుకు వందనాలు చెల్లిస్తున్నాడు పౌలు.పౌలు మరో ప్రాణ స్నేహితుడు అప్పియా కూడా ఆ పట్టణస్థుడే. అతడు ఫిలేమోను కుమారుడు, కాపరులలో ఒకడు.

**ఇతర సంఘటనలు** : పౌలు ఎఫెసీలో ఉన్నప్పుడు అక్కడక్కడ మిగతా సంఘటనలు జరిగెను. లూకా తన సువార్తకు అనుబంధంగా తన స్నేహితుడైన థియోఫిలాకు అపొస్తలుల కార్యాలు అనే గ్రంథాన్ని వ్రాసెను. రాత్రివేళ సర్కస్ మాక్సిమస్‌లో క్రీ.శ. 64, జూలై 18న అగ్ని ప్రమాదం సంభవించింది. ఐదురోజుల వరకు మంటలు చెలరేగి రోమ్ నగరం చాలా మట్టుకు కాలిపోయింది. రోమ్‌ను తనకు నచ్చినట్లు తిరిగి నిర్మించుకోవచ్చునని నీరో చక్రవర్తే తగుల బెట్టించాడనే పుకారు పట్టింది. అయితే ఆ నిందనుండి తప్పించుకొనుటకు ఆ నేరాన్ని క్రైస్తవుల మీదకు నెట్టివేశాడు. ఆందువలన గొప్ప హింసలు చెలరేగాయి.

ఈ సమయంలోనే క్రీ.శ 64లో పేతురు రెండవ పత్రికను వ్రాశాడు. అయితే కొద్దికాలానికే నీరో చక్రవర్తిచే హతసాక్షి ఆయెను.

**వసంతం 64 – వసంతం 66 –** నీరో చక్రవర్తిని ప్రసన్నం చేసుకొనుటకు అంతట అధికారులు క్రైస్తవులను చంపేశారు. ప్రత్యేకంగా నాయకులు వెంటపడ్డారు. పౌలును మరి ముఖ్యంగా చంపాలని చూశారు. అందుకే ఆయన స్పెయిను దేశానికి వెళ్ళెను. అయితే పేతురు హతసాక్షి అగుటకు, అనుమతిచ్చిన దేవుడు పౌలును స్పెయినకు పంపించి తప్పించెను. మాదిదోనియాలో, చిన్నాసియా పనిని నెరవేర్చెను. ఇతర కాపరులు నాయకులుగా తర్భీదు పొందుతూ చక్కగా పనిచేయుచుండిరి. హింసలవలన కొన్ని రోజులు అజ్ఞాతంలో పరిచర్య కొనసాగించడింది. అ విధంగా పౌలు చిన్నాసియా నుండి, స్పెయిన్‌కు వెళ్ళెను. అని ముఖ్య పట్టణాలలో యూదులు మరియు దేవుడికి భయపడే జనులు ఉండిరి. ఎక్కడ సంఘాలు లేవో అక్కడ సంఘాలను స్థాపించాలన్నదే పౌలు యొక్క ఆశయం.

ఇతరులు వేసిన పునాది మీద కట్టడం ఆయనకి ఇష్టం లేదు. స్పెయిన్‌లో కొంతమంది విశ్వాసులు ఉన్నారని వారిని వ్యవస్థీకృతం చేయుట అవశ్యకమని గ్రహించి అక్కడ సంఘాన్ని స్థాపించెను.

**ఇతర సంఘటనలు :–** పౌలు స్పెయిన్‌లో ఉన్నప్పుడు హెబ్రీయులకు పత్రిక వ్రాయబడెను. పౌలు యొద్ద శిష్యరికం చేయుచున్న ప్రిస్కిల్లా ఈ గ్రంథాన్ని వ్రాసి

ఉందేమో. రోమ్‌కు వ్యతిరేకంగా యూదుల తిరుగుబాటు ఈ కాలంలోనే ఆరంభమైంది. క్రీ.శ.70లో యూదులు ఓడిపోయి వారి జాతి నాశనమవ్వటంతో సమస్తమాయెను.

**క్రీ.శ. 66, వేసవి ఆరంభం –** క్రేతులో ఉన్న తీతును దర్శించడానికి పౌలు వెళ్ళి, అక్కడవున్న బలహీనంగా ఉన్న సంఘాన్ని బలపరచెను. యూదా మతం బలంగా ఉండెను. పౌలు పరిస్థితులు చక్కబడేంతవరకు ఉండలేదుగానీ, సరైన విధాన వ్యవస్థను ఏర్పాటు చేసి వచ్చెను.

**క్రీ.శ. 66 వేసవికాలం :–** గ్రీసుని విడిచి యూదయ ప్రాంతానికి పౌలుతోపాటు బయలుదేరిన త్రోఫిమస్ అనే ఎఫెసీ ప్రాంతానికి చెందిన వ్యక్తితో పౌలు మిలేటస్‌కు బయలుదేరెను. యెరూషలేములో పౌలు బంధింపబడుటకు అతడొక అమాయక కారణం. అక్కడ ట్రోఫియస్ అనారోగ్యంతో బంధింపబడటంతో పౌలుతో పాటు ప్రయాణం చేయలేకపోయెను, పౌలు అక్కడి నుండి ఎఫెసీ సంఘానికి వెళ్ళెను. అక్కడి ఒనిస్‌ఫోర సహాయపడెను. పౌలు అపాయంలో ఎంతో సాహసంతో అతనిని తప్పించెను. తిమోతి కూడా అక్కడే ఉండెను. అబద్ధభోధకులు హిమెయోను మరియు పిలేటన్ కూడా ఉన్నారు అక్కడ ఉన్నప్పుడు పౌలు తీతుకు పత్రికను వ్రాసెను. అతనికి సలహాలిస్తూ వ్రాసిన ఆ పత్రికే బైబిలో వున్న తీతు పత్రిక.

**శిసిరం క్రీ.శ. 66 –** పౌలు కార్పస్‌ను సందర్శించి అక్కడ తన వస్త్రమును, పుస్తకాలను చర్మపు బట్టలను విడిచి వెళ్ళెను. అక్కడ నుండి కొరింథీ సంఘానికి బయలుదేరెను. కొరంథీ సంఘం సమస్యల గుండా వెళ్ళుతున్నప్పుడు అక్కడ నాయకత్వం వహించెను. తిమోతిని చూచుటకు పౌలు వచ్చెను. చలికాలం ఒకే చోట చేరి సమయాన్ని గడుపుటకు తీతుతో పౌలు నికోపోలిన్ ఉండేలా ప్రణాళిక వేసుకున్నారు.

**చలికాలం 66–67 –** చలికాలంలో చుట్టూప్రక్కల ఉన్న ప్రజలను చేరుకొనుటకు నికోపోలిస్ మంచి స్థలం. ఇల్లూరిలో ఉన్న సంఘాల మధ్య పౌలు ఆ సమయంలో పని చేశాడు. అతినికి తోడుగా అర్తెమస్, ట్రకిమస్‌లు ఉండిరి.

**వేసవికాలం శిసిరం 67**: పౌలు తరువాత మాసిదోనియా మరియు గ్రీకును

దర్శించెను. అతని పరిచర్యలో ఇది ఆఖరు మజిలీ. ఫిలిప్పీలో ఉన్న తనకిష్టమైన సంఘాలను మరోసారి చూడబోవుచున్నాడు.

ఆరంభం సంఘం ఎదుగుదలకు కారణం దేవుడే అనేది సుస్పష్టం. పౌలు నాయకులను ఎంపిక చేసుకొని, శిక్షణ ఇచ్చి, నియమించాడు. ఆయనే సంఘానికి శిరస్సు. దేవుడు ఎలాంటి పౌలును  ఏ పాత్రను పోషించమన్నా అది చిన్నదైనా, పెద్దదైనా పోషించుటకు  పౌలు సిద్ధంగా ఉండెను. ఆయన సేవకుని హృదయాన్ని కలిగి ఉండెను. దేవుని రాజ్యవ్యాప్తి కొరకు నమ్మకంగా పనిచేశాడు. నేటికి మనకందరికి మంచి ఉదాహరణ.

**రోమ్‌కు పౌలు రెండవ ప్రయాణం**

ఇంటికి తిరిగి చేరే విధానం, సమయాన్ని బయలుపరచటం దేవుని ప్రణాళికలో భాగంకాదు దేవుని హృదయంలో అది దాచబడి ఉంటుంది. అది తెలియబరచకపోవడం మనకే మంచిది. కొన్ని కొన్ని సార్లు గుర్తులను గమనిస్తాం. ఆ రోజు అసన్నమైనదని, పౌలు విషయంలో కూడా ఇదే మాదిరి జరిగింది. తానున్న పరిస్థితులను బట్టి మరణం ఆసన్నమైందనే విషయాన్ని పౌలు గ్రహించేలా దేవుడు అనుమతినిచ్చెను.

**67 హిమ పాత కాలం –** క్రైస్తవులు ఎక్కడున్న భద్రతలేదు. యూదామతంలో ఒక శాఖగా రక్షణ లేదు. వారు బంధింపబడ్డారు, చంపబడ్డారు లేదా రోమ్‌లో వున్న కొలస్సయంలో వినోదం కోసం పంపబడ్డారు. నాయకుల మీదే దృష్టి ఎక్కువ పెట్టబడెను. ఎఫెసీలో ఉన్నప్పుడు ఒక రాగిపనిముట్లు చేసే కంసాలి, అలెగ్జాండర్ అనే వ్యక్తి పౌలు మీద పగతీర్చు కోవడమేకాక బహుమతి కొట్టేయాలని పౌలు మీద అబద్ధ సాక్ష్యాలు పలికించారు. డబ్బును తీసుకొని పౌలుని అప్పగించెను. పౌలు రోమా పౌరుడు గనుక నేరుగా రోమాకు కొనిపోబడెను. చలికాలం కావడం వలన, ఓడలో ప్రయాణం చేయుట ముసలితనంలో బహు కష్టమైపోయింది. తిరస్కారం, మోసం, ఒంటరితనం తనకు వేదన కలిగించింది. దేమా లోకాశలలోపడి పౌలును విడిచి

వెళ్లాడు. క్రేసేనె కూడా గలతీకి వెళ్ళిపోయెను. తీతు సాలమ్మతియా పరిచర్య నిమిత్తం వెళ్లాల్సి వచ్చెను, అయితే నమ్మకమైన లూకా మాత్రమే పౌలుతోవుండెను.

**రోమ్‌లో పౌలు** : – ఇప్పుడున్న పరిస్థితి ముందున్న పరిస్థితి కంటే కష్టతరంగా ఉండెను. అదే మాదిరి పౌలులో కూడా ఎంతో మార్పు వచ్చెను. తన ముగింపు దగ్గరపడిందని అతనికి తెలుసు, స్థిరంగా ఉన్నాడు. రోమ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదం రోమ్‌ను భౌతికంగా, మానసికంగా మార్చేసింది.

నీరో చక్రవర్తి హింసలను ప్రేరేపించెను. ఎక్కడ చూచిన ప్రజలు భయాందోళన కలిగి ఉన్నారు. (జర్మనీలో హిట్లర్ మాదిరి). రోమ్ నగరం ఇంకా శిధిలాలోనే ఉంది. గృహనిర్బంధాలు లేవుగానీ, ఖైదీలు ఉండే గదులు దుర్వాసనతోను, సంకెళ్ళలో బంధించేవారు. కొంతమంది స్నేహితులు మాత్రమే ధైర్యంగా పౌలును చెరసాలలో కలిసేవారు. విచారణ సమయంలో ఆయనకు మద్ధతుగా ఉంటడానికి ఎవ్వరూ సాహసం చేయలేదు. ఎందుకంటే అలాంటివారిని కూడా చంపేవారు. సువార్తను ప్రకటించుటకు ఎలాగో అలాగు  జీవించాలనే తాపత్రయం అందరిలో ఉండెను.

పౌలు మనస్సు నిబ్బరంగా ఉండెను . అయితే అతని శరీరం బలహీనపడెను. తన జీవితాన్ని బట్టి సంతృప్తిని వ్యక్తం చేసాడు. కొన్ని సంఘటనలలో పాల్గొని ఉండకుంటే బాగుండేదని విచారం వ్యక్తపరచాడు. క్రైస్తవులను హింసించడం వంటివి. అయితే ఒకసారి కన్నులు వెలిగించబడగానే ఆ మార్గంలోనే ప్రయాణం సాగించాడు. తాను ఎదుర్కొనబోయే విచారణ న్యాయంగా జరిగిందని పౌలుకు తెలుసు. మరణ తీర్పు ముందే ప్రకటించబడింది. సత్యాన్వేషణ ఎవ్వరూ చేయుట లేదు. పౌలును చంపటానికి కారణాలను వెదుకుచున్నారు. పౌలును బంధించిన ఆ గది చీకటిగాను, చలిచలిగా ఉన్నందున మానసికంగా ఎంతో కృంగిపోయాడు. తన అంగీని, పుస్తకాలను, చర్మపు బట్టలను తీసుకొని రమ్మని మాత్రం కోరుతున్నాడు. ప్రజలు ప్రధాన శతృవుగా పౌలు మారినందువలన అతన్ని కార్కర్ చెరసాలలో బంధించారు.

కాపిటల్‌లిన్ పర్వతం అడుగున ఆ చెరసాల ఉండెను. పై కప్పు రంధ్రంలో

నుండి చూస్తే తప్పు కనబడని క్రింది గదిలో పౌలు ఉంచబడెను. దీపంలేదు, రంధ్రంలో నుండి ఆహారం వేసేవారు. ఇతరులు తనను దర్శించుటకు వచ్చి చనిపోకూడదని పౌలు భావించెను. సంఘాన్ని ఆరోగ్యంగాను, ఎదిగేది గాను ఉండుటకు ప్రతి ఒక్కరి సహాయం కావలసి ఉండెను. గతంలో తనతోపాటు ఉన్న త్రైకియా ఇప్పుడు ఎఫెసీలో ఉన్నాడు.

త్రోఫిమసు మిల్లేతులో ఉన్నారు. తీతు దల్మతీయలోను,క్రిసేన్ గలతీలోను, దేమా దేవుని వాక్యంనుండి తొలగిపోయెను. పైజిల్లి హెర్మేగేను విశ్వాస భ్రష్టులయ్యారు. పౌలుకు వ్యతిరేకంగా వారిప్పుడు పని చేస్తున్నారు. నమ్మకమైన లూకా మాత్రమే పౌలుతో ఉన్నాడు ఇంతకాలం వారు కలిసి ఉండి ఎంతో భాంధవ్యాన్ని కలిగి ఉన్నారు.

పౌలుతో సమానంగా దేవుడు లూకాను కూడా ఆశీర్వదించాడు. ఒకరిని బట్టి ఒకరు ఆదరించబడ్డారు. లూకా లేకుండా పౌలు ఇంతగొప్ప పరిచర్య చేసి ఉండేవారు కాదు. నీవు నాయకుడిగా ఉండే నీకు మద్ధతునిచ్చేవారి పాత్రను మరచిపోకూడదు. నీ విజయములో వారిని కూడా భాగస్వాములు చేయాలి. నీవు ఎవరికైనా సహాయకరంగా ఉంటే, నీవు కూడా అంతే ప్రతిఫలాన్ని పొందుతామని గుర్తుంచుకొనుము.

పౌలు తిమోతిని, మార్కును కలవాలని ఎంతో ఆశ కలిగిఉండేవాడు రోమాలో ఉన్నప్పుడు తిమోతిని కలవాలని ఎంతో ఆత్రుత చూపాడు. పౌలుతో ఉన్నందుకు తిమోతి కూడా భాదింపబడెను. మొదటి మిషనరీ ప్రయాణం అయిపోయిన తరువాత విడిపోయిన మార్కు తిరిగి పౌలుతో జతకట్టాడు. అప్పటి నుండి ఇద్దరు ఎంతో పరిణతి పొందారు.

**పౌలు విచారణ 1:** రోమ్‌ను తగులుబెట్టుటకు క్రైస్తవులను ఉసికొల్పాడనే నేరం పౌలు మీద మోపబడెను. అయితే అది నిరూపించబడలేదు. అలగ్జాండర్ అనే కంసాలివాడు పౌలు మీద అబద్ధ సాక్ష్యం పలుకుటకు రోమ్ పట్టణానికి వచ్చెను.

అతడు అబద్ధ సాక్ష్యం చెప్పుటకు డబ్బు పుచ్చుకొనెను. యేసు సన్నిధి ప్రత్యేక రీతిలో అనుభూతి చెందినట్లు పౌలు చెప్పెను. అయితే ఇలాంటి కష్ట సమయాలలో మన మందరం ఇదే అనుభూతిని పొందగలం. ఈ విచారణ సమయంలో సమర్ధించుకొనుటకు అవకాశం ఇవ్వలేదు.

ఈ కాలంలోనే క్రీ.శ. 67 వర్షాకాలంలో, తిమోతికి రెండవ పత్రికను వ్రాసెను. ఇది ఆఖరు సారి పలకరించే ఘటన, ఎంతో ఉద్వేగబరితమైన మాటలను వాడాడు. "నేనిప్పుడే ప్రాణార్పణముగా పోయబడుచున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమైయున్నది. మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు గడ ముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని ఇక మీదట నాకొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆ దినమున నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నీకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును (2 తిమోతి 4:6-8). నేటికి మనకు ఎంతో దీవెన కరంగా ఈ మాటలు మన కొరకు భద్రపరచబడ్డాయి.

**పౌల్ విచారణ 2** : మెజిస్ట్రేట్ ద్వారా విచారించబడక ముందు నీరో చక్రవర్తి విచారించెను. నిరో తన జీవితం చివరి గడియలో ఉండెను. నీరో ఎంతో మందిని హత్యచేశాడు, తన తల్లిని, భార్యలను, ప్రాణ స్నేహితులను హత మార్చెను. దేవుని మహిమార్థం, అనేకుల కోసం తన ప్రాణాన్ని అర్పించుటకు చెరసాలలో ఖైదీ దుస్తులతో వున్న నెరసిన వెంద్రుకలతో ఎంతో ప్రశాంతంగా కనిపిస్తున్న పౌలును ఒక నీచుడు, దుర్మార్గుడైన నీరోచే తీర్పుతీర్చబడుచున్నాడు. ఈ లోకంలో ఇలాంటి సంగతులే జరుగుతాయి . అయితే పరలోకంలో ఇలాంటవి జరుగవు. పౌలు ఈ విషయంలోదైవిక వైఖరి కలిగి ఉండెను." క్రీస్తు యేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింస పొందుదురు" (2 తిమోతి 3:12). ఈ విచారణలో ఆఖరు సారిగా తనవిశ్వాసాన్ని పంచుకునే అవకాశం వస్తుందో లేదో తెలియదు. అయితే దేవుడు పని చేసే విధానాన్ని ఎరిగిన వానిగా దేవుడు తనకి అవకాశమిచ్చిన ఆశర్యపడాల్సిన అవసరం లేదు.


**వసంతకాలం 68 –** పౌలు మరలా ఇలా చెబుతున్నాడు – "కాబట్టి నీవు మన ప్రభువు విషయమై సాక్ష్యమును గూర్చి అయినను, ఆయన ఖైదీనైనా నన్ను గూర్చి నీవు సిగ్గుపడక, దేవుని శక్తిని బట్టి సువార్త నిమిత్తమైన శ్రమానుభవములో పాలివాడనై యుండుము. మన క్రియలను బట్టి కాక, తన స్వకీయం సంకల్పమును బట్టియూ, అనాదికాలముననే క్రీస్తు యేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియు నైన తన కృపను బట్టియు మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపులో ఆయన మనలు పిలిచెను. ఆ క్రీస్తు యేసు మరణమును నిరర్థకము చేసి జీవమును అక్ష యను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను. ఆ సువార్త విషయములో నేను ప్రకటించువాడనుగాను అపోస్తలుడనుగాను,బోధకుడనుగాను నియమింపబడితిని. ఆ హేతువు చేత ఈ శ్రమలను అనుభవించుచున్నాను గాని, నేను నమ్మిని వాని ఎరుగుదును గనుక సిగ్గుపడను, నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను" (2 తిమోతి 1:8–12) . నా సువార్త ప్రకారము, దావీదు సంతానములో బట్టి మృతులలో నుండి లేచిన యేసుక్రీస్తును జ్ఞాపకము చేసికొనుము. నేను నేరస్థుడునై యున్నట్లు ఆ సువార్త విషయమై సంకెళ్లచే బంధింపబడి శ్రమపడుచున్నాను,

ఆయినను దేవుని వాక్యము బంధింపబడి యుండలేదు. అందుచేత ఏర్పర్చబడిన వారు నిత్యమైన మహిమతోకూడ క్రీస్తు యేసునందలి రక్షణ పొందవలెనని నేను వారి కొరకు సమస్తము ఓర్చుకొనుచున్నాను. ఈ మాట నమ్మదగినది, ఏదనగా – మనమాయనతో కూడ చనిపోయిన వారమైతే, ఆయనతో కూడ బ్రదుకుదుము. సహించిన వారమైతే అయనతో కూడ ఏలుదుము. ఆయనను ఎరుగమనిన యెడల మనలను ఆయన ఎరుగనను. మనము నమ్మదగని వారమైనను ఆయన నమ్మదగినవాడుగా ఉండును, ఆయన తన స్వభావమునకు విరుద్ధముగా ఏదియు చేయలేడు (2తిమోతి 8–13).

పౌలు రోమా పౌరుడు గనుక చిత్రహింసలకు గురికాలేదు. పట్టణ ప్రాకారాల

అవతల శిరశ్ఛేదనం చేయబడెను. తనను విడిపించుటకు క్రైస్తవులు దాఢికి పూనుకోవద్దని కోరెను. చుట్టూవున్న అవిశ్వాసులకు పౌలు మరణం ఓటమిగా అనిపించింది. గమనించ వలసిన విషయం ఏమిటంటే కొన్ని మాసాలకే నీరో చక్రవర్తి కూడ చనిపోయెను. ఆ తరువాత రెండు మాసాలకే సెప్టెంబర్ 2, క్రీ.శ. 70లో యెరూషలేము పతనమైయ్యెను. దీనితో ఒక శకం అంతమై మరో శకానికి నాంది పలికింది. ఇప్పుడు దేవుని పనిని ముందుకు కొనసాగించే బాధ్యత యూదుల నుండి క్రైస్తవులకు (తాత్కాలికంగా) అప్పగింపడెను.

# 1 తిమోతి పత్రిక : సంఘ క్రమము




**శీర్షిక :** తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 62

**రచన స్థలం** – మాసిదోనియా

**ఎవరికోసం వ్రాయబడింది** – తిమోతి,

యువ కాపిరియైన స్నేహితుడు

**ముఖ్య వచనము –** "అయినను నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో అనగా జీవముగల దేవుని సంఘములో జనునేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని ఈ సంగతలు నీకు వ్రాయుచున్నాను. సంతుష్ఠి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమైయున్నది.

దైవజనుడా, నీవైతే వీటిని విసర్జించి, నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వీకమును సంపాదించుకొనుటకు ప్రయాసపడుము. విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్య జీవము చేపట్టుము. దానిని పొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షుల యెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి. ...ఓ తిమోతీ, నీకు అప్పగింపబడిన దానిని కాపాడి, అపవిత్రమైన వట్టి మాటలకును, జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీత వాదములకును దూరముగా ఉండుము. (3:15, 6:6, 11–13, 20).

**ముఖ్యపదాలు :** "మంచిది" (22 సార్లు), "దైవభక్తి" (8సార్లు), "సిద్ధాంతము" (8సార్లు),"బోధకుడు" (7 సార్లు)

**ఉద్దేశము :** కాపిరిగా శిక్షణపొందుచున్న తిమోతికి పౌలు మార్గదర్శక సూత్రాలను అందించుట అబద్ధ బోధకులున్నారని జాగ్రత్తగా ఉండుమని హెచ్చరించుట కు మరియు సంఘంలో ఏ విధంగా నడుచుకోవాలో సూచనలిచ్చుటకు వ్రాసెను.

**అంశము :** సంఘ క్రమాన్ని సరిదిద్దుట

మనకు పుట్టే జ్యేష్ఠ సంతానం ఆడ లేదా మగా శిశువా అని మనకు తెలియకముందే ఒక పేరును నిర్ణయించుకొనుటకు దేవుడే స్వేచ్ఛనిచ్చెను. తిమోతి యవ్వన ప్రాయములో సేవకు వచ్చి కాపరిగా నియమించబడెను. తండ్రి గ్రీకు దేశస్థుడు, తల్లి యూదురాలు, పౌలు తన మొదటి మిషనరీ ప్రయాణంలో తిమోతిని రక్షణలోకి నడిపించెను. అతని తల్లి యునేకే, హవ్వ లోయి ఇద్దరు దైవ భక్తిగల స్త్రీలు. వారి ప్రభావం తిమోతి మీద ఎంతో ఉండెను. తిమోతికి కృపవరాలు ఉ ండుటను బట్టి ఆధ్యాత్మిక పరణతి గల్గి ఉండుటను బట్టి, పౌలును అనుకరించదగ్గ స్థాయికి చేరి, రెండవ మిషనరీ ప్రయాణంలో పౌలుతో పాటు బయలుదేరెను, ఫిలిప్పీ, థెస్సలోనికను, బెరయ, కొరింథీ పట్టణాలలో సంఘాలను స్థాపించుటలో తిమోతి పౌలుకు సహకరించెను. పౌలు తనకు తాను వెళ్ళలేని సంఘాలకు పౌలు ప్రతినిధిగా తిమోతిని పంపించెను. అక్కడ సమస్యలను పరిష్కరించి సంఘాలను బలపరచేవాడు. పౌలు తిమోతీలు ఎంతో కాలం కలసి పనిచేశారు. రెండవ సారి పౌలు చెరసాలలో వేయబడినప్పుడు ఒంటరిగా తిమోతికూడా రోమ్‌లోనే ఉండి  పోయెనేమో! పౌలు శిరశ్ఛేధనం చేయబడెను. ఆ తరువాత తిమోతి కూడా రోమా ప్రభుత్వం వారిచే హతసాక్షి ఆయెను.

**నేపథ్యం :** పౌలు చనిపోవుటకు మూడు సంవత్సరాల క్రితం తిమోతి మొదటి పత్రిక వ్రాయబడెను. ఎఫెసీలో వున్న సమస్యలను పరిష్కరించే నిమిత్తం తిమోతి అక్కడికి పంపబడెను. పౌలు వేరే చోట పరిచర్య చేయుచుండెను. అక్కడి నుండి ఎఫెసీలో వున్న తిమోతిని కలుసుకొనుటకు వీలుగాక సంఘాన్ని ఏ విధంగా క్రమంగా నడిపించాలో వివరిస్తూ పత్రికను వ్రాసెను. వ్యక్తిగతంగా కలుసుకోక లేకపోవడం ఇద్దరికి కొంత అసహనానికి గురిచేసినప్పటికీ, వారు కలుసుకోలేదు, గనుకనే ఈ పత్రిక వ్రాయబడింది, ఇప్పుడు మనందరికి ప్రయోజనకరంగా నిలిచిపోయింది.

**1. తిమోతి ప్రతిష్ఠ** (1-3-20) తిమోతి ఎంతో సామాన్యుడు గాని పిరిస్థితులు అంత సవ్యంగా లేవు. అబద్ధ బోధకులు, ఆదిపత్యం చెలాయించే స్త్రీలు, సంఘంలో సంఘర్షణలు తిమోతి ఎఫెసీని వదలి వెళ్ళాలనే నిశ్చయతకు వచ్చేలా చేశాయి. వత్తిడిని తట్టుకోలేక జీర్ణకోశ సంబంధమైన వ్యాధులతో సతమతమయ్యెను. అయితే

పౌలు తిమోతిని ప్రోత్సహిస్తూ ఎఫెసీలోనే ఉండిపోయి పరిస్థితులను ఎదుర్కోవాలి అని వ్రాసెను. తగిన సలహాలను, మార్గదర్శక సూత్రాలను అందులో పొందుపరచెను. సంఘంలో క్రమం కావాలి, తిమోతీ ఆ పని చేయాల్సివుంది, అంతే !

**2. సంఘ వ్యవస్థ** (2:1-3:16) సంఘంలో ప్రార్థన యొక్క ప్రాధాన్యతను గురించి పౌలు మాట్లాడుచున్నాడు. పురుషులు ప్రార్థనను నడిపించాలి. క్రైస్తవ స్త్రీ అంతరంగ అలంకారానికి ప్రాధాన్యత నివ్వాలని భాహ్యమైన అలంకారాలను ధరించకూడదని నొక్కి చెప్పాడు. స్త్రీలు మాన్యులై కొండెము చెప్పనివారున మితానుభవముగాల వారును, అన్ని విషయములో నమ్మకమైన వారునై యుండవలెను. పురుషులు నాయకులుగా ఉండాలి, స్త్రీలు మద్దతు తెలిపే వారుగా ఉండాలి. ఎఫెసీలో స్త్రీల ఆధిపత్యం కొనసాగుచున్నందున పౌలు దానిని సరిదిద్దవలసిన అవసరతను నొక్కిచెప్పెను. పెద్దలకు, పరిచారకులకు ఎలాంటి ఆర్హత వుండాలో కూడా వివరించాడు. పురుషులు నాయకులుగా ఉండాలి. పెద్దలును, పరిచారకులును ఏ విధముగా ఎంపిక చేసుకోవాలో, వాడుకోవాలో వివరిస్తూ తిమోతికి పౌలు వ్రాసెను.

**3. తిమోతి పరిచర్య** (4:1-6:19) సంఘంలో తిమోతి వ్యక్తిగతంగా ఏ విధంగా వ్యవహరించాలో వివరించాడు. అబద్ధ బోధకులున్నారని, జాగ్రత్తగా ఉండుమని హెచ్చరిస్తూ, సంఘ సభ్యులను కుటుంబ సభ్యులవలె గౌరవంతోను, మర్యాదగాను చూడాలని తిమోతిని ప్రోత్సహించెను.

1 తిమోతిలో పేర్కొనిన విధంగా పౌలు ప్రయాణాల ప్రకారం చూస్తే నీ సంఘం ఎలాగుంది? ఆ ప్రయాణాల ప్రకారం లేకపోతే ఏదో లోపం ఉందన్నట్లే! ఒక వేళ పౌలు బ్రతికివుంటే ఆయన వచ్చి దానిని సరిచేయగల్గే వాడే గాని అతడు లేడు. ఆయన రాలేడు గాని దేవుడు సంస్కరించగలడు. నీవే ఒక తిమోతివై సంఘంలో క్రమాన్ని తీసుకొనిరమ్ము.

**1 తిమోతి సంక్షిప్త వివరణ:**

ప్రారంభం 1:1-2

**1. తిమోతి ప్రతిష్ఠ (తిమోతికి అనబెట్టుట)**

ఎ) అబద్ధ బోధకులను గురించి హెచ్చరిక 1:3-11

బి) దేవుని కృపను గురించి సాక్ష్యం 9:12-17

సి) పరిచర్య చేయుమని అనబెట్టుట 1:18-20

**2. సంఘ వ్యవస్థ (సంఘానికి సవాళ్ళు) 2-3**

ఎ) విజ్ఞాపన ప్రార్ధన 2:1-8

బి) స్త్రీలు మౌనంగా ఉండాలి 2:9-15

సి) నాయకుల పర్యవేక్షణ 3:1-16

1) పెద్దలు 3:1-7

2) పరిచారకులు 3:8-13

3) సంఘ ఉద్దేశం 3:14-16

**3. తిమోతి పరిచర్య (తిమోతి నడవడిక) 4-6**

ఎ) బాధ్యతల వివరాలు 4:1-15

1) శత్రువు : అబద్ధ బోధకులు 4:1-5

2) బాధ్యత : దైవభక్తిగల బోధకుని వలె వుండుము 4:6-16

బి) ఆదరణ ఇచ్చుట 5:1-6:2

1) పెద్దలకు, యువకులకు 5:1-2

2) విధవరాండ్రకు 5:3-16

3) పెద్దవయస్సుగల వారికి 5:17-25

4) యజమానులకు, దాసులకు 6:1-2

సి) దైవభక్తి యొక్క ఔనత్యము 6:3-19

1) అబద్ధ బోధకులు మీద 6:3-5

2) భౌతిక వాదం మీద 6:6-19

ముగింపు: 6:20-21

# తీతుకు వ్రాసిన పత్రిక: అనుదిన నడత




**శీర్షిక :** తీతుకు వ్రాసిన పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది :** క్రీ.శ. 62

**రచన స్థలం :** కొరింథీ

**ఎవరికోసం వ్రాయబడింది :** యవ్వనస్థుడైన పాస్టర్ తీతుకు, పౌలు పరిచర్య కోసం శిక్షణ ఇస్తున్నాడు.

**ముఖ్య వచనాలు :** "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణ కరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము అనగా మహాదేవుడును మన రక్షకుడైన యేసు క్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురు చూచుచు ఈ లోకములో స్వస్థ బుద్ధితోను నీతితోను భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది...మన రక్షకుడైన దేవుని యొక్క దయయు మానవుల యెడల ఆయనకున్న ప్రేమయు ప్రత్యక్షమైనప్పుడు మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనము ఆయన కృపవలన నీతిమంతులమని తీర్చబడి, నిత్య జీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులమగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను. ఈ మాట నమ్మదగినది గనుక దేవునియందు విశ్వాసముంచినవారు సత్క్రియలను శ్రద్ధగా చేయుటయందు మనస్సుంచునట్లు నీవీ సంగతలను గూర్చి దృఢముగా చెప్పుచుండవలెనని కోరుచున్నాను. ఇవి మంచివియు మనుష్యులకు ప్రయోజనకరమైనవియునై యున్నవి" (2:11-14, 3:4-8).

**ముఖ్య పదాలు :** "మంచిది" (11 సార్లు); "సత్క్రియలు" (6సార్లు), "పవిత్రమైన (5 సార్లు)

ఉద్దేశము :

| 1 తిమోతీ | తీతు | 2 తిమోతి |
|---|---|---|
| కాపరి కోసం | ఇతరుల కోసం | కాపరి కోసం |
| సువార్తను కాపాడుము 6:20 | సువార్తను ఆచరణలో పెట్టుము 3:8 | సువార్తను ప్రకటింపుము 4:2 |

**అంశం :** భక్తిగల జీవితాన్ని ఏ విధంగా జీవించాలి.

మూడవ మిషనరీ ప్రయాణం అనంతరం పౌలు యెరూషలేము వెళ్ళెను. అక్కడ అతని మీద తప్పుడు ఆరోపణ మోపి బంధించిరి. భద్రత కోసము కైసరయకు తీసుకొని పోయి అక్కడ 2 సంవత్సరాలు గృహ నిర్భంధంలో ఉంచిరి. కైసరుకు విన్నవించుకోగా అక్కడి నుండి పౌలును రోమ్‌కు తరలించిరి. మార్గమధ్యలో తుఫాను తాకిడికి ఓడ బ్రద్దలైపోయెను తరువాత, అతని మీద మోపబడిన నేరము నిరూపించబడనందున విడుదల చేసిరి. అక్కడి నుండి పౌలు ఎఫెసీకి వెళ్ళి అక్కడ తిమోతిని విడిచిపెట్టి,అక్కడి బాధ్యతలను తిమోతికి అప్పగించి గ్రీకు ఉత్తరం వైపు ప్రయాణం చేసెను. సంఘ వ్యవస్థ మరియు సంఘ క్రమాన్ని వివరిస్తూ వ్రాశాడు (1తిమోతి పత్రిక). తరువాత పౌలు క్రేతును వదలిపెట్టెను. అక్కడి నుండి తనను ప్రోత్సహిస్తూ పత్రికను వ్రాసెను. తరువాత కాలంలో మళ్ళీ ఎఫెసీని దర్శించెను. అక్కడ రెండవసారి బంధింపబడి రోమ్‌కు కొనిపోబడెను. (క్రైస్తవుడైనందుకే) రోమ్ చెరసాలలో నుండి 2వ తిమోతి పత్రికను వ్రాసెను.

**నేపథ్యం :** 1, 2వ తిమోతీల మధ్యస్థంగా తీతు పత్రిక ఉంటుంది. అంశాల విషయాలో 1 తిమోతిలో వున్నవే ఉన్నాయి. తీతు అన్యుడు, పౌలు అతని రక్షణలోనికి నడిపించెను. అన్యుడు కూడా సున్నతి లేకుండానే రక్షింపబడవచ్చునని చూపించుటకు తీతును యెరూషలేము కౌన్సిల్ ఎదుట చూపించుటకు కొనిపోయెను. పౌలు మిషనరీ ప్రయాణం ముగింపులో మరోసారి తీతును గురించి ప్రస్తావించెను. తిమోతిని ఎఫెసీకి పంపించినట్లే, తీతును కొరింథీ పట్టణంలో పరిచర్య నిమిత్తం నియమించెను. తీతు క్రేతులో వున్న సంఘాలలో పరిచర్య చేసెను.

**1. నాయకుల ప్రవర్తన (1:5-16) –** నాయకుడు ఏవిధంగా జీవించాలో, నడపించాలో పౌలు తీతుకు జ్ఞాపకం చేస్తున్నాడు. పరిచారకులకు పెద్దలకు ఉండాల్సిన అర్హతలు వివిరిస్తూన్నారు, క్రేతులో వున్న సంఘాలలో తీతు పరిచర్య చేయాల్సివుంది కాబట్టి

ఆయా సంఘాలలో పరిచర్య చేయుటకు నాయకులు పెద్దలు అవసరముంది. ఇదే మాదిరిని సంఘాలన్నియు అనుసరించాల్సి వుంది.

**2. సామాన్యుల ప్రవర్తన (2:1-10)** వృద్ధులు మితానుభవముగల వారును, మాన్యులును, స్వస్థబుద్ధి గలవారునై ఉండాలి. స్త్రీలు భయభకులగలవారై ఉండాలి. యౌవన పురుషులు స్వస్థ బుద్ధిగలవారై ఉండాలి. అందరు కూడా మంచి మాదిరిని కనబరచాలి. దాసులైనవారు తమ యజమానులకు లోబడి ఉండాలి, సంతోషపెట్టాలి, భక్తిహీనమైన కామాభిలాషను విడిచి, నేను ఏ క్షణమైన రావొచ్చుననే జ్ఞాపకంలో జీవించాలి. దేవుని ప్రజలతో పరిశుద్ధంగా ఉండవలెను. ప్రభుత్వం విషయాలలో మంచి పౌరులుగా ఉండవలెను. సర్వజనులపట్ల సద్భక్తితో వ్యవహరించాలి. అందరిని క్షమించుటకు సిద్ధమనస్సును కలిగి ఉండాలి. పరపక్ష మందుండు వాడు క్రైస్తవులను గూర్చి చెడుమాట ఏదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు అన్నిటియందు నిన్ను నీవే సత్కార్యముల విషయమై మాదిరి కనబరచుకోవాలి.

ఈ సూత్రాలను పాటించని వారిని హెచ్చరించాలి. లేకపోతే వెలివేయాలి. పాపాన్ని తీవ్రంగా తీసుకొని శిక్షించాలి, ఆ విధంగా సంఘం పవిత్రంగా ఉండును. క్రైస్తవునిగా జీవించడం ఐచ్ఛికం కాదు తప్పక చేయాల్సింది. ఇది సూచన కాదు, తప్పక చేయాల్సింది. నీ పరిస్థితి ఎలాగుంది?

## తీతు పత్రిక సంక్షిప్త వివరణ:

ప్రారంభం 1:1-4

**1. నాయకుల ప్రవర్తన (పెద్దలకుండాల్సిన అర్హతలు)**

ఎ) దేవునిపట్ల, ఇతరుల పట్ల, తమపట్ల

1) పెద్దలెందుకు 1:5

2) పెద్దల తర్వాత 1:6-9

బి) అబద్ధ బోధకులపట్ల 1:10-16

1) అబద్ధ బోధకులెవరు? 1:10-12

2) పెద్దల బాధ్యత 1:13-14

3) అబద్ధ బోధకుల మోసాలు 1:15-16

**11. సంఘ విశ్వాసుల ప్రవర్తన 2-3 (సంఘ క్రమము)**

ఎ) వారున్న పరిస్థితులో పోల్చి చూచినప్పుడు 2:1-10

1) వృద్ధులు 2:1-2

2) వృద్ధ స్త్రీలు 2:3-5

3) యౌవనస్తులు 2:6

4) తీతు 2:7-8

5) దాసులు 2:9-10

బి) లోకంపట్ల - 2:11-15

1) కృపచేత జీవించుట - లోకంతోపాటు కాదు - 2:11-12

2) ఎత్తబడుట కొరకు జీవించుట 2:13

3) క్రీస్తు కొరకు జీవించుట 2:14-15

సి) ప్రభుత్వం పట్ల 3:1

డి) సర్వజనుల పట్ల 3:1-7

ఈ) భక్తిహీనుల పట్ల 3:8-11

1) సత్క్రియలు చేయాలి 3:8

2) మూర్ఖపు ఘర్షణలను వదలిపెట్టాలి 3:8

3) మతభేదము కల్గించు వారికి బుద్ధి చెప్పాలి వినకపోతే విసర్జించాలి 3:10-11

ముగింపు 3:12-14

# 2వ తిమోతి పత్రిక - నమ్మకమైన సేవ




**శీర్షిక :** తీతుకి వ్రాసిన రెండవ పత్రిక

**రచయిత :** పౌలు

**రచన తేది:** క్రీ.శ. 64

**రచన స్థలం:** రోమ్ (చెరసాలనుండి)

**ఎవరికోసం :** యువకాపరి తిమోతికి

**ముఖ్య వచనాలు :** "దేవునియెదుట సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన పత్యక్షత తోడు, నేను అనబెట్టి చెప్పునదేమనగా వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతంతో ఉపదేశించుచు ఖండించుము గద్ధించుము బుద్ధిచెప్పుము. ఎందుకనగా జనులు హిత బోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవినివ్వక కల్పనా కథల వైపునకు తిరుగు కాలము వచ్చును. అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్త పనిచేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము" (2 తిమోతి 4:1-5).

**ముఖ్యపదం:** "మంచిది"(5 సార్లు)

**ఉద్దేశము :** పరిచర్య నిమిత్తం శిక్షణ ఇస్తున్న యువకాపరికి మార్గ దర్శకాన్ని అందించుట. విశ్వాస భ్రష్టత్వం పెచ్చుమీరుతున్న ఈ తరుణంలో నిజమైన సేవకునిగా ఏ విధంగా జీవించాలో అతనికి చెబుతున్నాడు. త్వరలోనే హతసాక్షిగా మారబోతున్నానని పౌలు తిమోతికి తెలియజేస్తూ వెంటనే తనను కలుసుకొమ్మని చెబుతున్నాడు.

**అంశం :** దేవునిని నమ్మకంగా సేవించుటకు ఆఖరు మాటలు

ముప్పది ఏండ్లగా పౌలు దేవుని నమ్మకంలో సేవించుచుండెను. మొదటి మిషనరీ ప్రయాణం చేసి 20 ఏండ్లు కావొస్తుంది. అప్పటి నుండి అనేక శ్రమలను

ఎదుర్కున్నాడు, అనేక పర్యాయములు మరణాన్ని సమీపించి వెనుదిరిగాడు. అబద్ధ బోధకులు, అసూయపరులై రాజకీయనాయకులు సంఘాన్ని నాశనం చేయటకు శత:విధాలుగా ప్రయత్నిస్తున్నప్పుడు ఎంతో సాహసంతోను, దృఢసంకల్పంతోను మేధా సంపత్తి అంతటి వినియోగించి ధీటుగా వారిని ఎదిరించి సంఘాన్ని నిలబెట్టెను. తాను చెరసాలో మొదటి సారి వేయబడినప్పటి నుండి నేటి వరకు, 5 సంవత్సరాల కాలంలో పౌలు తాను స్థాపించిన సంఘాలను దర్శించడమే కాకుండా అనేక నూతన సంఘాలను కూడా స్థాపించాడు. ఇప్పుడు తన అంతం దగ్గర పడిందని పౌలుకు తెలుసు, దేవుడు సంఘ బాధ్యతలను స్వీకరించుటకు స్థానిక నాయకులను లేపాడు. శరీరకంగా పౌలు పూర్తిగా దెబ్బతిన్నాడు. విశ్వాసంతో తన ప్రియ కుమారుడైన తిమోతికి ఆఖరు ఉత్తరాన్ని ఇప్పుడు వ్రాస్తున్నాడు. (ఒక్క లూకా మాత్రమే నమ్మకంగా తనతో ఉన్నాడు). 2వ తిమోతి పత్రికలో పౌలు మరణపు మాటలు ఉన్నవి. తాను మరణాన్ని ఎదుర్కోబోతుండగా తన ఆఖరు మాటలను వ్యక్తపరుస్తున్నాడు. ఏదైనా వార్త పత్రిక విలేకరి– నీ జీవితంలో ఏదైనా అసంతృప్తి ఉందా? అని అడిగితే – “నేను సంతృప్తికరంగా జీవించాను, నా జీవితాన్ని వ్యర్థం చేసుకోలేదు ”అని బదులిచ్చేవాడు. “నమ్మకంగా ఉండుము” అనేది పౌలు ఆఖరు హెచ్చరిక మాట. ఇదే 2 తిమోతి పత్రిక సందేశం.

**నేపథ్యం** : విశ్వాసులకు హింసలు అధికమగుచుండెను. వేలాది మంది తమ విశ్వాసం నిమిత్తం చనిపోతున్నారు, క్రైస్తవులందరు రోమ్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిందించబడుచున్నారు, తప్పుడు విచారణ, తీర్పులతో లయమగుచున్నారు. నీరో చక్రవర్తి రోమ్ పట్టణాన్ని తగుల బెట్టించి, ఆ నేరాన్ని క్రైస్తవుల మీద మోపి హింసకు తెర లేపెను. పేతురు కూడా చెరసాలలో మగ్గుచున్నాడు, త్వరలోనే తలక్రిందులుగా సిలువ వేయబడబోవుచున్నాడు. పౌలు మొదటి మద్ధాయిగా ఉన్నాడు. ఎఫెసీలో మోసపూరితంగా బంధించారు, ఇప్పుడు ఆయన గృహ నిర్బంధంలో లేడు, చెరసాలలో, చీకటి గదిలో శిరశ్ఛేదను చేయబడుటకు ఎదురుచూస్తున్నాడు. మరణం ఎంత భయంకరమైనదో తేటతెల్లమైన వేళ ఒక వ్యక్తి మనస్సులోంచి పుట్టుకొచ్చిన

భావోద్వేగాల వివరణయే తిమోతి 2వ పత్రిక సారాంశం.

**1. దేవుని పట్ల నమ్మకం ఉంచుము (1:3-18) -** దేవుని పట్ల నమ్మకం ఉండి దేవుని మహిమార్థం తనకున్న బోధించే కృపావరాన్ని వాడుకోవాలని పౌలు తిమోతిని ప్రోత్సహిస్తూ వ్రాస్తున్నాడు. తిమోతికి పరిస్థితిని చూపి కృంగిపోయాడు. సువార్తను బట్టి సిగ్గుపడవద్దని , నమ్మకంగా ఉండి దేవుని సేవను కొనసాగించమని పౌలు తిమోతిని ఉత్సహపరుస్తున్నాడు. తను ఎదుర్కొంటున్నా మరణాన్ని బట్టి తిమోతి కృంగి పోకూడదని పౌలు కోరుతున్నాడు. చాలా మంది వత్తిడిని తట్టుకోలేక విశ్వాస భ్రష్టులై పోతున్నారు. అయితే నీవు మాత్రం యేసుకు నమ్మకంగా ఉండుమని తిమోతిని పౌలు ప్రోత్సహిస్తున్నాడు.

**2. నీ పట్ల నమ్మకంగా ఉండుము** (2:1-26)- తిమోతికి నమ్మకత్వం గురించి ఏడు ఉదాహరణలను పౌలు ఇస్తున్నాడు- ఒక టిచర్, సైనికుడు, క్రీడాకారుడు, వ్యవసాయదారుడు, పనివాడు, పాత్ర మరియు బానిస. రాబోవు దినములో పరిస్థితులు మరింతంగా దిగాజారిపోతాయి అయినా నమ్మకంగా ఉండాలని పౌలు తిమోతికి వ్రాస్తున్నాడు.

**3. ఇతురుల పట్ల నమ్మకంగా ఉండుము** (3:1-4:15) - పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నప్పటికీ దేవునికి నమ్మకంగా ఉండాలి. ఆయన పరిచర్యను కొనసాగించాలి. నేను దేవుని భక్తితో ఉన్నాను. సంతోషంతో ప్రాణార్పణంగా పోయాబడుచున్నాను. విషయలను పరలోక దృష్టితో చూడాలి. తనపట్ల ఇంతవరకు నమ్మకంగా ఉన్నవారిని అభినందించాడు. సాధ్యమైతే చనిపోక ముందు తిమోతిని ఒక సారి చూడాలని కోరుచున్నాడు. ఆయన సకాలానికి పౌలును కలుసుకున్నానో లేదో మనకు తెలియదు కొందరంటారు. తిమోతికీ పౌలును చూడడానికి వెళ్తే అక్కడే అరెస్టు చేయబడెను

అని. కొందరనుకొని విడుదల పొంది యోహాను లో పాటు ఎఫెసీలో పరిచర్యను కొనసాగించెను. ఈనాడు పౌలు మనతో కూడా నమ్మకంగా ఉండుడి అనే చెబుతున్నాడు. తన అనుచరులతో యేసు చేసిన విన్నపం కూడా అదే. నీ సంగతేమిటి? నీవు నమ్మకంగా ఉన్నావా? నీవు పరీక్షలో నెగ్గుతున్నావా? నెగ్గేలా చూడుము.

**పౌలు తిమోతికి వ్రాసిన 2వ పత్రిక సంక్షిప్త వివరణ:**

ప్రారంభం 1:2

**1. దేవుని పట్ల నమ్మకంగా ఉండుము (సువార్తను చేపట్టుము)**

ఎ) నమ్మకంగా ఉండుట బాధ్యత 1:3-18

1) దేవుని వరాలను వాడుము 1:3-6

2) సిగ్గుపడవద్దు 1:8

3) సువార్త శ్రమలను పంచుకొనుము 1:8

4) సత్యాన్ని గట్టిగా పట్టుకొనుము 1:13

5) నీ పరిచర్యను కొనసాగింపుము 2:14

బి) నమ్మకంగా ఉండుటకు కారణం 1:3-18

1) దేవుని ఆత్మస్వభావం 1:2

2) రక్షణ ఉద్దేశం 1:9

3) యేసు సాధించినవి 1:10

4) పరిచర్య ఉద్దేశం 1:11-12

5) అనేకుల వెనుకంజ

**2. నీపట్ల నమ్మకంగా ఉండుము (సువార్తను పంచుకొనుము)** 2

నమ్మకత్వానికి సాదృశ్యము

1) బోధకుడు 2:2

2) సైనికుడు 2:3-4

3) క్రీడాకారుడు 2:5

4) రైతు 2:6

5) పనివాడు 2:15-19

6) పాత్ర 2:20-22

7) బానిస 2:23-26

**3. పరిచర్య పట్ల నమ్మకం ఉంచుము (సువార్తను సంరక్షించుట)**

ఎ) నమ్మకత్వానికి సవాళ్లు 3:1-9

బి) నమ్మకత్వంనుండి ఆదరణ 3:10-4:15

1) హింసలున్నప్పటికీ సమాధానం 3:10-16

2) దేవుని చిత్తంలో ఉన్నవాడే నిశ్చయం 4:1-5

3) జీవితానికి విజయవంతమైన అంతం 4:6-7

4) మరణం తరువాత మంచి భవిష్యత్ 4:8

5) ఈ జీవితకాలంలో మంచి స్నేహితులు 4:9-18

ముగింపు 4:19-22

# 24 హెచ్. ఆదిమ సంఘము

పౌలు జీవిత కాలంలో, యేసుతో వున్న శిష్యులు యేసు కొరకు పరిచర్య చేశారు, ఆయనతోపాటు ప్రయాణం చేశారు, ఆయన కోసం మాట్లాడారు. వారిలో చాలామంచి గ్రంథాలను వ్రాశారు, హతసాక్షులైయ్యారు.

నీరో చక్రవార్తి కాలంలో హింసలు చెలరేగి క్రీ.శ. 66లో **పేతురు, పౌలు** ఇద్దరు రోమ్‌లో హతసాక్షులైయ్యారు. పౌలు శిరశ్ఛేదనం చేయబడెను, పేతురు తలక్రిందులుగా శిలువ వేయబడెను. తన ప్రభువు సిలువ వేయబడినట్లు సిలువ వేయబడుటకు తగిన వాడను కానని తలక్రిందులుగా సిలువ వేయుడని విన్నవించుకున్నాడు పేతురు.

**అంద్రెయ :** "నరమాంస భక్షకులుగా" పేరుగాంచిన భూభాగానికి అంద్రెయ వెళ్ళెను. ఇప్పుడు అది రష్యాగా పిలువబడుచున్నది. ఆ ప్రాంతానికి సువార్తను తీసుకువచ్చింది అంద్రెయ అని అక్కడి ప్రజలు భావిస్తారు. అంద్రెయ ఆధునిక టర్కీగా పిలువబడుచున్న చిన్న ఆసియాలో కూడా సువార్తను ప్రకటించెను. గ్రీసులో సువార్తను ప్రకటస్తూ అక్కడే సిలువవేయబడి హతసాక్షి ఆయెను.

సిరియాకు తూర్పున వున్న భూభాగంలో **'సందేహించే తోమా'** ఎంతో ఆసక్తితో సువార్తను ప్రకటించెను. ప్రాచీన మారతోమా క్రైస్తవులు తోమాను తమ మతశాఖ స్థాపకునిగా కొనియాడుతారు. తోమా భారత దేశంలో  పరిచర్య చేసెను. నలుగురు సైనికులు బాకులతో పొడువగా భారత దేశంలో చనిపోయాడని చరిత్ర చెబుతుంది.

**ఫిలిప్పీ:** ఉత్తర ఆఫ్రీకాలోని కార్తేజ్‌లో శక్తివంతమైన పరిచర్యను కొనసాగించెను. అంతేగాక చిన్నాసియాలో కూడ పరిచర్య చెసెను. రోమా అధికారి భార్యను రక్షణలోకి నడిపించగా ఆ అధికారి కోపంతో ఫిలిప్‌ను బంధించి క్రూరంగా చంపించెను.

**మత్తయి:** సుంకపు గుత్తెదారి, మత్తయి సువార్త రచయిత పర్శ్య మరియు ఐతోపియలో పరిచర్య చేసెను. ఐతోపియలో బాకుతో పొడిచి చంపారని కొందరు, సహజమరణం చెందాడని కొందరు భావిస్తారు.

**బర్తొలోమయి:** అనేక మిషనరీ ప్రయాణాలలో పాల్గొన్నాడని సంప్రదాయం తెలియజేయుచున్నది. తోమాతోపాటు భారత దేశానికి అక్కడి నుండి ఆర్మేనియాకు,

ఇతియొపియాకు అక్కడి నుండి అరేబియా దక్షణ ప్రాంతానికి వెళ్లెను. సువార్త నిమిత్తం హతసాక్షిగా మారెను.


**యాకోబు:** అల్ఫయి కుమారుడు నూతన నిబంధనలో ముగ్గురు యాకోబులున్నారు. వారిలో ఒక యాకోబు సిరియలో పరిచర్య చేసెను. యూదుల చరిత్ర కారుడు జోసెఫస్ ప్రకారం రాళ్లతో కొట్టబడి చంపబడెను.

**జెలోతీయుడైన సీమోను:** పర్శ్యాలో పరిచర్య చేసెను, సూర్య దేవునికి బలియియ్యనందుకు కొట్టి చంపారు.

**మత్తియా :** ఇస్కరియోతు యూదా స్థానంలో ఎంపిక చేయబడిన అపొస్తలుడు ఆంద్రేయా తో పాటు సిరియాకు వెళ్ళెను అక్కడ అగ్నికి ఆహుతి ఆయెను.

**యోహాను :** వృద్ధాప్య మందు చనిపోయిన ఏకైక అపొస్తలుడు ఎఫెసీ ప్రాంతంలో వున్న సంఘాలలో పనిచేసాడు. యేసు తల్లి యైన మరియను ఆతనే చూసుకున్నాడు. క్రీ.శ. 90 మధ్య కాలంలో డొమిషియన్ చక్రవర్తి హయాంలో పత్మాస్ ద్వీపానికి చెరగా కొని పోబడెను. రోమ్‌లో సలసలకాగే నూనేలో వేయబడినప్పటికి అద్భుతంగా తప్పించుకన్నాడని లాటిన్ సాంద్రాయం తెలియజేయుచున్నది.

# హెబ్రీయులకు వ్రాసిన పత్రిక : క్రీస్తు శ్రేష్ఠత




**శీర్షిక :** హెబ్రీయులకు వ్రాసిన పత్రిక

**రచయత**: తెలియదు (పౌలు, బర్నబా, తిమోతి, ప్రిస్కిల్ల కావొచ్చును).

**రచన తేదీ:** క్రీ.శ. 65

**రచన స్థలం:** తెలియదు.

**ఎవరికోసం వ్రాయబడింది:** విశ్వాసులైన యూదులకు

**ముఖ్య వచనం:** "దేవుడు ఏడవ దినమందు తన కార్యములన్నింటిని ముగించి విశ్రమించెను. అని ఏడవ దినమును గూర్చి ఆయన ఒక చోట చెప్పియున్నాడు " (4:4).

**ముఖ్య పదములు:** " నిత్యత్వము" (13సార్లు), "పరలోకాలు" (13), "శ్రేష్టం" (12సార్లు) "సంపూర్ణం" (11సార్లు), "భాగస్వాములు"(7),"మాసములు" (31)

**ఉద్దేశము:** యేసుపట్ల నమ్మకంగా ఉండమని విశ్వాసులైన యూదులను ప్రోత్సహించుటకు (హింసలకు భయపడి తిరిగి యూదా మతంలోకి వెళ్లకూడదని)

**అంశం :** అన్నింటిలో క్రీస్తు శ్రేష్ఠుడు (పాత నిబంధనకన్న యూదా మతంకన్న దేవదూతలకన్న....)

మొదటి శతాబ్ధంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించడం ఆరోగ్యానికి ప్రమాదకరం. తిరస్కారం హింసలు కౄరమైన మరణం ఎదురయ్యే పరిస్థితి ఉ ండెను. మరీ విశేషంగా నీవు యూదా మతం నుండి క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే నీ కుటుంబీకులు, స్నేహితులు వ్యతిరేకులైయ్యేవారు. మొత్తం వ్యవస్థ వత్తిడి చేసి తిరిగి యూదా మతంలోకి మార్చేందుకు ప్రయత్నించేవారు. ఉద్యోగం పోయేది, ఆస్తిపాస్తులు పోయేవి, యూదా మతంలో వున్న నిరీక్షణ, భద్రత పోయేది. ఈ వత్తిడి తట్టుకోలేక అనేకులు తిరిగి యూదా మతంలోకి తిరిగి వెళ్ళిపోయేవారు. అలాంటి సమయంలో యేసు మాత్రమే ఏకైక మార్గమని, యూదా మతంకంటే శ్రేష్టుడని చూపించుటకు ఈ గ్రంథం వ్రాయబడెను. ఒక రకంగా చెప్పాలంటే ఆదికాండం నుండి ద్వితియోపదేశం

వరకు వ్యాఖ్యానంగా భావించవచ్చును. అందులో వ్రాయబడిన నియమాలు, ఆచారాలు అన్నియు కూడా యేసులో నెరవేరాయని చూపిస్తూ వ్రాయబడెను. పాత నిబంధన ఒక భావం, యేసు అసలు విషయం.

**1. క్రీస్తు వ్యక్తిత్వంయొక్క శ్రేష్ఠత : (1:1-4:16)** అద్భుతంగా పొందుపరచిన పరిచయం వాక్యభాగంలో రచయిత యేసు యొక్క శ్రేష్ఠతను గురించి పాటకులకు తెలియజేస్తున్నాడు. ఎలాంటి పీఠిక లేకుండానే విషయంలోకి వస్తాడు రచయిత. యేసు పాత నిబంధన ప్రవక్తలకంటే శ్రేష్ఠుడు (1:1-4). ఎందుకంటే ఆయనే సృష్టికర్త, సంరక్షకుడు, దేవుని స్వరూపి, పరలోకంలో తండ్రి ప్రక్కన కూర్చున్న వాడు.

తరువాత యేసు దేవదూతలకంటే శ్రేష్టుడని రచయిత చూపుచున్నాడు (1:5-2:18). ఆయన శ్రేష్టుడు ఎందుకంటే ఆయన దేవుడు. అంతేకాక ఆయనే రక్షణను సమకూర్చిన వాడు. యేసు పాప పరిహార్థం మానవునిగీ చనిపయెను. ఆ విధంగా ఎంతో శక్తివంతుడైన దూతను, లూసీఫర్‌ను ఓడించెను. దేవదూతలకంటే కొంచెం త్వరగా మారీ, మనమని ఆధ్యాత్మికంగా దేవదూతలకంటే అధికంగా హెచ్చించెను.

యేసు మోషేకంటే శ్రేష్ఠుడు (3:1-6). యూదులకు అతిగొప్ప పాత నిబంధన ప్రవక్త. దేవుని ఇంటిలో మోషే ఒక సేవకుడుగాని యేసు ఆ ఇంటి కుమారుడు. అదనంగా యేసు యెహోషువ కంటే శ్రేష్ఠుడు (3:7-4:16). యెహోషువ యూదులను వాగ్దాన భూమిలోకి నడిపించి ఉండవచ్చును గాని యేసు వారిని శాశ్వత విజేతలుగా చేశాడు.

**2. క్రీస్తు యాజకత్వంయొక్క శ్రేష్టత (4:14-9:39).** యేసు అహరోను యాజకత్వంకంటె యేసు శ్రేష్ఠుడని రచయిత మొదటిగా చెబుతున్నాడు (4:14-6:20). యూదుల ప్రధాన యాజకుడు సంవత్సరానికి ఒక్క రోజున మాత్రమే దేవుని సన్నిధిలో నిలచేవాడు గాని యేసు నిరంతరం ఉన్నాడు. దేవుని సమీపించుటకు యేసుకు అనుమతి అవసరం లేదు. యూదుల ప్రధాన యాజకుడు ప్రజల పాపముల కొరకే కాక తన పాపములకొరకు కూడా ప్రాయశ్చిత్త రక్తాన్ని ప్రోక్షించాల్సి ఉంటుంది గాని ఈయనకు ఆ అవసరం లేదు. యేసు ఒక్క సారే మానవాళికంతటి నిమిత్తం పాపరహిత బలిని అర్పించి ఇక

ఏమాత్రం బల్యర్పణ అవసరం లేకుండా చేసెను. మెల్కీసెదెకు యాజకత్వంకంటె కూడా యేసు శ్రేష్ఠుడు (7:1–8:13). అతడు యాజకుడు మరియు రాజు కూడాను. యూదా యాజకులు ఎన్నడు రాజులు కాలేరు. యూదా యాజకులు 30 ఏండ్ల వయస్సుపై బడిన వారై చనిపోయేంతవరకు తమ విధులను నిర్వర్తించేవారు. అయితే మెల్కీసెదెకు యాజకత్వం మాత్రం నిత్యమైనది, ఆది అంతం లేనిది. ఆ విధంగా యేసు అన్ని యాజకత్వాలకంటె శ్రేష్ఠుడు (9:1–10:39). ఆయన బల్యర్పణ సర్వ మానవ పాప పరిహారార్థం ఒక్కసారే అర్పింపబడింది. పాపాన్ని, దోషాన్ని సమూలంగా తీసివేస్తుంది. ఆయన కార్యం నెరవేరింది. ఆయన దేవుని సన్నిధిలో కూర్చొని ఉన్నాడు. యూదా యాజకులను ఆయనతో పోల్చలేము.

3. **క్రీస్తు శక్తియొక్క శ్రేష్టత (11:1–13:19)** యేసు అవిశ్వాసాన్ని జయించాడు (11:1–40). విశ్వాస వీరుల జాబితను 11 అధ్యాయంలో చూడగలం. పాత నిబంధన వ్యవస్థను పాటించుట వలన కాక విశ్వాసమే వారిని దేవునిచే బట్టి వారందరు ప్రతి ఫలం పొందారు. పాఠకులు కూడా వారి విశ్వాసాన్ని బట్టి ప్రతి ఫలం పొందాలనే అభిలాషను రచయిత వ్యక్తం చేశాడు. యేసు నిరాశవాదాన్ని కూడా జయంచాడు 12:1–29. ఏశావులా ఉండకూడదని హెచ్చరించెను. తాత్కాలిక భౌతిక ఉపశనం సంతృప్తి కోపం భవిష్యత్‌లో లభ్యమైయున్న ఆధ్యాత్మిక ఆశీర్వాదాలను అమ్ముకున్నాడు ఐశావు. తప్పును తెలుసుకొని నాలుక కరచుకున్న ఫలితం లేక పోయింది.

ఆఖరుగా, ప్రేమ రాహిత్యాన్ని కూడా యేసు జయించెను (13:1–19) తన అనుచరులు ఒకరితో ఒకరు ప్రేమ పూర్వకంగా వ్యవహరిచాలి అని యేసు ప్రేరేపిస్తున్నాడు. తిరిగి వెనక్కి వెళ్ళకూడదని ఐదుసార్లు హెచ్చరికలను అక్కడక్కడ పొందుపరచాడు రచయిత. కొందరు ఈ వచనాలను బట్టి రక్షణను పోగొట్టుకునే అవకాశం ఉందని భావిస్తారు గాని సందర్భం అది కాదు – యేసుని మెస్సీయాగా గ్రహించిన యూదులు కొందరు వత్తిడికి గురై యూదా మతానికి తిరిగి వెళ్లాలని నిశ్చయించుకున్నారు వారిని గురించి చెప్పబడింది. వారు యేసును ఎదుర్కొకముందు వారి అజ్ఞానంలో ఉన్నారు, యూదా మతంలోవున్న వారికి తెలియని విషయంలో దేవుడు వారికి తీర్పుతీర్చుడు. ఇప్పుడైతే వారికి యేసే మెస్సయా అని తెలిసింది కాబట్టి తిరిగి అజ్ఞానంలోకి బాధ్య రహితంగా వెళ్లలేరు. యేసు అన్నింటిలో శ్రేష్ఠుడు.

ఆయన కంటే శ్రేష్ఠమైనది నీ జీవితంలో ఇంకేమైనా ఉందా?

**హెబ్రీ పత్రిక సంక్షిప్త వివరణ :**

**1. క్రీస్తు వ్యక్తిత్వంయొక్క శ్రేష్ఠత 1:1-4:13**

ఎ) ప్రవక్తలకంటే శ్రేష్ఠుడు 1:1-4

బి) దేవదూతల కంటే శ్రేష్ఠుడు 1:5-2:18

1) ఆయన దైవికి వ్యక్తిత్వం 1:5-14

2) ఆయన రక్షించే ప్రకటన 2:1-4

హెచ్చరిక : సత్యము నుంతి తొలిగిపోకుడి

3) ఆయన విడుదల కల్గించే ఉద్దేశము 2:5-18

సి) మోషేకంటే శ్రేష్ఠుడు 3:1-6

డి) యెహోషువా కంటె శ్రేష్ఠుడు 3:7-4:13

హెచ్చరిక: 2 నీ హృదయాన్ని కఠినపరచుకొనుడి

1) అవిశ్వాసం యొక్క విద్ధాంసం 3:7-19

2) అవిశ్వాసంయొక్క పర్యావసానాలు 4:1-10

3) అవిశ్వాసం యొక్క విరుగుడు 4:11-13

**2. క్రీస్తు యాజకత్వం యొక్క శ్రేష్ఠత 4:14-10:39**

ఎ) అహరోను యాజకత్వం కంటె శ్రేష్ఠం 4:14-6:20

హెచ్చరిక 3 : - క్రీస్తు నుండి వెనక్కి మరలవద్దు

బి) మెల్కీసెదెకు యాజకత్యాల కంటే శ్రేష్ఠం 7:1-8:13

1) మెల్కీసెదెకు చిత్రపటం 7:1-3

2) మెల్కీసెదెకు ప్రాధాన్యత 7:4-8:13

సి) అన్ని యాజకత్వాకంటే శ్రేష్ఠం 9:1-10:39

1) భూసంభంధమైన యాజకత్వం 9:1-10

2) క్రీస్తు యాజకత్వం 9:11-14

3) క్రీస్తు ప్రవచనల నెరవేర్పు 9:15-10:39

హెచ్చరిక 4 : క్రీస్తును తృణీకరించవద్దు

**3. క్రీస్తు శక్తి యొక్క శ్రేష్ఠత 11:1-13:19**

ఎ) నమ్మకత్వంలో శ్రేష్టత 11:1-40

1) విశ్వాస వర్ణన 11:1

2) విశ్వాస ఉదాహరణ 11:2-40

బి) నిరీక్షణ లేనితనం కన్న శ్రేష్ఠం 12:1-29

1) చర్చించాల్సిన విషయాలు 12:1-2

2) జీవితం యొక్క క్రమ శిక్షణ 12:3-22

3) జీవితానికి మార్గదర్శకత్వం 12:12-17

4) జీవితానికి ప్రేరణ 12:18-24

5) జీవితం యొక్క బాధ్యత 12:25-29

హెచ్చరిక : క్రీస్తును తిరస్కరించవద్దు

సి) ప్రేమ రాహిత్యాల కన్న శ్రేష్ఠం 13:1-19

1) సామాజిక బాధ్యతల పట్ల 13:1-5

2) అధ్యాత్మిక బాధ్యతల పట్ల 13:6-19

ముగింపు : ఆశీర్వచనాలు : 13:20-25

# 1 యోహాను పత్రిక : సహవాసం

**శీర్షిక :** యోహాను వ్రాసిన మొదటి పత్రిక




**రచయిత :** యోహాను

**రచన తేది :** క్రీ.శ. 90

**రచన స్థలం :** ఎఫెసీ

**ఎవరికోసం వ్రాయబడింది :** విశ్వాసులందరుకు

**ముఖ్యవచనాలు :** "దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు, దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేని వాడే. దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (5:12-13)

**ముఖ్యపదాలు :** "ప్రేమ" (45 సార్లు),"ఎరుగుట" (35 సార్లు),"లోకము" (23 సార్లు),"జీవము" (15 సార్లు),

"వెలుగు" (6 సార్లు)

**ఉద్దేశము :**

| **సువార్త** | **1యోహాను పత్రిక** |
|---|---|
| విశ్వాసాన్ని రెకెత్తించుటకు వ్రాయబడెను 20:31 | విశ్వాసంలో స్థిపరచుటకు వ్రాయబడెను (5:13) |
| సువార్త చరిత్రాత్మకంగా వ్రాయబడెను | సువార్త అనుభవపూర్వకంగా వ్రాయబడెను |

**అంశం :** దేవునితోను, ఇతరులతోను ఏ విధంగా సహవాసాన్ని కలిగి ఉండాలి. నీకు రక్షణ నిశ్చయత ఉందని తెలుపుట.

పేతురు, పౌలు, తిమోతి మరీ వేలాది మంది హత సాక్ష్యులై 25 ఏండ్ల కావొస్తుంది.

క్రీ.శ. 90, హత సాక్షి కాకుండా వ్రాయబడిన వాడు యోహాను ఒక్కడే మిగిలిపోయాడు. యోహాను ఎఫెసీలో నివాసం చేస్తున్నాడు, యేసు తల్లియైన మరియను తన యొద్ద ఉంచుకొని చూసుకుంటున్నాడు. యోహాను విశ్వాసలందరిని ఉద్దేశించి పత్రికను వ్రాస్తున్నాడు. ప్రతి ఒక్కరికి చెప్పాలనుకున్నది చెప్పుటకు సిద్ధమైయ్యాడు. పత్రికను వ్రాసి అన్ని చోట్లకు పంపించాడు.

ప్రత్యక్ష సాక్షులై చనిపోయాక, రోబోయే తరాలకు అందుబాటులో ఉంచుటకు సువార్తలు: మత్తయి, మార్కు, లూకా, యోహాను లు వ్రాయబడినవి. అవి అందరికి అందుబాటులో ఉంచబడినవి, అబద్ధ బోధకులనుండి వారిని కాపాడేందుకు ఉపయోగపడినవి. ఇతరలు సువార్తను వ్రాసిన రెండేండ్లకు యోహాను తన సువార్తను వ్రాసెను. నిత్య జీవం క్రీస్తులో ఎలా పొందాలో తన సువార్తలో వ్రాసెను (20:31). నిత్యజీవం కలిగి ఉన్నామని ఏ విధంగా నిశ్చయత కలిగి అస్వాదించాలో ఇప్పుడు పత్రికలో వ్రాస్తున్నాడు. క్రీస్తు నందు విశ్వాసం, విధేయత ప్రేమ గల్గి ఉండాలని చెబుతున్నాడు. అబద్ధ బోధకులు ఈ మూడింటి మీద దాఢి చేశారు గనుక యోహాను ఈ పత్రికలో అబద్ధ బోధకులను వ్యతిరేకిస్తూ, వివరిస్తున్నాడు. దేవునితోను ఇతరులతోను సహవాసంకలిగి ఉండాలని వ్రాశాడు. గ్నోస్టిక్‌లు (జ్ఞానవాదులు) జ్ఞానమే గొప్పదని భావించే భయంకరమైన అబద్ధ బోధకులను గురించి కొలొస్సలకు పౌలు వ్రాసాడు. బైబిలును వారు తూలనాడారు. భౌతికమైనవి చెడ్డవీ, ఆధ్యాత్మికమైనవే మంచిది, కాబట్టి భౌతికమైన ఈ శరీరం పాపం చేస్తూనే ఉంటుంది – అయితే దాని ప్రభావం ఆత్మపై ఉండుట ఏదో ఒక రోజు అది పునరుత్థానం చెందుతుంది. ఇలాంటి అబద్ధపు ఆలోచనలో చాలా వరకు 'నూఏజ్' (నవీన యుగం) మతంలో నేడు పునరుద్ఘాటించడం జరుగుతుంది.

**1. సహవాసానికి షరతులు (1:5–2:2)** యోహాను సహవాసానికి షరతులను పేర్కొంటు ఆరంభించాడు. మనలో పాపం ఉండగా దేవునికి సమీపంగా ఉండలేము (గ్నోస్టిన్‌లు ఏమి చెప్పినప్పటికీ). పాపం సంబంధాలకు విఘాతం కల్గిస్తుంది. మనిషికి మనిషికి మధ్య మరియు దేవునికి మనిషికి మధ్య. దీనికి పరిష్కారం పరిపూర్ణులమై

ఉండి పాపరహితమగుట కాదు ఎందుకంటే అది ఎన్నటికి సాధ్యం కాదు, దానికి అసలైన పరిష్కారం పాపాన్ని ఒప్పుకోవాలి (దేవుడు పాపాన్ని ఏ విధంగా చూపాడో మనం కూడా ఆ విధంగా చాడాలి) తరువాత దేవుని క్షమాపణను పొందాలి.

**2. సహవాసంలో ప్రవర్తన (2:3-27) –** ప్రేమ విషయములో బాగా చెప్పిన శిష్యునిగా యోహాను పేరు గాంచాడు. యోహాను ప్రభువును ఎంతగానో ప్రేమించెను. ఒకరినొకరు ప్రేమించుకోని వారు దేవుని ప్రేమించ లేరు. నీవు ఒకనిని నిజముగా ప్రేమిస్తే, అతని బిడ్డలను కూడా ప్రేమిస్తావు. వారి బిడ్డలపట్ల దయతో వ్యవహరిచడం లేదంటే ఆ వ్యక్తిని నీవు ప్రేమిస్తున్నట్లుకాదు. దేవుడు, ఆయన బిడ్డల విషయములో కూడా ఇది నిజము. యోహాను చెప్పే ప్రేమ దైవిక ప్రేమనుగురించి, "అగాపే" ప్రేమ – బేషరతు ప్రేమ, ఎలాంటి లోపాలున్నప్పటికీ ప్రేమించేది. ప్రేమ ఆత్మ ఫలం, దేవుని యొద్ద నుండి వచ్చే ప్రేమ. అది "ఫిలియో" – షరతులతో కూడి ప్రేమ కాదు. తప్పు చేస్తే, మంచి చేయకపోతే ప్రేమించదు. దేవుని అగాపే ప్రేమ లక్షణం అది కాదు. అంతేగాక, దేవుని, లోకాన్ని ఒకేసారి ఒకేరీతిగా ప్రేమించలేము అని యోహాను చెబుతున్నాడు. ఈ రెండు భిన్నమైనవి సామాన్య విషయాలు వాటి మధ్య లేవు. ఒకవేళ నీవు లోక వ్యవస్థపట్ల అకర్షితుడవైతే దేవుని ప్రేమించ లేవు. నేను దేవుని ప్రేమిస్తాను గాని లోక ప్రాధాన్యతలు, విలువలను పాటిస్తానంటే కుదరదు. నీవు దేవునితోను, లోకంతోను సహవాసం చేయలేవు. ఆయన ప్రకృతిని గురించి మాట్లాడుట లేదు, సాతాను ప్రేరిత వ్యవస్థను గురించి, స్వార్థపూరిత లక్ష్యాలు, ప్రేరణలు, విలువలు, సూత్రాలను గురించి ఆయన చెబుతున్నాడు.

**3. సహవాసం యొక్క లక్షణాలు (2:28-3:24)** దేవునితో సహవాసం చేయాలంటే నీలో ఒప్పుకొనని పాపం ఉండకూడదు. ఆయనకు ప్రేమ పూర్వకంగా విధేయత చూపాలి. పవిత్రమైన, నీతి యుక్తమై జీవితాన్ని జీవించినప్పుడే దేవునితో సహవాసం చేయగలం. ప్రేమతో ఆయనకు విధేయత చూపినప్పుడు మనం ఆయనతో సహవాసాన్ని కలిగి ఉండగలం. ఆయనతో సహవాసం చేసినప్పుడు పాపంలో జీవించలేము.

మనం లోకంయొక్క గర్వంతోనిండిన, స్వార్థపూరిత, సఖభోగాలయందు ఆసక్తిని కనబరిచే లోక వ్యవస్థను మనం తరిస్కరించాలి. దేవుని పట్ల మనం యథార్థమైన ప్రేమను కలిగి ఉండాలి అదే విధంగా తోటి విశ్వాసుల పట్ల కూడాను. మన జీవిత శైలి మన సహవాసాన్ని దృవీకరిస్తుంది.

**4. సహవాసం యొక్క హెచ్చరికలు (4:1-21)** అబద్ధబోధకులు, మోసపరిచే బోధకులను కనిపెట్టియుండుడని యోహాను హెచ్చరిస్తున్నాడు. అలాంటి వారితో సహవాసాన్ని కలిగి ఉండకూడదని హెచ్చరిస్తున్నాడు.

**5. సహవాసం యొక్క పర్యవసానాలు (5:1-21)** ప్రేమగల్గి లోకం మీద విజయం పొందుటకు యేసు నందు నమ్మకం ఉంచాలని వారికి జ్ఞాపకం చేస్తున్నాడు. యేసు దైవమానవుడని, ఈ విషయాన్ని అబద్ధ బోధకులు బలంగా తృణీకరిస్తున్నారు (నేటికి కూడా ఇలాంటి బోధలున్నాయి). వారికి నిత్యజీవము ఖాయమని, వారి రక్షణ నిశ్చయమని తెలియజేస్తున్నాడు. 1 యోహానులో మనకు అనేకమైన ఆచారశీలమైన సత్యాలు నేడు మనకు లభ్యమగుచున్నవి. చదివి అన్వయించుకోగల గ్రంథమిది, నీవు యేసును నీరక్షకునిగా అలంకరించితే నీ జీవితంలో పాపం లేకుండా చూసుకొనుము. ప్రేమపూర్వకంగా ఆయనకు లోబడేలా చూసుకోవాలి. ని తోటి విశ్వాసులను ప్రేమించుట ద్వారా దేవుని పట్ల నీకున్న ప్రేమను వ్యక్తం చేయుము.

## 1 యోహాను పత్రిక సంక్షిప్త వివరణ

ప్రారంభము : 1:1-4

**1. సహవాసం కోసం షరతులు (సహవాసం) 1:5-2:2**

ఎ) ప్రమాణాలకు తగినట్లుగా 1:5-7

బి) పాపాన్ని ఒప్పుకోవాలి 1:8-2:2

**2. సహవాసంలో ప్రవర్తన (విధేయత) 2:3-27**

ఎ) ప్రవర్తన లక్షణం - అనుకరణ 2:3-11

బి) ప్రవర్తన ఆజ్ఞ - వేరుపడడం 2:12-17

సి) ప్రవర్తన విశ్వాస ప్రకటన - నొక్కి చెప్పుట 2:18-27

**3. సహవాసం యొక్క లక్షణం (నీతి) 2:28-3:28**

ఎ) సంబంధం యొక్క ఫలం :పరిశుద్ధత 2:28-3:3

బి) సబంధం యొక్క స్థానం : నీతి 3:4-18

సి) సంబంధం యొక్క ప్రార్థన : జవాబులు 3:19-28

**4. సహవాసం యొక్క హెచ్చరిక (పరిశుద్ధాత్మ 4:1-21)**

ఎ) అబద్ధ ఆత్మల విషయంలో 4:1-6

బి) సత్యమైన ప్రేమించే ఆత్మ విషయంలో 4:7-21

**5. సహవాసం యొక్క పర్యవసానాలు (విశ్వాసం) 5:1-21**

ఎ) సహోదరుల పట్ల ప్రేమ 5:1-3

బి) లోకంపై విజయము 5:4-5


సి) క్రీస్తు చెప్పుకున్న వాటికి ఆధారాలు 5:6-12

డి) నిత్యజీవం యొక్క నిశ్చయత 5:13

ఈ) ప్రార్థనలో మార్గదర్శకత్వం 5:14-17

యఫ్) అలవాటుగా చేసే పాపం పై విజయము 5:18-21

# 2వ యోహాను పత్రిక : సత్యంలో నడుచుట




**శీర్షిక :** యోహాను వ్రాసిన 2వ పత్రిక

**రచయిత :** యోహాను

**రచన తేదీ :** క్రీ.శ. 90

**రచన స్థలం :** ఎఫెసీ

**ఎవరికోసం వ్రాయబడినది –** క్రైస్తవ మహిళ, ఆమె పిల్లలు

**ముఖ్య వచణం –** "క్రీస్తు బోధయందు నిలిచి యుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతి వాడును దేవుని అంగీకరింపనివాడు, ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు. ఎవడైనను ఈ బోధను లేక మన యొద్దకు వచ్చినయడెల వానిని మన యింట చేర్చుకొనవద్దు! శుభమని వానితో చెప్పవద్దు.

**ముఖ్య పదాలు** ("సత్యం" (5 సార్లు) "నడక" (3 సార్లు).

**ఉద్దేశము :**

1) ఆమె బిడ్డలను మెచ్చుకుంటూ క్రైస్తవ వనితకు మంచి నివేదికకు సమర్పించుట

2) అబద్ధ బోధకులతో రాజీపడకూడదని హెచ్చరికతో కూడిన సూచన. ఆ కాలంలో యోహాను క్రైస్తవ వనితను మరియు సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడాడు. హింసలు చెలరేగుతున్న ఆ రోజుల్లో అపాయములనుండి వారిని కాపాడే ఉద్దేశంతో వ్రాశాడు. దేవునిపట్ల నమ్మకం ఉండాలని, అబద్ధ బోధలకు, బోధకులకు దూరంగా ఉండాలని హెచ్చరించుట.

**1. వెళ్లు (4-6)-** సత్యంతో మందుకు కొనసాగి ఎదగాలని యోహాను వారికి తెలియజేయుచున్నాడు. దేవుని పట్ల వారికున్న విధేయతను గూర్చిన సత్యాన్ని యోహాను

చెవినపడినప్పుడు, అతడెంతో ప్రోత్సాహం పొందెను. విధేయతకు ప్రేరణ ప్రేమయని, వారి ప్రేమను మెచ్చుకున్నాడు. మనం దేవుని ప్రేమించినట్లయితే, ఆయనకు విధేయులౌతాము. కేవలం ప్రేమించినట్లయితే బలహీనమైనది, క్రమశిక్షణా రాహిత్యామైనది, కేవలం విధేయత చూపినట్లయితే చచ్చుబడిన యాంత్రిక ప్రవర్తను దారితీస్తుంది. ఈ రెండింటి కలియికలోనే అందం ఉంది. ప్రేమ విధేయత నీలో ఉన్నాయా? ఈ రెండింటిలో ఏది బలంగా ఉంది?

**2. హెచ్చరికలు (7-11)** ప్రేమ పూర్వకంగా దేవునికి విధేయత చూపని వానికి దూరంగా ఉండుమని యోహాను హెచ్చరిస్తున్నాడు. యేసును నూటికి నీరు శాతం దేవునిగాను, నూటికి నూరు శాతం మానవుడిగాను చూడని వానికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నాడు. నూతన నిబంధన అంతటిలో అబద్ధ బోధకులను గూర్చిన హెచ్చరికను చూస్తాము. దేవుడు అంత మంది అబద్ధ బోధకులను, అన్నీ బోధకులను ఎందుకు అనుమతినిస్తున్నాడు - అప్పుడు, ఇప్పుడు కూడా? ఎందుకనగా సత్యాని నొక్కి చప్పేలా శిష్యులను ప్రేరేపించుటకు. సత్యాన్ని స్పష్టంగా, పరిశుద్ధంగా వివరించుటకే నూతన నిబంధన గ్రంథం వ్రాయబడింది.

రెండవ కారణం ఏదనగా నకిలీ బోధకులను ఏరిపారేయుటకు యేసు దైవ మానవులకు స్వేచ్ఛ వుంది. దేవుడు ఎవ్వరిని బలవంత పెట్టడు. అబద్ధ బోధకులకు దేవుడు అవకాశమిస్తున్నాడు - తమ బోధలో వున్న తప్పును గ్రహించి, పశ్చాత్తాపపడి సవరించుకోవాలి - దేవుడు కారణం వాత్యల్యంతో వారిని క్షమించుటకు సిద్ధంగా ఉన్నాడు. ఆయన వారి స్వేచ్ఛ చిత్తానికి వ్యతిరేకంగా వత్తిడి చేయడు. యేసులో వున్న సత్యాన్ని విటిచి అబద్ధ బోధల వైపు తిరిగితే రక్షణ పోదుగాని బహుమానాలు పోతాయి అని యోహాను తన పాఠకులను హెచ్చరిస్తున్నాడు. ఇంతకు ముందు సంపాందించుకున్న బహుమానాలు కూడా పోవుగాని భవిష్యత్‌లో సంపాదించకునే సామార్థ్యం ఉన్నప్పటికీ వారు అబద్ధ బోధను అనుసరించుటవలన అవకాశాన్ని పోగొట్టుకుంటున్నారు.

**3. ఆగుము (9-11)** యోహాను సువార్త15లో చెప్పినట్లుగానే క్రీస్తులో నిలిచి యుండుడి అని మరోసారి జ్ఞాపకం చేస్తున్నాడు. సందేశం మారలేదు. నిలిచియుండుట విధేయత చూపుట ఒకదానికొకటి పెనవేసుకొని ఉన్నవి. నిలిచి యుండని వారికి నిలిచి యుండమని పిలుపునిస్తున్నాడు. అలాగు క్రీస్తులో నిలిచి యుండుటకు ఇష్టంలేని వారితో సాంగత్యం చేయకూడదని యోహాను సెలవిస్తున్నాడు (9-11).

ఆ రోజుల్లో బోధకులు, ప్రసంగీకులు కాలినడకన ప్రయాణం చేసి భోజన, బస విషయాలకై స్థానిక ప్రజల మీదే ఆధారపడేవరు. అ రోజుల్లో హోటలులు లేవు, సత్రాలు లేవు, బోధకులకు సదుపాయాలు కల్పించే బాధ్యత విశ్వాసులదే (మూడవ పత్రికలో ఈ విషయం మీద వివరణ ఉంది). అయినప్పటికీ, యేసు దేవుడు మరియు మానవుడు అనే నమ్మకానికి ఎవడైనను కట్టుబడి ఉండకపోతే అతనిలో నీకేలాంటి సంబంధం ఉండకూడదని యోహాను సెలవిస్తున్నాడు. ఎందుకు‘ అలా చేస్తే వారిని తప్పుడు మార్గంలోనే వెళ్ళమని ప్రోత్సహించినట్లు అవుతుంది. అలాంటి వారిలో నీవు సాంగత్యం చేస్తే నీవు కూడా వారి అనుబంధంలో ఒకడని నమ్మి మిగతావారు కూడా నిన్ను అనుసరించే వీలుంది. ఇంకో విషయం - వారిని నీవు సంస్కరించాలని వారితో సాంగత్యం చేస్తే, నీ విశ్వాసాన్ని పోగట్టుకునే అపాయం ఉంది. నన్ను ఎవరూ ప్రభావితం చేయలేరు అని నీవు అనడం  అహంకారానికి నిదర్శనం. నేడు మనము మతాల భిన్నత్వాన్ని ఎంతో సహిస్తున్నాం. యథార్థంగా అనిపిస్తే చాలూ అలాంటి వారికి మనం మద్ధతు తెలుపుతాము. “ఇతరులకు తీర్పు తీర్చుటకు మనమెవరం?” అని అనుకుంటూం. అయితే పౌలు, పేతురు, యోహాను మరియు యేసు కూడా మనతో ఎంతో కఠినంగా వ్యవహరిస్తారు. అలా చేస్తే రాజీపడం మరియు పాపం అని వారన్నారు.

యేసుక్రీస్తు కార్చిన రక్తం ద్వారానే రక్షణ అని, యేసు దైవత్వం విషయంలో మరో అభిప్రాయంలేని వారితో సాంగత్యం చేయకూడదు. మర్మోను వారు, రోమన్ కాథలిక్ వారు కృప ద్వారానే రక్షణ అంటారు గాని వారి భిన్నంగా ఉంటారు కనుక జాగ్రత్తగా కనిపెట్టుము!

## 2 యోహాను పత్రిక సంక్షిప్త వివరణ:

శుభాలు : 1-3

**1. వెళ్లుము 4-6**

ఎ) సత్యంలో 4

బి) ప్రేమలో 5

**2. హెచ్చరిక 7-8**

ఎ) అబద్ధ బోధకులను గురించి 7

బి) అబద్ధ బోధను గురించి 8


**3. ఆగుము 9-11**

ఎ) వారినిబట్టి ఎలాంటి ఆసక్తిని కనబరచకూడదు 9

బి) వారితో ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉండకూడదు 10-11

ముగింపు 12-13

# 3వ యోహాను పత్రిక : ఆతిథ్యము




**శీర్షిక :** యోహాను వ్రాసిన మూడవ పత్రిక ఆతిధ్యం

**రచయిత :** యోహాను

**రచన తేది :** క్రీ.శ. 90

**రచన స్థలం :** ఎఫెసీ

**ఎవరికోసం వ్రాయబడింది :** యోహానుచే మార్చబడిన నమ్మకమైన గాయుకు

**ముఖ్యవచనం :** "మనము సత్యమునకు సహాయకులమవునట్టు అట్టి వారికి ఉపకారము చేయబద్ధులమై యున్నాము" (8వ)

**ముఖ్యపదం :** "సత్యం" (7 సార్లు)

**ఉద్దేశము :** గాయు సంఘానికి ఎఫెసీ నుండి కొంత మంది నమ్మకమైన దైవ సేవకులను పంపెను. అయితే వారిలో ప్రధానత్వము కోరుచున్న దియొత్రిఫే అంగీకరించక, వారిని చేర్చుకొను మనస్సు గలవారిని కూడ ఆటంక పరచుచూ సంఘములో నుండి వారిని వెలివేయుచున్నాడు. నేను వచ్చి దానిని సరిచేతునని యోహాను వ్రాస్తున్నాడు. దేమేత్రియుకి ఆతిథ్యం ఇచ్చుటకు గాయు ముందుకు వచ్చెను అనే విషయాన్ని స్పష్టం చేయుట.

**అంశం :** నిజమైన విశ్వాసులకు అతిథ్యం ఇచ్చుటలో వున్న ప్రాముఖ్యత

| 1 యోహాను | 2 యోహాను | 3 యోహాను |
|---|---|---|
| సహవాసం | సత్యంలో నడుచుట | అధిధ్యం |
| యేసు జీవం | యేసు సత్యం | యేసు మార్గం |
| దేవునితో సహవాసం (క్రీలకం) | శత్రువులతో సహవాసం (నిషేధం) | విశ్వాసులతో సహవాసం (ప్రాముఖ్యం) |
| విశ్వాసం | అబద్ధ బోధ | ఆతిధ్యం |

| | | |
|---|---|---|
| "బయటకు వెళ్లిరి 2:19 | లోపలికివచ్చుటకు ప్రయత్నించుచున్నారు (10) | లోపలఉన్న వారిని బయటికి పంపించాలి (10) |

నీ ఇంట్లో అతిథి గది ఉందా? ఒకవేళ ఉంటే నీ ఇంటిని ఆతిథ్యం ఇచ్చే గృహం మార్చావన్నమాట. లాటిన్ బాషలో హాస్పిటాలిటి అనగా – "అతిథి గృహము" అని అర్థం. నీవు ఒకరికి అతిథ్యాన్ని అందించిన ప్రతిసారి ఆ వ్యక్తి ఆతిథ్యం పొందుకుంటాడు. వైద్యశాల కోసం ఇప్పుడు ఆ పదాన్ని వాడుతున్నారు. అయితే మనం ఆచరించాల్సినవి అతిధ్య మిచ్చుటను. అతిథి వస్తే హాటల్ లేదా సత్రంలో ఉంచుతాము, అక్కడే భోజనం చేయిస్తాం.

యూదులకైతే, వారి ఇంటి ముందు ఆగిన ఏ యాత్రికునికైనా అతిథ్యం ఇవ్వడం ఒక పవిత్రమైన కర్తవ్యంగా భావిస్తారు. ఆహ్వానించడం, భోజనం పెట్టడం, నివాసం కల్పించడం, సంరక్షించడం. యాత్రికులను గౌరవనీయమైన అతిథిదులుగా చూస్తారు. ఈ సంస్కృతి వంశపారంర్యాంగా కొనసాగుతూ ఉంటుంది. మోషే ధర్మశాస్త్రం ప్రకారం ఆజ్ఞాపించబడిన మతపరమైన విధి ఆతిథ్యం (ద్వితియో 19:33–34). ఎవరు కూడా తమ ఇల్లు తమకే సొంతం అన్నట్లు భావించ కూడదు, అతిథులకు ఆశ్రయం కల్పించేదిగా ఉండేలా చూడాలి.

దియోత్రిఫే సంఘంలో ప్రాధాన్యత గలవాడే గాని అతిధ్యం ఇచ్చుటలో ఆసక్తి చూపేవాడు కాదు. అతడెంతో అసూయపరుడు. ఏవ్వరైన యాత్ర చేస్తూ వేచ్చే సేవకులకు ఆతిథ్యం ఇస్తే అట్టి వారిని సహితం సంఘం నుండి వెళ్లిపొమ్మని చెప్పి బెదిరించేవాడు. దియేత్రిఫే మూడవ పత్రికను తీసికొని, అక్కడికి వెళ్ళెను అతనికి ఆతిథ్యం అవసరం ఉండెను. చిన్నాసియలో గాయు అనే విశ్వాసి ఉండెను. అతడు దియోత్రిఫే బెదిరింపునకు లొంగక దేమేత్రియుకు ఆతిథ్యమిచ్చుటకు ముందుకు వచ్చెను. ఆ విధంగా నూతన నిబంధనలో వ్యక్తిగతమైన పత్రిక మూడవ యోహాను పత్రికయే. యోహాను గాయును సంబోధిస్తూ వ్రాసాడు. ఇంకెవ్వరి కోసం కాదు. యోహాను

మిగితా పత్రికలవలే ప్రేమ, సత్యం ముఖ్యమైన అంశాలు. ఇది ఒక కార్డు ముక్క లాంటిది. ఉత్తరం అని కూడ చెప్పలేము.

**1. సంపద అతిధ్యమిస్తుంది (గాయు) 2-8 –** యోహాను బహుశా గాయు యొక్క ఆతిథ్యాన్ని ఇంతకుముందు అనుభవించి ఉంటాడు, అందుకే దేమేత్రియుకు కూడా అతిధ్యమియ్యమని కోరుతున్నాడు. అతని ఆత్మీయ ఎదుగుదలను బట్టి మెచ్చుకుంటూనే, ప్రోత్సహిస్తున్నాడు. ఆతిథ్యంలో చూపే ప్రేమను బట్టి దేవునికి మహిమ, ఘనతలు వస్తాయి అని చెబుతున్నాడు. అంతేగాక దేవుని పని చేయుచున్నవానికి సహాయపడుట వలన అతడు పొందే ప్రతి ఫలంలో కూడా భాగము పొందునని చెబుతున్నాడు. దేవుని పనిలో నిమగ్నుడైయున్న వానికి నీ సమయాన్ని తలాంతులను, ధనాన్ని ఇచ్చుటవలన నీవు కూడ మేలు పొందుతావు. మిషనరీలు కావొచ్చును, కాపరులు కావచ్చును, ఎవరైనా కావొచ్చును.

**2. గర్వం అతిధ్యాన్ని ఇవ్వనివ్వదు (దియొత్రిఫే 9-10)** దియొత్రిఫే స్వార్థం అధిపత్యం గురించి యోహానుకు ముందే తెలుసుననిపిస్తుంది. ఇప్పటికీ ఆయనలో మార్పు రాలేదు. నాయకత్వంలో వున్నవారికి నియంత్రణ, గర్వం గొప్ప శోధన కాగలదు. నేను నేరుగా వచ్చి అతనిని సరిచేస్తానని యోహాను గాయుకు వ్రాస్తున్నాడు. దేమేత్రియు కి తగిన అతిధ్యం ఇచ్చుటకు వెనుకాడనని గాయుకు వ్రాస్తున్నాడు.

**3. స్తుతి ఆతిథ్యమిస్తుంది** దేమేత్రియుకు **(11-12)** ఒకని ప్రవర్తన దేవునితో అతనికున్న సంబంధాన్ని తెలియచేస్తుంది. దేమేత్రియుకు మంచి సాక్ష్యం పొందకున్నాడు. అతడు అబద్ధ బోధకుడు కాదని గాయుకు స్పష్టం చేస్తున్నాడు.

కాబట్టి ఈ చిన్న పత్రిక రోమీయులకు వ్రాసిన పత్రిక, ప్రకటన గ్రంథంలాంటి వాటితో సమానంగా బైబిలులో ఎందుకు చేర్చి కూర్చబడింది. ఎందుకనగా ఆతిథ్యం ఇచ్చుట చాలా ప్రాముఖ్యమైన విషయమని దేవుడు మనకు తెలియజేయుటకు. నీవు ఆతిథ్యమిస్తావా?

## యోహాను 3వ పత్రిక సంక్షిప్త వివరణ

ప్రారంభం - 1

**1. సంపద అతిథ్యమిస్తుంది 2-8**

ఎ) సంపద ప్రకటించబడింది 2-4

బి) సంపద ప్రచరించబడింది 5-8

**2. గర్వం అతిథ్యాన్ని ఇవ్వనివ్వదు 9-10**

ఎ) గర్వం బయలుపరచబడింది 9

బి) గర్వం గద్దించబడింది 10


**3. స్తుతి అతిథాన్ని చూపిస్తుంది 11-12**

ఎ) స్తుతి లోపించింది 11

బి) స్తుతి నిరంతరం ఉంటుంది 12

ముగింపు 13-14

# యూదా పత్రిక – విశ్వాస భ్రష్టత్వం




**శీర్షిక** : యూదా వ్రాసిన పత్రిక

**రచయిత**: యూదా, యేసు సహోదరుడు

**రచన తేది:** క్రీ.శ. 70

**రచన స్థలం:** తెలియదు

**ఎవరికోసం వ్రాయడింది:** సర్వత్ర వున్న విశ్వాసులందరి కొరకు

**ముఖ్యవచనం:** (3వ) – "ప్రియులారా, మనకందరికి కలిగెడి రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగల వాడనై ప్రయత్నిపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయుచున్నాను"

**ముఖ్యపదం:** "భక్తిహీనత" (6 సార్లు)

**ఉద్దేశము:** వారి 'సామన్య రక్షణ' ను గురించి వ్రాయాలనుకున్నాడు గాని సంఘంలో జొరబడుచున్న అబద్ధ బోధకులను గురించి వ్రాయమని పరిశుద్ధాత్ముడు నడిపించెను. వారెలాంటివారో, వారి ఆఖరు గతి ఏమిటో స్పష్టంగా వివరించెను. నిజమైన విశ్వాసులను ఆదరణతో ప్రోత్సహిస్తూ యూదా వ్రాస్తున్నాడు.

**అంశం :** అబద్ధ బోధకులు, అబద్ధ బోధ

| 2వ పేతురు పత్రిక | యూదా పత్రిక |
|---|---|
| అబద్ధ బోధ, భోధకులను గురించి హెచ్చరిక | అబద్ధ బోధ, బోదకులను గురించి హెచ్చరిక |
| అబద్ధ బోధకులు వస్తారు | అబద్ధ బోధకులు వచ్చారు |
| అబద్ధ బోధకుల గతి అదోగతి | అబద్ధ బోధకుల గతి పాతాళం |

బయటినుండి మనలను ఓడించాలని, యేసుక్రీస్తు నందున్న మనస్సు నుండి దారి మళ్ళించేలా చేసే ప్రయత్నాలు స్పష్టంగా కనబడతాయి. అయితే లోపలి నుండి చెలరేగే దాడులు అంత తేలికగా తెలియబడవు. అవి ఎంతో మోసకరమైనవి, యుక్తిగలవి, ఏది ప్రభావితం గలిగి ఉంటాయో ఊహించడం కష్టం. సాతానుడు

బయటి దాడులకంటె లోపలి దాడులనే అధికంగా వాడేది. హింసలు సంఘాన్ని గుణంలోను, రాశి పరంగాను బలపరచి ఎదిగేలా జేస్తాయి. అయితే అబద్ధ బోధకులు బలహీనపరస్తారు, నీరు కారుస్తారు.

సాతాను పన్నాగములకు మనం ఏమి నిరోధకం కాదు. అందులో ఒకటి రక్షణ పొందటకు క్రియలను కూడా జోడించాలన్న ఒకటి. మీలో తీవ్రమైన బోధ ఏమిటంటే. దేవుడు ప్రేమగలవాడు గనుక అందిరిని పరలోకం తీసుకెల్తాడు. మరి కొందరి వాదం నేడు సాతానుడు ఎలాంటి నియంత్ర చూపలేడు మన మీద, లేదా రక్షణ పొందాక ఇక ఆ వ్యక్తి పాపం చేయలేడు. మరియ కొందరు అబద్ధ బోధకులు ఏమి బోధస్తారనే తమకున్న కృపావరాలే మెరుగైనవి. తగినంత విశ్వాస్యాన్ని కనబరిస్తే సభ్యత, సంపదలు కలుగుతుందని బోధిస్తారు. ఇలా గుంటాయి వారి బోధలు.

ఈ చిన్ని గ్రంథం ప్రారంభంలో యూదా తన పాఠకులకు కచ్చితంగా చెబుతున్న దేమిటంటే నిత్యజీవం నిశ్చయం. అనుదిన జీవితానికి కావలసిన వనరులు సమృద్ధిగా లభ్యమగుచున్నవి అని చెబుతూ విశ్వాస భ్రష్టత్వాన్ని గురించి సంబోధిస్తున్నాడు.

**1. విశ్వాసభ్రష్టత్వం విశ్లేషణ 3 -4** మనకు అప్పగింపబడిన బోధ నిమిత్తం మనం పోరాడువలెను. ఏలయనగా కొందరు రహస్యంగా జొరబడి యున్నారు, వారు అబద్ధ బోధకులు అని బీర్ట్ పెట్టుకొని ఉండరు. ఆహారంలో విషం లా, గ్యాస్ ట్యాంక్‌లో చిన్న లీకుగా ఉన్నారు.

**2. విశ్వాసభ్రష్టత్వం యొక్క వివరణ 5-16** యూదా అనేక పాత నిబంధన సంఘటనలను పేర్కొంటాడు ఆయన ఇశ్రాయేలీయులను గురించి మాట్లాడుతాడు 5వ - (సంఖ్యా 13-14), పతమైన దేవదూతలు (6-12, 1 పేతురు 2:4), సొదొమ, గొమొఱ్ఱా 7వ - ఆది 18-19 కయీను (11వ - ఆది 4 అధ్యా), బిలాము (11వ) - సంఖ్య 22-24), కొరహు 11వ - సంఖ్యా 16, ఎనోకు 14వ - ఆది 5:18-24). దేవుడు ఇలాంటి విశ్వాస ఘాతకులను తీర్పు తీరుస్తాడని హెచ్చరించాడు, వారు ఆధ్యాత్మకంగా గ్రుడ్డివారు గాని వారు ఆధ్యాత్మిక విషయాలను గురించి మాట్లాడతారు, అన్ని విషయాలపై తమ అసలైన వాదమని బోధిస్తారు.

ప్రకృతి నుండి కూడా సాదృశ్యములను వాడుతూ విశ్వాస భ్రష్టత్వాన్ని వివరిస్తున్నారు. వీరు నిర్జల మేఘంగా, కాయలురాలి వేళ్ళతో పెళ్లగింపబడిన చెట్లుగాను, మార్గం తప్పి తిరిగు చుక్కలుగాను ఉన్నారు, ఇందుకు భిన్నంగా మన రక్షణ శైలము మోసం, నిత్యం మనలను తాజాగా మార్చుటకు మేఘాలతో వస్తున్నాడు. జీవవృక్షం నిత్య ఫలాన్నిస్తుంది. ఆయన శాంతికరమైన జలముల యొద్దకు నడిపించుచు ఆయన తేజో వంతమైన వేకువ చుక్క.

**3. విశ్వాస భ్రష్టత్వానికి విరుగుడు 17-23** విశ్వాస భ్రష్టత్వం యుగాంతానికి హెచ్చరికలు. సత్యం మీద దృష్టిని నిలిపి ఎదుగుతూ ఉండాలని ప్రోత్సహిస్తున్నాడు. అబద్ధ బోధకు అదే శ్రేష్టమైన విరుగుడు. అబద్ధబోధలకు గురైన వారిని నీకు నీవు కాల్చుకోకుండా త్వరగా, జాగ్రత్తగా అగ్నిలోనుండి బయటికి లాగినట్లు కొందరిని రక్షించుడి అని యూదా వ్రాస్తున్నాడు.

**యూదా వ్రాసిన పత్రిక సంక్షప్త వివరణ:**

ప్రారంభం 1-2

**1. విశ్వాస భ్రష్టత్వం యొక్క ప్రకటన (హెచ్చరిక) 3-4**

ఎ) వారి మోసము 3

బి) వారి అపాయము 4

**2. విశ్వాస భ్రష్టత్వం యొక్క వర్ణన (5-16**

ఎ) వారి అంతం 5-7

బి) వారి నాశనము 8-10

సి) వారి వర్ణన 11-16

**3. విశ్వాస భ్రష్టత్వం యొక్క విరుగుడు (విశ్వాసి విధులు) 17-22**

ఎ) మీ భద్రత 17-19

బి) మీ భక్తి 20-21

సి) మీ విడుదల 22-23

ముగింపు 24-25

# ప్రకటన గ్రంథము : ప్రవచనము




**శీర్షిక :** "యేసుక్రీస్తు గూర్చిన ప్రత్యక్షత"

**రచయిత :** యోహాను

**రచన తేది** : క్రీ.శ. 96

**రచన స్థలం :** పత్మాస్ ద్వీపము

**ఎవరికోసం వ్రాశాడు :** చిన్నాసియాలో వున్న ఏడు సంఘాలకు మరియు విశ్వాసులందరికి

**ముఖ్య వచనం –** "కాగా నీవు చదివిన వాటిని, ఉన్న వాటిని, వీటివెంట కలుగబోవు వాటి సంగతియు వ్రాయుము" (ప్రకటన 1:19).

**ముఖ్య వదాలు** "నేనుచూసితిని" (49 సార్లు); దేవదూతలు (70సార్లు), ఏడు (50సార్లు) ; గొఱ్ఱెపిల్ల (29సార్లు),

నీ ఇంటిలో అతిథి గృహము ఉందా? ఒకవేళ ఉంటే ఆ ఇంటిని "హాస్పటల్" గా మార్చావా? హాస్పటల్ అనే లాటిన్ పదానికి అర్థం "అతిథి గృహము" నీవు ఇతరులకు ఆతిధ్యమిచ్చిన ప్రతిసారి, సాంకేతికంగా, ఆ వ్యక్తికి నీవు హాస్పటల్ సౌఖర్యాన్ని అందించావని అర్థం. నేడు హాస్పటల్స్ అంటే వైద్య శాలలుగా పిలువబడుచున్నది. మనమందరం హాస్పటల్స్గా ఉండాల్సివుంది. ఇప్పుడు రెస్టారెంట్స్, హోటల్స్, గెస్ట్ హౌసెస్ ప్రజలకు ఆతిధ్యమిస్తున్నాయి.

| సువార్తలు | అపోస్తలుల కార్యాలు మరియు పత్రికలు | ప్రకటన గ్రంథం |
|---|---|---|
| గతం | ప్రస్తుతం | భవిష్యత్ |
| ప్రవక్తగా క్రీస్తు | యాజకునిగా క్రీస్తు | రాజుగా క్రీస్తు |
| నేపథ్యం – ఇశ్రాయేలు | నేపథ్యం – సంఘం | నేపథ్యం – విశ్వాసం |
| క్రైస్తవ్యం స్థాపకుడు | క్రైస్తవ్యం మూల సూత్రాలు | క్రైస్తవ్యం నేరవేర్పు |
| పరిచయం | అన్వయం | గ్రహింపు |

**అంశం :** భవిష్యత్ మహాశ్రమలను మరియు అందుకు సంబంధించిన సంఘటనలను బయలుపరచుట

| **ఆదికాండం** | **ప్రకటన గ్రంథం** |
|---|---|
| భూమ్యాకాశములను సృజించెను | నూతన ఆకాశము నూతన భూమి |
| పరలోకం చేజారింది | దేవునిపరదేసు తిరిగి పొందాం |
| దు:ఖం, బాధ ప్రవేశం | దు:ఖ, బాధ ఎన్నటికి ఉండదు |
| మొదటి ఆదాము, అతని భార్య | ఆఖరు ఆదాము, అతని వధువు (సంఘం) |

**1. క్రీస్తు అనే వ్యక్తి (గతం) 1:3-20 –** పత్మాసు ద్వీపంలో యోహాను చెరపట్టపడెను. వయోవృద్ధుడు, యేసు సిలువ వేయబడి అప్పటికీ 60 ఏండ్లు దాటాయి. ఈ విషయములను బయలుపరుటకు దేవదూత దిగివచ్చెను.

**2. క్రీస్తును కలిగి ఉండుట (ప్రస్తుతం) 2-3 –** యోహాను సుపరిచితమైన ఆసియాలో వున్న ఏడు సంఘాలకు సందేశాన్ని దేవుడు బయలుపరచెను. వారు పొందబోయే క్రమం చొప్పున అవి పొందుపరచబడెను. చిన్నాసియాలో వున్న సంఘాలలో క్రమం చొప్పున అవి చదివి వినిపించబడేవి. ఎఫెసీ (యోహాను స్వంత పట్టణం). స్మర్ణ, పెర్గమస్, తుయితైర, సార్దీస్, ఫిలడెల్ఫియా, లవొదెకియా, కేవలం స్మర్ణ ఫిలిదెల్ఫియాలు మాత్రమే ఎలాంటి నిందను పొందలేదు. అన్ని సంఘాలు ప్రభువునుండి మెప్పు పొందాయి ఒక్క లవొదెకియా సంఘం తప్ప.

**3. క్రీస్తు కార్యక్రమం (భవిష్యత్) 4-22 –** ప్రకటన గ్రంథంలో చాలా భాగం రాబోయే మహాశ్రమలను గురించే ఉంటుంది. పరలోక దృష్టిలో మొదటిగా మహాశ్రమలను చూడడం జరుగుతుంది (తీర్పు) 4-11 అధ్యాయాలు. భూలోక దృష్టిలో (యుద్ధాలు) మళ్ళీ ఆరంభం నుండి అంతం వరకు చూడబడుతుంది 12-19 అధ్యాయాలు.

మొదట, భూమీమీదికి 7ముద్ర తీర్పులు పంపబడును. క్రీస్తు విరోధి భూమి మీద సమాదానం తీసుకొని వచ్చుటతో ఆరంబమౌతుంది. అయితే ఈ సమాధానం

కొద్ది కాలం పాటే ఉండి, తరువాతయుద్ధాలు, కరువులు, మరణాలు సంభవించి ప్రపంచ జనాభాలో పావు వంతు చనిపోతారు. ప్రకృతిలో గొప్ప మార్పులు సంభవిస్తాయి. ఈ సమయంలో అనేక మంది హతసాక్ష్యులౌతారు. దేవుడు ఒక ప్రత్యేకమైన జనాంగాన్ని 12 గోత్రాలనుండి 12000 చొప్పున 1,22,000 మందిని ప్రత్యేక సాక్షులుగా, సువార్తికులుగా ఏర్పాటు చేస్తాడు. వారు మహాశ్రమల ప్రారంభంలో విశ్వాసులుగా మారిన వారు. ఎందుకంటే మహాశ్రమల ముందే విశ్వాసులు ఎత్తబడతారు.

తరువాత 7 బూర తీర్పులు భూమిపై నున్న చెట్లు చేమలు, సముద్రాన్ని, నీటిని, సూర్యుని, చంద్రుని ప్రభావితం చేస్తాయి. రక్షణ నిమిత్తం దేవునివైపు మరలిన వారిని హింసించుటకు అపవిత్రాత్మలు బయలుదేరును. మహాశ్రమల మధ్యకాలంలో, దేవుడు ఇద్దరు ప్రత్యేక సాక్ష్యులను లేపును, వారు అనేక అద్భుతాలు చేస్తారు, వారిని ఎవరో చంపలేరు. దేవుడు తన సాక్ష్యులను మనుష్యుల నిమిత్తం కలిగి ఉంటాడు.

దేవుని వ్యతిరేకించి, లోకాన్ని ఏలుటకు సాతాను ఎల్లప్పుడు నకిలీ త్రిత్వాన్ని కలిగి ఉంటాడు. సాతాను దేవునికి, ఆయన బలానికి నకిలీ, క్రీస్తు విరోధి, క్రీస్తుకు నకిలీ. సాతాను సమాధానాన్ని తీసుకొని వచ్చినట్లే వచ్చి, తననే ఆరాధించాలని కోరుకుంటాడు. తరువాత సాతాను తన శక్తిని ఉపయోగించి నకిలీ తన మరణ పునరుత్థానాలను కల్పించి, విశ్వాసులను చంపిస్తాడు. క్రీస్తు విరోధి సహాయకుడైన అబద్ధ ప్రవక్త క్రీస్తును విడిచిపెట్టిన సంఘానికి అధిపతియై అది నాశమగునట్లు నడిపిస్తాడు. క్రీస్తు విరోధిని దేవునిగా అంగీకరించి 666 ముద్ర గుర్తుని వేయించుకోని వారినందరిని అతడు చంపివేయును.

యేసును తిరస్కరించినందుకు మానవుని మీద ఏడు పాత్రల తీర్పులతో దేవుని తీర్పు పూర్తియగును. తరువాత ఆర్మీగిద్దోను యుద్ధం – యేసు పరలోక సైన్యముతో దిగివచ్చి తక్షణమే భూ అధికారులదరిని హతం చేయును. ఈ మహాశ్రమల తరువాత వెయ్యేండ్ల పాలన అరంభమగును (ప్రకటన 20). ప్రవచించిన ప్రకారం యేసు దావీదు సింహాసనాన్ని అధిరోహించి సర్వకాన్ని ఏలుతాడు, ఏదేను తోట స్థితిని తీసికొనివస్తాడు. ఆ కాలంలో సాతాను అతని అనుచరులు అగాధంలో బంధింపబడతారు. వెయ్యేండ్ల పాటు అనంతరం సాతాను విడుదల చేయబడినప్పుడు

మళ్లీ తిరిగుబాటు చేస్తాడు, అప్పుడు, సాతాను అతని అనుచరులతో పాటు దేవుని ఉచితరక్షణ వరాన్ని తృణీకరించిన వారందరు నిత్య నరకం పాలౌదురు. అప్పుడు దేవుడు నూతన ఆకాశాన్ని, నూతన భూమిని సృష్టించును (ప్రకటన 21-22). మనం ఆయతోపాటు నిత్యం నివాసం చేస్తాం. నీవు సిద్ధంగా ఉన్నావా? సిద్ధంగా ఉన్నావనే నేను ఆశిస్తున్నాను.

**ప్రకటన గ్రంథం సంక్షిప్త వివరణ:**

ప్రారంభం 1:1-3

**1. క్రీస్తు వ్యక్తిగతం - (గతం) - 1**

ఎ) దర్శనం యొక్క పరిస్థితులు 1:4-11

బి) దర్శనం యొక్క అంశం 1:12:16

సి) దర్శనం యొక్క పర్యవసానాలు 1:17-20

**2. క్రీస్తు ను కలిగి ఉండుట (ప్రస్తుతం) 2-3**

ఎ) ఎఫెసీ సంఘానికి పత్రిక 2:1-7

బి) స్ముర్న సంఘానికి పత్రిక 2:8-11

సి) పెర్గమ సంఘానికి పత్రిక 2:12-17

డి) తరుతైర సంఘానికి పత్రిక 2:18-19

ఈ) సార్దీసు సంఘానికి పత్రిక 3:1-6

యఫ్) ఫిలదెల్ఫియా సంఘానికి పత్రిక 3:7-13

జి) లవొదోకియా సంఘానికి పత్రిక 3:14-22

**3. క్రీస్తు కార్యక్రమం - భవిష్యత్ 4-22**

ఎ) మహాశ్రమలు 4-19

1) తీర్పుగా (పరలోకం) 4-11

ఎ) పరలోక దృశ్యం 4-5

బి) తీర్పు ముద్రలు 1,44,000 6-7

సి) బూర తీర్పులు, ఇద్దరు సాక్షులు 8-11

2) యుద్ధాలుగా (భూమిమీద) 12-19

ఎ) వ్యక్తిగత కక్షలు 12-14

బి) పాత తీర్పులు 15-16

సి) బబులోను పతనం 17-18

డి) అర్మీగిద్దోను

బి) వెయ్యేండ్ల పాలన 20

1) క్రీస్తు ఏలుబడి 20:1-10

2) క్రీస్తు పాలన 20:11-15


సి) నిత్యత్వము 21-22

1) నూతన ఆకాశం, భూమి 21:1

2) నూతన యెరూషలేము 21:2-22:5

ఆఖరు సందేశము 22:6-21

# 25. సంఘం యుగం




**ముఖ్య సంఘటనలు :** సంఘాన్ని నాశనం చేయాలని ఎంతో ప్రయత్నించినప్పటికీ సంఘం ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది.

**ముఖ్యప్రజలు :** పేర్కొననంత మంది

**బైబిల్ గ్రంథాలు :** ఒక్కటి లేదు

**బైబిల్ వచనం :** 16 18–19 "మరియు నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను."

**కాలం :** పునరుత్థానం నుండి నేటి వరకు

**ఈ సమయానికి ప్రపంచ సంఘటనల :** గత 2000 సంవత్సరాల చరిత్ర అంత

**భౌగోళక స్థలం :** ప్రపంచవ్యాప్తంగా.

బైబిల్ సంక్షిప్త వివరణలో మన ప్రస్తుత కాలాన్ని సంఘ యుగంగా పిలుస్తాం. ఈ యుగం ధర్మశాస్త్రానికి ముగింపు పలుకుతూ, యేసు పునరుత్థానం పెంతుకొస్తునాడు పరిశుద్ధాత్మరాకతో ఆరంభమైంది (అ.కా. 2 అధ్యా), ఎత్తబడుటతో ముగియును (1థెస్స 4:13–18). ఈ కాలం దానియేలు వారంతో 69,70 లతో పోల్చబడుతుంది (దాని 9:24–27; రోమా 11 అధ్యా). ఆయన వాగ్ధానం చేసినట్లుగా యేసు "తన సంఘాన్ని" కడుతున్న సమయం ఇది (మత్త 16:18). ఈ ప్రక్రియ గత 2000 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది.

**సార్వత్రిక సంఘం :** గ్రీకు భాషలో సంఘనికి వాడబడిన పదం ఎక్లేషియా అనగా "పిలువబడిన గుంపు", స్థానిక సభను సంఘం అంటారు. నూతన నిబంధనలో సంఘమనగా పునరుత్థానం నుండి ఎత్తుబడుట వరకు ఎవరైతె యేసును రక్షకునిగా అంగీకరించారో వారి గుంపు. ఈ అర్థంతో సంఘం అనే పదాన్ని వాడినప్పుడు, రక్షకునిగా యేసు నందు విశ్వసించిన వారి సముహం అనే అర్థం ఇస్తుంది (యోహాను

1:12, అ.కా 9:31) . క్రీస్తు శిరస్సుగా ఉన్న ఆయన శరీరమే సంఘం (ఎఫెసీ 1:22-23; 1 కొరింథీ 12:13-14). మరో పదం క్రీస్తు వధువు (ఎఫెసీ 5:25-26; ప్రకటన 21:9, యోహా 3:29). మన కోసం మన నిమిత్తం ఆయనకున్న సమర్పణ ప్రేమనుబట్టి ఆ విధంగా సంఘం వర్ణించబడింది.

ఈ పదం పరలోకంలో యేసుతో వున్న నిత్యప్రేమ సంబంధాన్ని వివరిస్తుంది. ఈ కాలంలో విశ్వాసులందరు, వయో భేదం, లింగ భేదం, జాతి భేదం మరియు సాంస్కృతిపరమైన భేదంలేకుండా యేసులో ఏకత్వంపొంది ఆయనలో అందరం సమానం అనే అర్థాన్నిస్తుంది (గలతీ 3-28; అ.కా. 15:14-18). అందులోకి ప్రవేశం - యేసుక్రీస్తునందు విశ్వాసముంచడం ద్వారా. రక్షణ పొందిన వారు మాత్రమే పరలోకానికి వెళ్తారు, మరే ఇతర మార్గం లేదు (యోహాను14:6; అ.కా. 4:5-12 ) ఈ యుగాన్ని కృపయుగం అని పిలుస్తారు. ఎందుకనగా యేసు ధర్మాశాస్త్రాన్ని నెరవేర్చుటకు వచ్చెను (మత్త 5:17), దాని స్థానంలో కృపను అనుగ్రహించెను (యోహాను 1:17 ఎఫెసీ 2:8-10). మనం ఇప్పుడు ధర్మశాస్త్రం క్రింద లేము కృప క్రింద ఉన్నాం. ఈ కాలంలో పరిశుద్ధాత్మనితో దేవుడు ప్రతి విశ్వాసిలో శాశ్వతంగా నివాసం చేస్తాడు (యోహాను 14:6) పాత నిబంధనలో, అవసరాన్ని బట్టి తాత్కాలికంగా పరిశుద్ధాత్ముడు వచ్చేవాడు (1 సమూ 16:14). సంఘయుగంలో యేసునందు విశ్వాసముంచిన యూదులు కూడా క్రీస్తు శరీరంలో భాగమే (గలతీ 3:28). మూడు వర్గాల ప్రజలున్నారు : సంఘ యుగపు విశ్వాసులు, అన్యులు, యూదులు.

ఇశ్రాయేలు జాతి సంఘానికి భిన్నంగా ఉంది. దేవుని, ఎంపిక జనమైన ఇశ్రాయేలు స్థానాన్ని సంఘం ఆక్రమించలేదు (1 కొరింథీ 10:32). ఇశ్రాయేలు జాతి పట్ల దేవుని వాగ్దానం ఇంకను నెరవేరలేదు గాని ఒక రోజున తప్పక నెరవేరును (యెహె. 34:37,45, యిర్మీయా 30:33, మత్తయి 19:28, ప్రక. 19).

సంఘంలో మనతో యేసుకు గల సంబంధాన్ని బైబిలలో వివిధ రకాలుగా వివరించబడింది : 1. గొప్ప కాపరి (యోహాను 10); 2. ద్రాక్షావల్లి మరియు తీగె (యోహాను 15), 3. మూలరాయి, ఇతర రాళ్ళు(1 కొరింథీ 3:9, ఎఫెసీ 2:19-22, 1 పేతురు 2:5); 4. ప్రధాన యాజకులు మరియు యాజకుల రాజ్యం (హెబ్రీ 5:1-10, 6:13-8:6, 1పేతురు 2:5-9, ప్రకటన 1:6); 5. శిరస్సు మరియు

అనేక అవయవాలుగల శరీరము (1 కొరింథీ 12:12-13, 27, ఎఫెసీ 4:4); (6) చివరి ఆదాము నూతన సృష్టి (1 కొరింథీ 15:22, 45, 2 కొరింథీ 5:17); (7) పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె (యోహాను 3:29; 2 కొరింథీ 11:2; ఎఫెసీ 5:25-33; ప్రకటన 19:78 ).

**స్థానిక సంఘం** అయినా బైబిల్ స్థానిక సంఘం సార్వత్రిక సంఘం గురించి చెప్పదు.స్థానిక సంఘాలు సార్వత్రిక సంఘంలో భాగాలే. సంఘంలో అవసరానికి మించిన శాఖలు, మతాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత అవసరాల నిమిత్తం వివిధ రకాలైన స్థానిక సంఘాల అవశ్యకత ఎంతో ఉంది ఎందుకనగా వ్యక్తిలో అవసరాలను బట్టి వారి వారి నేపథ్యాలను, ప్రాంతీయ తత్త్వాలను బట్టి స్థానిక సంఘాలలో వైవిధ్యం అవసరం ఉంది.

స్థానిక సంఘం అంటె ఏమిటి? ప్రాథమికంగా విశ్వాసుల గుంపు, రెండవదిగా శాఖ లేదా మందిరము. సంఘం పాపుల కోసం ఆసుపత్రి అంతేగాని పరిశుద్ధుల ప్రదర్శనశాల కాదు అని ఒకతను చక్కగా వర్ణించాడు.

ఎన్నిక చేయబడిన కొంత మందిని రక్షించే ఓడ కాదు సంఘం, లేదా పరలోక దరిని చేర్చే మరో పడవ కాదు సంఘం నిత్యత్వపు భీమా కంపెనీ కాదు. లేదా కొంత మందిని కలుపుకొని కొంత మందిని వేరుచేసే సామాజిక వ్యవస్థ కాదు. సంఘం నశించుచున్న ఆత్మలను రక్షించే పడవ. ప్రేమ సేవా తాత్పరతను పరస్పరం అందించుకునే కుటుంబం. సంఘం భూమిమీద క్రీస్తు శరీరానికి ప్రతినిధి, ఆయన చిత్తంతో నియంత్రించబడుతూ, ఆయన ఆత్మను ప్రతిభింబించేది. స్థానిక సంఘంయొక్క ఉద్దేశం రెండు విధాలుగా ఉంటుంది- నశించుచున్న వారి యొద్దకు వెళ్ళి రక్షింపబడాలని మనవి చేయడం; దేవుని రక్షణ పంచుకోవడం, ఒక బిక్షగాడు మరో బిక్షగాడితో రొట్టె ఎక్కడ దొరుకుతుందో చెప్పడం. ఈ కాలంలో క్రైస్తవులు స్థానికంగా ఒక చోట కూడుకోవడాన్నే 'సంఘాలు' అంటారు – ఆరాధించుటకు, బోధించుటకు, సహవాసం కోసం, పరస్పర సహకారం మరియు సువార్త కోసం (అ.పొ. 2:42; గలతీ 6:2; మత్తయి 28:18-20). సభ్యుల అవసరాలను తీర్చేందుకు సంఘం ఉంది. శరీరంలోని అవయవములవలె ఒకరినొకరు సహకరించుకుంటారు. ఆరోగ్యంగా తమ తమ ధర్మాలను నిర్వర్తించాలి. బోధించుటలో (దేవుడు మానవునితో ముచ్చటించుట), ఆరాధించుటలో (మానవుడు దేవునితో ముచ్చటించుట) మరియు

సహవాసంలో (తోటి మనుష్యులతో ముచ్చటించుట) సమతుల్యత ఉండాలి. సంఘంలో ఈ మూడు ఉండాలి. దేవుని మాటలను బోధించాలి, నేర్చుకోవాలి (దేవుని నుండి వినుట) ఇది మొదటి జరగాలి (అ.కా. 2:42)


మానవ శరీర నిర్మాణ సాదృశ్యాన్ని అనుసరించి, రక్షింపబడినప్పుడు, సంఘంలో వున్న ప్రతి వ్యక్తికి వరం లేదా వరాలు ఇవ్వబడినవి, ఈ వరాలు మరొకరి ప్రయోజనం కోసం వాడాలి (1కొరింథీ 12). ఈ వరాలు ఒకరి కోసం ఒకరు వాడాలి (1కొరింథీ 12,14) ప్రోత్సహించాలి, సహాయపడాలి యేసులో ఒకరి నొకరు కట్టుటకు సంఘం పనిచేయాల్సిన విధం ఇది.

సంఘనికి శక్తినిచ్చేవాడు పరిశుద్ధాత్మడు. యేసు పరలోకానికి ఆరోహణమైన తరువాత పంపబడినవాడు పరిశుద్ధాత్మడు. సంఘ పరిపాలన కోసం అవసరమైన జ్ఞానాన్ని, మార్గదర్శనాన్ని దేవుని కోసం పనిచేయుటకు కావలసిన కృపను పరిశుద్ధాత్మడు అనుగ్రహిస్తాడు. సంఘ పరిపాలన గురించి స్పష్టంగా పేర్కోనక పోయినప్పటికీ ఆధ్యాత్మిక నాయకులు (సంఘపెద్ద లేదా కాపరి లేదా బిషప్) మరియు సహాయకులు (పరిచారకులు) ఉండి సంఘ పరిపాలనను చూసుకుంటారు. మంది ( అనేక సంఘాల మీద బిషప్ ఉన్నప్పటికి స్థానిక సంఘ నాయకుల ఆధిపత్యానికి కూడ విలువ వుంది. అనేక రకాలైన పరిపాలన వ్యవస్థలు సంఘ చరిత్రలో ఉన్నాయి. సంఘం యొక్క ఆధ్యాత్మిక శారీరక అవసరాలను తీర్చుగల్గేదే అసలైన పరిపాలన వ్యవస్థ. ఆయన శరీరమైన సంఘంలో యేసు ఎంతో క్రీయాశీలకంగా పనిచేస్తున్నాడు. సంఘానికి శిరస్సైయున్న ఆయనే సంఘాన్ని నిర్దేశిస్తున్నాడు (ఎఫెసీ 1:22-23; 1కొరింథీ 12:13-14). స్థానిక సంఘాలలో ఒకరినొకరు పరిచర్య చేసుకొనుటకు విశ్వాసులమీద కృపావరాలను అనుగ్రహిస్తాడు (1కొరింథీ 12:4-11; రోమా 12:3-8; ఎఫేసీ 4:8-11) . అదనంగా ఆయన మన గురించి తండ్రితో విజ్ఞాపన చేస్తాడు (యోహాను 17:1-26; హెబ్రీ 7:25; రోమా 8:34). ఆయన మన ఉత్తరవాది అనగా మన తరుపున వాదించే అడ్వకేట్. మన పాపాల నిమిత్తం రుసుము చెల్లించబడిందని వాదిస్తాడు (1యోహాను 2:1-2; హెబ్రీ 9:24; ప్రకటన 12:10). అయన మనకోసం పరలోకంలో నివాసాలను నిర్మిస్తున్నాడు (యోహాను 14:1-3)


పెండ్లి కుమారునివలె పెండ్లికుమార్తె కోసం ఎదురు చూస్తున్నాడు. తన వధువును స్వకరించుటకు మధ్యాకాశానికి దిగివచ్చే రోజు కోసం ఆయన ఎదురు చూస్తున్నాడు (1థెస్స 4:13-18). ఆ సమయంలో ప్రతి శత్రువు ఓడించబడతాడు (కీర్త 2:2-8; యెష 63:1-6; హెబ్రీ 10:13). అప్పుడు సంఘం యుగం (కృపాకాలం) అంతమగును. దేవుని ప్రజలు లోకంలోనుండి ఎత్తబడతారు. వారు ప్రభువుతో నుండుటకు మధ్యాకాశంలోకి కొనిపోబడతారు (1థెస్స 1:13-18; 1కొరింథీ 15:51-57;2థెస్సె 2:1; ప్రకటన 3:10). అప్పటి వరకు ఆయనపట్ల మనకున్న ప్రేమ మరియు సేవ విషయములో నమ్మకంగా ఉండాలని దేవుడు మనలను కోరుతున్నాడు ( 1కొరింథీ 15:58).


ఆరంభ, మధ్య యుగపు సంఘకాలములు
EARLY & MEDIEVAL CHURCH TIMELINE
PERSECUTION...
హింసలు
CHURCH COUNCILS...
సంఘం సలహామండలుల సమావేశాలు
రోమ్ పతనం
CRUSADES
పవిత్ర యుద్ధాలు

## సంస్కరణోద్యమ మరియు ఆధునిక సంఘకాలములు



# 26. ఎత్తబడుట




**ముఖ్య సంఘటనలు :** విశ్వాసులందరు యేసుతో ఉండుటకు మధ్యాకాశానికి ఎత్తబడతారు.

**ముఖ్య ప్రజలు :** విశ్వాసులు

**బైబిలు వచనాలు :** 1 థెస్స 4:16–18 "ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును, క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి."

**కాలము :** భవిష్యత్‌లో తెలియదు

**ఈ సమయంలో లోకంలో జరిగే సంఘటనలు:** తెలియదు

**భౌగోళిక స్థలం:** ప్రపంచ వ్యాప్తంగా

దేవుని ప్రవచన కార్యక్రమంలో తరువాత సంఘటన ఎత్తబడుట – బూరధ్వని వినబడగానే యేసు ఆకాశంలో కనబడతాడు. యేసును అంగీకరిచిన వారు, సిలువ సమయం నుండి నేటి వరకు, పరలోకానికి కొనిపోడతారు. ఒకవేళ చనిపోతే వారి శరీరాలు పునరుత్థానం చెంది, చనిపోగానే వెడలిపోయిన ఆత్మలతో కలుపబడుతారు (1 థెస్స. 4:13–18). ప్రస్తుత సంఘ యుగము, దానియేలు 9వ అధ్యాయంలోని 69–79వ వారానికి పోలిక, యేసు తన వారిని పరలోకానికి తీసుకొని పోవుటకు వచ్చుటతో అది అంతమగును. ఈ సంఘటననే "ఎత్తబడుట" అంటారు. ఈ సంఘటన యేసు శరీరమైన సంఘంలో వున్నవారికి సంబంధించినది– యూదులు, అన్యులు అందరు కలిసి ఏర్పడిన విశ్వాసులు గుంపు. యేసు కాలం నుండి ఎత్తబడే వరకు సంఘం యుగం (యోహాను 14:1–3; అపొ.కా 19:11; 1

థెస్స 4:13-18; 1 కొరింథీ 15:54).

**ఎత్తబడుట మహాశ్రమల ముందు జరుగును**, మధ్యలో కాదు, తరువాత కాదు. క్రైస్తవులు మహాశ్రమల నుండి వెళ్లరు ఎందుకంటే అది తీర్పు కాలం, విశ్వాసులు దేవుని తీర్పుకు గురికారు (రోమా 8:1; ప్రకటన 3:10; 1 థెస్స 5:9). దేవుడు సొదొమ గొమొఱ్ఱాలో లోతును తీర్పు నుండి కాపాడెను. ఎరికో నాశనం నుండి రాహాబును కాపాడెను. ఐగుప్తులో యూదులను నాలుగవ తెగులు నుండి 10వ తెగులు వరకు కాపాడెను. మనం రాబోయే ఉగ్రత నుండియూ కాపాడబడతాము (1 థెస్స 1:10).

అలాగే ఎత్తబడుట - తప్పక జరిగే సంఘటన అని బైబిలు చెబుతుంది. ఎత్తబడుట ముందు జరగాల్సిన విషయాలేవి లేవు. భవిష్యత్‌లో జరిగే మరుసటి సంఘటన ఇదే (2 పేతురు 3:1; యాకోబు 5:8; ఫిలి 3:20). 'ఎత్తబడుట' "శుభప్రదమైన నిరీక్షణ" అనికూడా పిలువబడుతుంది (తీతు 2:13). మహాశ్రమలో కొంత భాగంలో ప్రవేశించిన ఇది సత్యం కాదు. అదనంగా, మహాశ్రమల ఆరంభంలో, క్రీస్తు విరోధి తన కార్యకలాపాలను కొనసాగించుటకు మొదలు పెట్టక ముందు పరిశుద్ధాత్మ వెడలిపోతాడు (2 థెస్స 2:3, 5:9). పరిశుద్ధాత్ముడు దేవుని ప్రజలలో నివాసం చేస్తాడు. విశ్వాసులు వెడలి పోయాక పరిశుద్దాత్ముడు కూడా ఉండడు. ఆఖరుగా, మహాశ్రమల కాలంలో సంఘం గురించి పేర్కొనబడలేదు.

ప్రకటన గ్రంథం 1:3లో సంఘం గురించి 17 సార్లు పేర్కొనబడింది గాని 4-18 అధ్యాయాలో మహశ్రమల గురించిన ప్రస్తావన ఉంది గాని ఒక్క సారికూడ సంఘం గురించి పేర్కొనబడ లేదు. ఎప్పుడు ఎత్తబడతాము అనే ప్రశ్నను అడుగుతూ ఉంటాం. అయితే దురదృష్టకరం ఏమంటే ఆ సమయం ఎవ్వరికి తెలియదు. అయితే అనేక సూచనలు ఇవ్వబడినవి. ఆయన మొదటి వాకడ గురించి వందలాది ప్రవచాలు ఇవ్వబడినవి. ఆయన మొదటి రాక సూచనలను గుర్తించనందుకు ఇశ్రాయేలు పాలకులను గద్దించెను (సిమియోను, అన్నాలు తెలుసుకున్నారు - లూకా 2). రెండవ రాకడకు సంబంధించి కూడా అనేక ప్రవచనాలు నమోదు చేయబడినవి. యేసు మొదటి సారి ఎప్పుడు వచ్చాడో తన ప్రజలకు తెలియాలని దేవుడు కోరెను. ఆయన ఎప్పుడు తిరిగి వస్తున్నాడో కూడా తెలుసుకోవాలని కోరుతున్నాడు (మత్త 16:3).

యేసు కచ్చితంగా ఏ రోజున వస్తున్నాడో తెలియదు (1 థెస్స 5:1–3; దాని 12:4). కాబట్టి మీరు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి (మత్త 24:42–44). ఆ దినము, ఘడియను గురించి మనకు తెలియకపోవచ్చు (అ.కా. 1:7; మత్త. 24:36) గాని ఆయన రాకడకు సూచనలు మీకు తెలియచేయబడినవి. ఎత్తబడుటకు ముందే ఎలాంటి సంఘటనల ముందస్తు హెచ్చరికలు లేవు. ఎత్తబడిన తరువాత మహా శ్రమల ఆరంభంలో భూమిమీద వున్న స్థితిగతలను మనం గమనించినట్లయితే యిట్టి వాటిని నేటి పరిస్థితులలో పోల్చిచూస్తే, సమయం ఆసన్నమైందని తెలుకోగలం.

మహా శ్రమలు దగ్గరపడుతున్నప్పుడు ఏమీ జరుగునో తెలుపుటకు యేసు అనేక సూచనలను తెలిపాడు వాటిని ప్రసవ వేదనగా వర్ణించాడు (మత్త 24:8). మెల్లగా ఆరంభమై తీవ్రముగా ప్రసవంతో ఆగి పొతాయి. ప్రవవం ఆయన రాకడ, అది మహాశ్రమలకు ముగింపు. ఓలీవ కొండ ప్రసంగాలు ఈ ప్రవచనాలను యేసు పలికెను (మత్త 24:25). మోసాలు, యుద్ధాలు, కరువులు, అంటువ్యాధులు, భూకంపాలు, విశ్వాసుల హత:సాక్ష్యులు, అబద్ధ ప్రవక్తలు, ఆధర్మం, ప్రేమ చల్లారిపోవడం, ప్రపంచ సౌవార్తీకరణ. మహాశ్రమల 7 ముఖ్య పాపాలను గమనిస్తే మనం ఎంత సమీపముగా ఉన్నామో తెలుస్తుంది (ప్రకటన 9:20–21). దేవునిపట్ల వ్యతిరేకత, దయ్యాల ఆరాధన, విగ్రహారాదన, హత్య, చిల్లంగితనం (మాదక ద్రవ్యాలు మోసం) లైంగిక అనైతికత, దొంగతనం.

యుగాంతపు సూచనను గురించి పౌలు కూడా పేర్కొన్నాడు (2తిమోతి 3:1–7) "అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలయనగా మనుష్యులు స్వార్ధప్రియులు, ధనాపేక్షులు బింకములాడువారు, అహంకారులు దూషకులుతలిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు అనురాగరహితులు అతిద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జనద్వేషులు ద్రోహులు మూర్ఖులు గర్వాంధులు దేవుని కంటే సుఖానుభవమునే ఎక్కువగా ప్రేమించువారు. పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు.... పాపభరితులై నానా వివిధములైన దురాశలవలన నడిపింపబడి, ఎల్లప్పుడును నేర్చుకొనుచున్నను సత్య విషయమైన అనుభవజ్ఞానము ఎప్పుడును పొందలేని అవివేక స్త్రీయొక్క ఇండ్లలో బచ్చి, వారిని చెరపట్టుకొని పోవువారు వీరిలో జేరినవారు"

ఆయన తిరిగివచ్చినప్పుడు, చివరి దినాలను యేసు "నోవహు దినములవలె" యుండునని చెప్పెను (లూకా 17:26-30; ఆది 6:1-9). రోబోయే తీర్పును మరచి ప్రజలో పాపంలో యథాతదంగా జీవిస్తూ ఉంటారు. లైంగిక పరమైన విచ్చల విడితనంతో వారి ఆలోచనలు కేవలం చెడ్డవి, రాబోయే తీర్పువలన కలిగే పర్యవసానాలను అంగీకరించరు. యేసు రెండవ రాకడ వస్తుందని చెబుతారేగాని రాదని ప్రజలు ఎగతాళి చేస్తారని పేతురు సూచన ప్రాయంగా తెలియచేసాడు (1పేతురు 3:3-7). దేవుడు సృష్టికర్త కాదని ఎగతాళి చేస్తారు. మనవుని పతనాన్ని, నోవహు జలప్రళయాన్ని, యేసు జీవితాన్ని, ఆయన రెండవరాకడను ఒప్పుకోరు.

యేసు రెండవరాకడను గురించి దేవుడు కచ్చితంగా ప్రకటించి ఉంటే, చివరి నిముషం వరకు ఆగి తరువాత సదురుకునేవారు. ప్రజలను తికమకపెడుతూ, నకిలీ రాకడను సృష్టించుటలో సాతాను నిమగ్నుడై యుండేవాడు. అందుకే దేవుడు ఆయన రెండవ రాకడను రహస్యంగా ఉంచాడు గాని అది ఎప్పుడైన జరుగవచ్చుననే విషయాన్ని తేటగా తెలియపరచెను. కాబట్టి ఆయన వచ్చెవరకు మనమేమి చేయాలి? ఈ రోజే ఆయన రావొచ్చునన్నట్టుగా జీవించాలి.

**ఎత్తబడె విధానం :** ఆ కాలంలో ఇశ్రాయేలు వారి సాంప్రదాయం ప్రకారం పెండ్లి కుమారుడు వచ్చు రీతిగా ఆయన రాబోవుచున్నాడు. యేసు కాలంలో జీవించిన ప్రజలకు ఎత్తబడుట అంటే ఏమిటో తెలుసు. పెండ్లికుమారుడు పెండ్లి కుమార్తె ఇంటికి ఊరేగింపుగా రావడం ఆనవాయితీ. వాగ్ధానం చేసిన భరణం చెల్లించి పెండ్లికుమార్తెను తనదిగా చేసుకొని వివాహం చేసుకొనుటకు తిరిగివాస్తానని చెప్పి వెళ్ళినాడు. భూమిమీదికి తిరిగి వచ్చుటకు యేసు పరలోకానికి ఆరోహణ మౌవ్వడాన్ని, ఆయన మన పాపాలకు అపరాధరుసుమును చెల్లించి, మనకు రక్షకునిగా ఉంటానని వాగ్ధానం చేసి, తన దానిగా సంఘాన్ని చేసుకొని తిరిగివచ్చి తీసుకొని పోతానన్న యేసు వాగ్ధానానికి సాదృశ్యంగా ఉంది. ఆయనను మరణం నుండి తిరిగిలేపుట ద్వారా దేవుడు యేసు సిలువబలియాగాన్ని ఆమోదించి తద్వారా మానవాళికి పాపవిమోచన అనుగ్రహించెను.

పెండ్లి కుమారుని వాగ్దానానికి ఆమోదం తెలుపుతున్నాన్న మాటకు గుర్తుగా పెండ్లికుమారుడు అందించే ద్రాక్షారసపు గిన్నెను తీసికొని త్రాగాలి. అలాగే యేసు

రక్షణ వరాన్ని కృతజ్ఞతతో వ్యక్తిగతంగా ఆమోదించాలి, స్వీకరించాలి. ఆ విధంగా పెండ్లి కుమార్తె ఆమోదంతో వివాహం స్థిరపరచబడును. మనం యేసు రక్షణ వరాన్ని మనం అంగీకరించినప్పుడు, మనము ఆయన వారము, మన రక్షణ చెక్కుచెదరదు, పరలోకంలో అది చెల్లుబాటు అవుతుంది.

ఆ విధంగా చట్టపరంగా వివాహం అయినప్పటికీ, వరుడు తిరిగి తన ఇంటికి వెళ్ళి గృహమును సిద్ధపరచుతాడు. పెండ్లి కుమార్తె తన తండ్రి ఇంటిలోనే ఉండిపోతుంది, వరుని రాకకై సిద్ధపడి ఎదురుచూస్తూ ఉంటుంది. యేసు పరలోకానికి ఆరోహణమై, తన వధువైన సంఘాన్ని విడిచి వెళ్ళెను. ఆయన రాకకై మనం ఎదురుచూస్తూ సిద్ధపడుతూ ఉన్నాం. తండ్రీ సరైన సమయాన్ని నిర్ణయించి కుమారుని పండిస్తాడు. అప్పుడు కుమారుడు తన స్నేహితులను సమకూర్చుకొని, వారి రాకడను ప్రకటిస్తూ బూరధ్వని చేస్తే, పెండ్లి కుమార్తె ఇంటికి వస్తాడు. అదే విధంగా తండ్రియైన దేవుడు, ఒక రోజున యేసును వధువును తీసుకొని వచ్చుటకు సమయం ఆసన్నమైందని చెప్పి పంపిస్తాడు. దేవదూతలు పరివారంతో, బూరధ్వనుల మధ్య ఆర్భాటంతో ఆయన మధ్యాకాశానికి దిగి వచ్చినప్పుడు సంఘం ఎత్తబడును.

పాలస్తీనాలో పెండ్లి కుమారుడు పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెను తన ఇంటి తీసుకెళ్ళి ఏడు రోజుల వివాహపు వేడుకలు జరుపుతాడు. వారి జీవితకాలం పెండ్లి కుమారుని ఇంట్లో గడుపుతారు. అలాగే మనం కూడ గొర్రెపిల్ల వివాహ విందు 7 సంవత్సరాల పాటు జరుగును, అందులో పాల్గొంటాం. అలాగే అయన వధువుగా ఆయనతో నిత్యం జీవిస్తాం.

**ఎత్తబడుటలోని వాగ్దానం :** యోహాను 14:1-3 లో యేసు ఆయన బంధింపబడి, సిలువ వేయబడక ముందు రోజు రాత్రి ఈ మాటలు పలికెను. ఆయన తన శిష్యులను ఆదరిస్తూ, ప్రోత్సహిస్తూ మాట్లాడాడు. ప్రస్తుతపు సమస్యల వైపు చూడక వారు మహిమకరమైన భవిష్యత్‌వైపు వారు చాశారు. ఆ రోజుల్లో ఒక యువకుడు ఒక యువతిని వివాహమాడితే, ఆమెను తన తండ్రి ఇంటనే వదలిపెట్టి వారి కలిసి జీవించుటకు వీలుగా ఇంటిని నిర్మించి తరువాత వచ్చి ఆమెను తనతో తీసికొని పోయేవాడు. ప్రతి కుంటుంబం తమ సొంత గదులను ఏర్పాటు చేసుకావాలి. నూతన యెరూషలేము 2500 కిలోమీటర్ల ఇరువైపుల విస్తరించి ఉంటుంది. 100

మిలియన్ల మందిని ఆశ్రయమివ్వగల పెద్ద పట్టణం. ఎంత మహిమకరమైనదో ఊహించగలం. ఈ అందమైన సృష్టిని చేయుటకు యేసుకు ఆరు దినములు పట్టినవి. అయితే రెండు వేల సంవత్సరాలుగా సిద్ధపరుస్తున్న నూతన యెరూషలేము ఇంకెంత అద్భుతంగా ఉంటుందో!

ఆయనతో నివాసం చేయుటకు స్థలాన్ని సిద్ధపరుస్తున్నాను అని యేసు చెబుతున్నాడు. తిరిగి వచ్చి మనలను తీసికొని వెళ్తానని కచ్చితంగా అభయమిచ్చాడు (యోహా. 14:3). యేసు ఆరోహణమైనప్పుడు శిష్యులతో మాట్లాడిన దేవదూతలు కూడా ఇదే మాటను పలికారు – "మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చును" (అ.కా. 1:11). ఆయన తిరిగి వస్తాడు, ఆయన వెళ్లినట్లుగానే, అందరూ చూస్తారు, వాస్తవంగా, భౌతికంగా దేవుని కార్యక్రమంలో తదుపరి కార్యక్రమం – ఎత్తబడుట.

ఆరంభ క్రైస్తవులు ఆయన వాగ్దానం చేసినట్లు వస్తాడని ఎంతో ఆశతో కనిపెట్టారు. అయితే ఆయన రాకడ ఆలస్యమయ్యేసరికి కొందరు అపహాస్యం చేశారు. కొంతమంది విశ్వాసులు శ్రమలకు అహుతి అయ్యారు, కొందరు మసలితనంలో చనిపోయారు. అసలు యేసు వాగ్దానం చేసినట్లు తిరిగి వస్తాడా? లేదా? అని కూడా సందేహించారు. పౌలు ఇలాంటి ప్రశ్నలకు జవాబిచ్చెను.

**ఎత్తబడుటలో ప్రణాళిక :** 1 థెస్స 4:13–18లో పౌలు వివరించాడు. బైబిలో ఎత్తబడుట అనే మాట ఎక్కడ లేదు. అది లాటిన్ భాషలోని మాట, ఆ మాటకు అర్థం – "లాక్కొని పోవుట" ఆయన మనలను ఎత్తుకొని పోయేటప్పుడు తనతో నిద్రించిన మన ప్రియులను తీసికొని వస్తాడు. అనగా చనిపోయిన వెంటనే ఆత్మ పరలోకానికి వెళ్తే, శరీరం సమాధిచేయబడుతుంది (లూకా 23:43, ఫిలి. 1:23, 2 కొరింథీ 5:8). చనిపోయిన వారి ఆత్మలకు దేవుడు తాత్కాలిక దేహాలను ఇస్తాడు, ఆయన తిరిగి వచ్చేదాక. తరువాత సమాధిలో వున్న వారి శరీరాలను పునరుత్థానం చెందుతారు. మహిమ శరీరాలుగా మార్చబడతారు, అదే సమయంలో సజీవులంగా ఉన్న విశ్వాసులు కూడా మహిమశరీరముగా మార్చబడతారు. చనిపోకుండానే, ఈ రెండు గుంపుల వారు లేచి కలుసుకొనుటకు మధ్యాకాశానికి కొనిపోబడతారు.

ఈ సంఘటన సందర్భంగా మూడు శబ్దాలు వినబడతాయి. మిలటరీ శబ్దం లాంటిది – యేసు లాజరును సమాధిలో నుండి రమ్మని పిలిచినప్పుడు చేసిన శబ్దం లాంటిది (యోహా 11:43). తాను సిద్ధపరచిన ఇంటికి వధువును తీసికొని రమ్మని తండ్రి కుమారునితో అన్నప్పుడు కుమారుడు వధువును పిలిచే పిలుపు శబ్దం. రెండవది పెండ్లి కుమారుడు వస్తున్నాడని తెలియజేయుటకు చేసే బూరధ్వని. మూడవది – వారు మనలను పరలోకానికి తీసికొని వస్తూ , దయ్యాలను నాశనం చేసే గొప్ప యుద్ధానికి ప్రారంభ సూచనగా ఆనందంతో మిఖాయేలు మరియు ఇతర దేవతలు విజయకేక వేస్తారు.

**ఎత్తబడు వేగం:** రెప్పపాటున (1కొరింథీ15:51–53). ఎత్తబడే ఈ సంఘాని రెప్పపాటున జరుగును. హెచ్చరిక ఉండదు, బూర ఊదిన వెంటనే సర్దుకొనుటకు సమయం ఉండదు. పాపాన్ని ఒప్పుకొనుటకు, యేసును రక్షకునిగా అంగీకరించుటకు సమయం ఉండదు. ఇది జరుగుతుందని గ్రహించేలోగా అంతా జరిగిపోతుంది తక్షణమే మన శరీరాలు చనిపోయిన వారిని, సజీవులుగా ఉన్నవారికి యేసు లాంటి పునరుత్థాన శరీరముగా మారిపోతాయి. ఏ రీతిగా ఎలీషాలకు జరిగిందో ఆలాగున (ఆది. 5:24;హెబ్రీ 11:5; 2 రాజు 2:1,11).

**యెత్తబడుట, రెండవరాకడ:** ఈ రెండు వేరు వేరు ఎత్తబడుట యేసు మహిమకరమైన రెండవ రాకడ ఒకటి కాదు. దేవుని కార్యక్రమంలో మనం ఎదురుచూస్తున్న తదుపరి సంఘటన ఎత్తబడుట. నిజమైన విశ్వాసులను తనతో ఉండుటకు యేసు మధ్యాకాశానికి రావడం సంఘం ఎత్తబడుట, ఎత్తబడిన తరువాత ఏడు ఏండ్లకు రెండవ రాకడ వస్తుంది. పాపాన్ని అంతం చేయుటకు, తన రాజ్యాన్ని స్థాపించుటకు యేసు భూమిమీదికి తిరిగివస్తాడు. మరింత సమాచారం కోసం 'బైబిలు ప్రవచనం' అనే రెవ.డా. జెర్రీ స్మోయర్ గారి గ్రంథాన్ని చూడండి.

# 27. మహాశ్రమలు, వెయ్యేండ్లపాలన

**ముఖ్య సంఘటనలు :** మహాశ్రమలు (7 ఏండ్లు) వెయ్యేండ్ల పాలన (1,000 ఏండ్లు) ఆ తరువాత నిత్యత్వం.

**ముఖ్య ప్రజలు :** దేవుడు, యేసు, పరిశుద్ధాత్మ, దేవదూతలు, విశ్వాసులందరు.

**బైబిల్ వచనాలు :** ప్రకటన 21:1-4 "అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు నశించిపోయెను. సముద్రమును ఇకను లేదు, మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తెవలె సిద్ధపడి పరలకమందున్న దేవుని యొద్ద నుండి దిగివచ్చుట చూచితిని. అప్పుడు - ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది. ఆయన వారిలో కాపురముండును, వారాయన ప్రజలై యుందురు, దేవుడు తానే వారి దేవుడై యుండి వారికి తోడైయుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఉండదు, దు:ఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుటు వింటివి."

**సమయం :** ఎత్తబడిన వెంటనే

**భౌగోళిక స్థలం** : ప్రపంచ వ్యాప్తంగా

ఎత్తబడిన వెంటనే, సంఘము పెండ్లి కుమారుడైన యేసుతో వివాహ మహోత్సవం జరుగను (ప్రకటన 4:4, 5:6-8, 14, 19:). భూమి మీద నమ్మకంగా చేసిన సేవకు వారు బహుమానాలు పొందుతారు. అలాగే భవిష్యత్తులో ఏమీ చేయాలో కూడా నియమించబడును. (1కొరింథి 3:12-15, మత్త. 27:19, యోహాను 19:13, రోమా 14:10).




విశ్వాసులు ఎత్తబడి పరలోకంలో వివాహ మహోత్సవం జరుగుచుండా భూమిమీద మహాశ్రమలు ఆరంభమగును. దానియేలు 70వ వారం ఇది (దాని. 9:24-27) ప్రపంచ వ్యాప్తంగా వినాశనం జరుగునని ప్రవచించిన కాలు ఇది (యెహె. 38:19-23, 39:9,

25-29, ప్రకటన 6:19. కృపాయుగం ముగించబడింది, పాత నిబంధన కాలంవలె ధర్మశాస్త్రం ఉనికిలోకి వస్తుంది. పాపంపట్ల, అవిశ్వాసులుపట్ల దేవుని పగతీర్చుకునే ఉగ్రత దినము. యెషయా 61:1-3 పేర్కొన్నప్పుడు యేసు - దేవుని యొక్క పగతీర్చుకునే ఉగ్రత దినము" ముందు ఆగెను ఎదుకనగా మొదటి సారిగా వచ్చినప్పుడు ఆయన కర్తవ్యంలో ఇది భాగం కాదు (లూకా 4:16-21) అయితే ఎత్తబడిన తరువాత జరిగేది.

సాతాను ప్రపంచాన్ని ఏలుతాడు సంఘం ఎత్తబడగానే, తన కాలం అంతం కాబోతుందని సాతాను ఎరిగి దేవుని ప్రజలైన సంఘం పై దాడి చేసేందుకు ఉ ండదు గనుక, దేవుని ప్రజలైన యూదులమీద దాడి చేయుటకు పూనుకుంటాడు.

ఈ కాలంలో విశ్వాసులుగా మారిన యూదులు, అన్యులైన వారిమీద కఠినమైన దాడి జరుగును (ప్రకటన 12:7-9). ఇశ్రాయేలును నాశనం చేయుటకు సాతాను శాయశక్తుల కృషి చేస్తాడు (ప్రకటన 12:13-17). అతడు లోకాన్ని పాలిస్తాడు, పరలోకం నుండి క్రిందికి పారద్రోలబడినప్పటి నుండి తాను కోరుకుంటున్న సమయం ఇది. అతడు క్రీస్తు విరోధిలో నివాసం చేసి అతని ద్వారా లోకాన్ని ఏలుతాడు.

**అబద్ధ ప్రవక్త :** సాతాను నకిలీ త్రిత్వములో మూడవ వ్యక్తి (ప్రకటన 16:13). తండ్రియైన దేవునికి నకిలీ సాతాను, కుమారుడైన దేవునికి నకిలీ క్రీస్తు విరోధి, పరిశుద్ధాత్మ దేవునికి నకిలీ (పరిశుద్ధాత్మకు) అతడు యూదుడు (ప్రకటన 13:11). నిజమైన సంఘం ఎత్తబడిన తరువాత నకిలీ సంఘం ఏర్పడుతోంది దానికి అతడు పెద్ద. ఎవరైతే యేసును రక్షకునిగా అంగీకరించకుండా 'మతం' లో ఉంటారో వారిలో ఈ నకిలీ సంఘం ఏర్పడుతుంది (1తిమో. 4:1-2)

**సువార్తికులు** : దేవుని రక్షణ సందేహాన్ని అందరిలో పంచుకునే నూతన విశ్వాసులు ఎత్తబడిన తరువాత రక్షింపబడినవారు నిజమైన విశ్వాసులు, పరిశు ద్ధాత్మతో సహ పరలోకానికి ఎత్తబడతారు. పరిశుద్ధాత్ముడు ధర్మ విరోధిని ఆపేవాడు (1 థెస్స 2:5-9). తన వాక్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రకటించటకు దేవుడు అనేకరకలుగా ఏర్పాటు చేసాడు. 1,44,000 మంది యూదులైన సువార్తీకులు ఉంటారు. ఏలీయా ఎలీషా లేదా బాప్తిస్మమిచ్చు యోహానువలె ఎత్తబడిన తరువాత యూదులు రక్షణ నిమిత్తం యేసు వైపు మరలుతారు . వారు ప్రత్యేకించబడి సువార్తను

ప్రకటిస్తారు (ప్రక 7:1-8, 14:1-5), వారు పరిశుద్ధాత్మచేత ముద్రించబడతారు. కాబట్టి వారు చంపబడతారు (యోవేలు 2:28-32.) పెంతుకొస్తునాడు దృశ్యరూపంకంగా చూపించబడిన వారికి ఇది అసలైన నెరవేర్పు (అపో. కా 2). మహాశ్రమ వత్తిడి కారణంగా అనేక మంది యూదులు, అన్యులు రక్షణ కోసం దేవుని తట్టు తిరుగుదురు. మహాశ్రమ ఉద్దేశం కూడ అదే ఇశ్రాయేలీయులను దేవుని తట్టుత్రిప్పుట. (జెకర్యా 12:19, హోషేయా 3:4-5, రోమా 11:25-39, ప్రక 7:7) ఈ సువార్తకులు దేవుని వాక్యన్ని ప్రకటించుటకు భూదిగంతల వరకు బయలు దేరుదురు.

**మహాశ్రమలు ఆరంభం :** క్రీస్తు విరోధి ఇశ్రాయేలుతో ఏడు సంవత్సరాల ఒప్పందాన్ని కుదుర్చుకుంటాడు వారి ఆయుధాలను విడిచిపెట్టినట్లయితే వారికి శాంతి భద్రతలను కల్గిస్తానని అభయమిస్తాడు ( దాని 4:27). దీని వలన వారు నిస్సహాయ స్థితిలో ఉండిపోతారు. ఎత్తబడిన వెంటనే ఇది జరుగును క్రీస్తు విరోధి అధికారాంలోకి రాగానే ఎత్తబడేంత వరకు అతడు బయట పడడు (2 థెస్స 2:3) సజీవంగా ఉంటాడు గాని అతని అధికారాన్ని , హెూదాను ఎత్తబడేంతవరకు గుర్తించలేరు.

క్రీస్తు విరోధి లోకాన్ని మోసంచేసి అధికారంలోకి వస్తాడు. విడువబడిన వారు అతని అబద్ధాలను నమ్ముతారు (2 థెస్స 2:9-12) ఎత్తబడిన వారు ఏమైపోతారో అన్న విషయమై అతని జవాబు వింతగా ఉంటుంది. చెడ్డవారు కానిపోబడ్డారు మంచి వారితే ఉండిపోతారు (నోవహు రోజుల్లోవలె) లేదా అంతరిక్షంలోంచి చొచ్చుకొని వచ్చిన వారు కొనిపోయారు అని చెబుతారు. ఎత్తబడుటకు ఏదోఒక శాస్త్రీయమైన వివరణను ఇస్తారు. ఇదంతా జరిగినప్పటికి దేవుడు సార్వభౌముడు ఆయన సమస్తాన్ని నియంత్రిస్తాడు. మానవునికి సాతాను ఏది చేయాలన్న ముందు దేవుని అనుమతిని తీసుకోవలసిందే (1,2 యోబు; ప్రక 13:7;6:11; దాని 7-25)

**మహాశ్రమల 3 1/2 సంవత్సర కాలం:** లోకంలో శాంతిని, నిశ్చయతను తీసుకొని వచ్చుటకు క్రీస్తు విరోధి ప్రయత్నిస్తాడు. అయితే ఆ విశ్వాసుల మీద తీర్పు తీసుకొని వచ్చుటకు దేవుని సమము ఇది. రోబోయే ఈ తీర్పులన్నియు చుట్టలో కట్టబడి వున్నవి వాటిని యేసు మాత్రమే విప్పగలడు (ప్రకటన 5:1-14) వాటిని విప్పగానే తీర్పుల పర్వం ఆరంభమగును (ప్రకటన 6:1-17, 8:1-2).

ఈ సమయంలో ప్రజలందరిని ఐక్యపరుచుటకు బబులోను ప్రపంచ ముఖ్య పట్టణంగా చేయబడును. బాబేలు గోపురాన్ని నిర్మించ తలపెట్టి నిమ్రోదు లోకాన్ని ఏకం చేయాలని ఎలాగు భావించాడో అలాగు. బబులోను అబద్ధ మత వ్యవస్థకు కేంద్రం అవుతుంది (ప్రక 17) రాజకీయానికి కూడా కేంద్రం (ప్రక. 18).

క్రీస్తు విరోధి శాంతి ఒప్పందం ఉన్నప్పటికీ ఉత్తర భాగం (రష్యా, అరబ్బు దేశాల) వారితో కలిసి పాలస్తీనాను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తుంది. పాలస్తీనా సంపదను నియంత్రించేందుకు వారు అలాగు చేస్తారు. (యెహె. 38:1-11, 15-23; యోవేలు 2:2-21; యెష. 10:12, 30:31-33, 31:8-9). దక్షిణ భాగం (ఐగుప్తు) ఇశ్రాయేలు మీద దాడికి దిగుతుంది (దాని. 11:40). ఇశ్రాయేలు దేశం తమ ఆయుధాలను వదిలివేసినందున తిరుగబడలేక పోతుంది. అరబ్బులు అనేక రాయితీలు పొంది బలపడతారు. క్రీస్తు విరోధి నాయకత్వంలో పశ్చిమ భాగం ఈ దాడిని ఖండిస్తుంది ఆపలేదు (యెహె. 38:1-23). దేవుడు సహజాతీతంగా ఉత్తర భాగం వారిని ఓడిస్తాడు సొదొమ గొమొఱ్ఱాలవలె. ఆ యుధాలను కాల్చడానికి ఏడు సంవత్సరాలు పడుతుంది (యెహె. 39:1-4, 9-12). దీనిలో ప్రపంచ అధికార సమతుల్యత దెబ్బతింటుంది. క్రీస్తు విరోధి తిరుగులేని సూపర్‌పవర్‌గా ఎదుగుతాడు. మహాశ్రమల మధ్యకాలంలో డోమ్ ఆఫ్ రాక్ స్థలంలో యెరూషలేములో మూడవ దేవాలయం నిర్మించబడుతుంది. అక్కడ బలులు ఆరాధనలు జరుగుతాయి (మత్త. 24:15, దాని. 9:27,11:31, 2 థెస్స 2:3-4, ప్రకటన 91:1-2). ఎత్తబడక ముందు లేదా తరువాతైనా కట్టబడుతుంది. అయితే మహాశ్రమల మధ్యకాలంలో పూర్తిగా వినియోగంలోకి వస్తుంది. అరబ్బులకు పవిత్ర స్థలమైన డోమ్ ఆఫ్ రాక్ ను ఎలాగు తొలగిస్తారు? యూదులు దానిని ఏ విధంగా స్వాదీనపరచుకుంటారు? అందుకే యూదులు క్రీస్తు విరోధి పక్షాన చేరుతారు. రష్యా నాశనం చేయబడగానే అరబ్బులు వెనుకంజవేస్తారు. ప్రత్యేక అధికృతగా అరబ్బుల కోసం డోమ్ ఆఫ్ రాక్ ను బబులోనుకు మార్చబడుతుంది. ఏదో ఒక విధంగా క్రీస్తు విరోధి డోమ్ ఆఫ్ రాక్ స్థలాన్ని యూదులకు అప్పగిస్తాడు. దీనితో యూదులు క్రీస్తు విరోధిని పూర్తిగా నమ్మేస్తారు. అయితే త్వరలోనే మోసపాయామని విచారిస్తారు.

మొదటి సగం కాలం మహాశ్రమలు యుద్ధాలతోను, కరువులతోను, మరణాలతోను నిండిపోతాయి. గొప్ప భూకంపాలు భూమిని కుదిపేస్తుంది, ప్రతి

పర్వతాన్ని, ద్వీపాన్ని కదిలిస్తుంది. అయినా కొంత మేరకు శాంతి పూర్వకంగాను ఉంటుంది.

అయితే మహాశ్రమల మధ్యకాలం ఆరంభంతో అసలు కథ మొదలౌతుంది.

**మహాశ్రమల మధ్యకాలం:** భూమీమీద వున్న వారందరికి విశ్వాసులకు, అవిశ్వాసులకు అనేకమైన మార్పులు సంభవిస్తాయి (మత్త 24:20-22, ప్రకటన 6:17, 7:14, 11:1-3). యూదులకు విశేషంగా గడ్డుకాలం. "యాకోబు సంతతికి ఆపద తెచ్చుదినము" (యిర్మీ 30:7). అడాల్ఫ్ హిట్లర్ సృష్టించిన వినాశం కంటెను, స్పానీష్ విచారం కంటే ఘోరమైనవి మహాశ్రమలు (ద్వితీ. 32:35, ఒబద్యా 1:12-14). పాత నిబంధనలో "ప్రభువు దినము" గా వర్ణించచబడింది. ఇశ్రాయేలు రాజ్యాన్ని పురుద్ధరించే సమయం ఇది (1 థెస్స 5:2-3, యోవేలు 1:15, 2:1, 11, 31, 3:14, ఆయోసు 5:18-20, ఒబద్యా 15, జెఫన్యా 1:7-8, 14,18, 2:2-3, 14:1, మలాకీ 4:5).

ఈ సమయం ఎప్పుడొస్తుందో సూచిస్తూ యేసు కొన్ని నిర్ధిష్టమైన సూచికలను ఇచ్చాడు. ప్రసవ వేదనతో పోల్చాడు. దేవాలయం అపవిత్ర పరచబడుట, యూదులు సమకూడుట, ప్రపంచ వ్యాప్తంగా మోసాలు పెచ్చుమీరుట (మత్త 24:15-26).

ఈ కాలంలో, చెరలో వున్న అపవిత్రాత్మలు విడుదల చేయబడి ప్రజలను పీడించును (2 పేతురు 2:4, ప్రకటన 12:7-9 సాతాను తన కాలం ముగియవస్తుందని ఎరిగి వికృతంగా వ్యవహరిస్తాడు. క్రీస్తు విరోధి ఇశ్రాయేలులో చేసుకున్న శాంతి ఒప్పందం ఉల్లఘించి, దేవుని ఆరాధించకుండా నిషేదిస్తాడు (దాని 9:27, 12:11). తన ప్రతిమను దేవాలయంలో ప్రతిష్ఠించి ఆరాధించమంటాడు. ఆయనకు మాత్రమే అందరూ ఆరాధించాచలని శాషిస్తాడు. (దాని 11:36-39), ప్రకటన 13:14-15, 2 థెస్స. 2:4)

విశ్వాసులు కానివారందరు క్రీస్తు విరోదినే దేవునిగా ఆరాధిస్తారు, (2 థేస్స 2:11). అలాంటి వారందరికి 666 అనే గుర్తు వేస్తారు. ఆ గుర్తు లేని వారిని హతంచేస్తారు (ప్రకటన 13:7,18). ఈ రోజులు ఎంత భయంకరంగా ఉన్నప్పటికీ, ఆయన వైపు తిరిగిన వారికి క్షమాపణ అనుగ్రహిస్తాడు. మహాశ్రమల మధ్యకాలం ముందు మూడున్నర రోజుల ముందు, ఆయన తన శక్తిని తన ఇద్దరు సాక్ష్యుల

ద్వారా చూపించును. మోషే, ఏలీయా లాంటి వారు. వారిని ఎవరూ తాకలేరు. ఏవరైనా వారికి హాని తలపెడితే వారిని వారు హతం చేస్తారు. భయంకరమైన కరువు, తెగుళ్లను వారు రప్పిస్తారు (ప్రక. 11:13).

**మహాశ్రమల రెండవ మధ్యకాలం :** మరీ తీవ్రంగా ఉంటుంది, ముద్ర తీర్పులు వెలువడుతారు, బూర తీర్పుల చుట్టను యేసు విప్పుతాడు. 3 1/2 ఏండ్లు ఇవి కొనసాగుతాయి (ప్రకటన 8:7-9, 11:15-9) : బూర తీర్పులు అయిన వెంటనే పాత్ర తీర్పులు మొదలౌతాయి. ఆఖరు మహాశ్రమల చివరి ఏట (ప్రకటన 16:2-21), అర్మీగిద్దోను యుద్ధంతో ముగియును ఉత్తర భాగాన్ని దేవుడు ఓడిస్తాడు, అధికార సమతుల్యత దెబ్బతిటుంది పశ్చిమ భాగం క్రీస్తు విరోధి ఆధీనంలో పాలస్తీనాను ఆక్రమించుకుంటుంది (దాని. 7:7-8) దాని 11:36-42) సంకీర్ణ దేశాలను ఏర్పాటు చేస్తాడు (ప్రకటన 13:7, 17:13, కీర్తన 2:1-3). తూర్పు నుండి దాడి జరుగునని భావించి పర్వత శ్రేణుల మీద బలగాలను మొహరిస్తారు (జెకర్యా 12:2-3, 14:1-31). ఉత్తర భాగం ఓటమి పాలైంది గనుక తూర్పు భాగం 2 కోట్ల సైన్యంలో పాలస్తీనానను ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుంది (ప్రక 9:14-16). ఇది ఆర్మీగిద్దోను యుద్ధానికి నాంది పలుకుతుంది.

**మహాశ్రమల అంతం :** యేసు ప్రవచించిన ప్రసవ నొప్పులు ముగించినట్లుగా ఉంటుంది. ఆయన రెండవ రాకడతో అంతామౌను. ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు కాంతిని ఇవ్వడు, ఆకాశము నుండి నక్షత్రములు రాలును. ఆకాశమందలి శక్తులు కదిలింపబడును. క్రీస్తు మహిమ కనబడును (మత్త. 24:27-31). ఈ సమయంలో సమస్తం ఇంతకు ముందు లేనంత చెడ్డగా మారును. ఆఖరి అంతం దగ్గరపడింది. ఇది అతి భయంకరమైన మహా దిము (యోవేలు 2:31, మలాకీ 4:5). ఇద్దరు సాక్షులు చంపబడతారు. వారి శవాలు మూడున్నర రోజులు యెరూషలేము వీధిలో పడి ఉండగా సర్వలోకం చూస్తుంది. తరువాత అద్భుతంగా వారు తిరిగి జీవంపొంది బ్రతికి పరలోకం కొనిపోబడతారు (ప్రకటన 11:7-12). ఈ సమయంలో చివరి బూర తీర్పు మరియు పాత్ర తీర్పులు కొనసాగుతాయి (ప్రక 11:15-19, 16:17:21).

తరువాత ఆర్మిగిద్దోను యుద్ధం ఒకరినొకరు యుద్ధ చేయుటకు ప్రపంచాని సైన్యం అంతా ఒక్క చోట చేరుతుంది. యేసు తన పరివారాన్ని వెంటబెట్టుకొని (తన

ప్రజలు, దూతలు,) భూమిమీదికి దిగివచ్చి, ఆ సైన్యాన్ని జయిస్తాడు. ఆయనను వ్యతిరేకించే వారిందరిని నాశనం చేస్తాడు (యోవేలు 3:2, 3:11–16, దాని 11:40–45, జెకర్యా 12:1–9, 14:1–5, యెష 33:10, 34:2–3, యిర్మీయా 25:27–33) మగిద్దో పట్టణం నుండి వాందరు బయలుదేరుతారు – యెహె. 38:9, ప్రక 16:16). దక్షిణం నుండి యెహోషాపాతు లోయ ద్వార సైన్యం బయలుదేరును (యోవేలు 3:2) యెరూషలేములోకి (జెకర్య 12:2, 14:1–3) తరువాత్ ఎదోము వరకు (యెష. 34:1–6, 63:1). 200 మైళ్ల దూరం – ఆయన వచ్చినప్పుడు ఈ సైన్యం అంతా నాశనం చేయబడను (ప్రకటన 11:5, 19:11–20, కీర్త. 2:2, జెకర్యా 12:1–9, 11–20, కీర్త. 2:2, జెకర్యా 12:1–9, 14:1–4, యెష. 33:1–34:17, 63:1–6, 66:1–6, యిర్మీ 25:27–33, దానియేలు 11:45). ఈ ఓటమితో అన్యజనుల కాలం అంతమగును. ఈ కాలం బబులోను ఆక్రమణల నుండి ప్రారంభమై ఇప్పుడు అంతమగును. అన్యులు యెరూషలేమును పాలించిన కాలం (లుకా 21:24). ఇప్పుడు యేసు తన సింహాసానాన్ని అధిరోహిస్తాడు. ఇది రెండవ రాకడ.

## వెయ్యేండ్లకాలం



**రెండవరాకడ :** మహిమా ప్రత్యక్షత అని కూడా పిలువబడుతుంది. బైబిలులో 318 సార్లు దీని గురించి ప్రవచించబడింది (తీతు 2:13). యేసు తానే పరలోకం నుండి దిగివస్తాడు, ఆయనతో మనం ఉంటాం (దాని 7:13–15 మత్తయి 26:62–65) ఆయన నోట నుండి వచ్చిన ఒక్క మాట చేత ఆర్మీగిద్దోను యుద్దానికి చేరివచ్చిన మొత్తం సైన్నాన్ని నాశనం చేస్తాడు (ప్రక. 19:11–20) ఆయన రాకడను ప్రతి నేత్రం చూస్తుంది (జెకర్యా 14:3–5, అ.కా. 1:9–11 దాని 13–15). తమ మెస్సీయాను తిరస్కరించినందుకు యూదులు రొమ్ము కొట్టుకుంటారు (జెకర్యా 12:10–14).

యేసు ఓలీవ పర్వతం మీద పాదం మోపును (జెకర్యా 14:5, ప్రకటన 14:1) ఆయన రాకడ కోసం 1,44,000 మంది కనిపెడుతూ ఉంటారు (ప్రక. 14:1). తూర్పు ద్వారం నుండి ఆయన యెరూషలేములో ప్రవేశిస్తాడు (యెహె. 10:18–19, 11:22–24). యేసు ఈ భూమీ మీద ఉన్నకాలంలో, దేవుని మహిమ ఆయనలో

నివాసం చేసింది (యోహా 1:1-14, మత్తయి 17:1-3, మార్కు 9:2). ఇప్పుడు దేవుని నివాసం క్రైస్తవులతో ఉంది ఎందుకంటె ఆయన ఆత్మ మనలో నివాసం చేస్తున్నాడు గనుక ( 1కొరింథీ 3:16-17;6:19; 2కొరింథీ 6:16).

**వెయ్యేండ్ల పాలన :** సృష్టి చేయబడినప్పటి నుండి జరిగిన దానికి ఇది ముగింపు. యేసు మొదటి సారి వచ్చినప్పుడు యూదులు ఆయనను మెస్సయగా అంగీకరిస్తే అప్పుడే వెయ్యేండ్ల పాలన ఆరంభమైయ్యేది. ఈ కాలంలో భూమి ఏదోనుతోట స్థితికి చేరుకుంటుంది (మత్త. 13:31-33)

ఈ వెయ్యేండ్లకాలం ఎలాగుంటుందో అనేక లేఖన భాగాలు వర్ణిస్తాయి. క్రీస్తు తన సింహాసనం మీద నుండి పాలిస్తాడు (జెకర్యా 14:9). ఆయన ప్రవక్త (పాత నిబంధన-గతం), యాజకుడు (క్రొత్త నిబంధన (వర్తమానం) ఇప్పుడు రాజు (ప్రస్తుతం - వెయ్యేండ్ల పాలన). యేరూషలేము ప్రపంచ ముఖ్య పట్టణం (జెకర్యా 8:3, 3:14-17). దేవాలయము నిర్మించబడును, భూమి స్థిరపరచబడును (49-48) ఇశ్రాయేలు దేసం హెచ్చించబడును (యెష. 62:1-12). నూతన హృదయం (యిర్మీ 31:3-32), 32:37-41, యెహె. 36:24-28). క్రీస్తును అందరూ ఆరాధిస్తారు (యెష. 12:1-6, 26:1-9, 35:10, ఆమోసు 9:11-12).

విశ్వాసులు క్రీస్తుతో కూడా ఏలుతారు (ప్రక. 3:21, 5:9-10, 11:15-18, 15:3-4, 19:16, 20:4-6). యూదులు సురక్షితంగా జీవిస్తారు (యెహె 20:33-38). హతసాక్షులు కాని యూదులు, అన్యులైన విశ్వాసులు భౌతిక శరీరంలో వెయ్యేండ్ల పాలనలో జీవిస్తారు (మత్త 25:31-46). అబ్రాహాము సంతానానికి దేవుడు చేసిన వాగ్ధానాన్ని ఇది నెరవేర్చును (2 సమూ 7:8-12). వారు వివాహం చేసికొని పిల్లలను కంటారు. పాపం చేయకపోతే ఆదాము హవ్వలు ఎలాగు ఉండేవారో అలాంటి జీవితాన్ని జీవిస్తారు.

వెయ్యేండ్ల పాలన కాలంలో (మిలీనియం) నియమావళి కొండమీద ప్రసంగం (మత్త. 5-7 అధ్యా) నీతి అంతట కొనసాగుతుంది (యెష 11:1-5, యిర్మీ 33:15-16, యెహె. 34:23-24). విశ్రాంతి, ఆనందం, సమాధానం అంతట ఉండును (యెష 11:10, 21:1-12, 54:11-14, యిర్మీ 23:5-6, 31:10-14, యెహె. 34:11-15, జెకర్యా 8:3-6). భూమి దీవించబడి, ఫలవంతంగా ఉ

ండును (కీర్త 72:16, యెష 27:6, 35:1–2, 7–9, 55:12–13, యెహె 34:11–15, 26–27, 36:30–35, యోవేలు 3:17–21, ఆమోసు 9:13–15. జెకర్యా 8:12). జంతువులు మనిషికి భయపడవు (యెష. 11:6–8, యెహె. 34:25). బాధలు నొప్పులు ఉండవు (యెష. 65:20,22, 11:9, 60:18, యిర్మీ 23:5–6) వెయ్యేండ్ల పాలన గురించి వివరించే లేఖన భాగాలు (యెహె. 40:1–4, యోవేలు 3:17–21, యెష. 11:7, 65:25) కొద్ది పాటి మార్పులు, చేర్పులలో నిత్యత్వపు స్థితికి చేరుకుంటుంది (2 పేతు. 3:13). కాలం ఉండదు. నిత్యత్వం అంటే నిరంతరం అని అర్థం కాదు. కాలం అనేది ఉండదు గనుక అనంతరం వెయ్యేండ్ల పాలన ముగింపు వరకు సజీవులుగా ఉన్న విశ్వాసులు పునరుత్థాన శరీరాలను పొందుతారు, అదే విధంగా వెయ్యేండ్ల పాలనలో చనిపోయిన వారు కూడా పునరుత్థాన శరీరాలు పొందుతారు (ప్రక 21:24). నిత్యపట్టణం, యెరూషలేము (యెష. 14:1–3, ప్రక. 21:1–9, 9–27), చంద్రుని అంత పెద్దది అది.

ప్రకటన గ్రంథం ముగింపులో, ఏదోను తోటలో పోగొట్టుకున్నవన్నియు తిరిగి పొందుతాము. బైబిలో ప్రారంభం, ముగింపుకు మధ్య ఎంతో సంబంధం ఉంది. పతనఫలంగా (పాపం, శాపం) ఇక ఉండదు, ఇకనుంచి జీవితం పరిపూర్ణత ఉంటుంది (ప్రకటన 21:1–22:20). పరలోకంలో కొన్ని ఉండవు ఇక (ప్రక 2122 అధ్యా). సముద్రం ఉందదు (21:1), కన్నీళ్లు, మరణం, దు:ఖము, ఏడ్పులు ఇక ఉండవు (21:4), పాపులు ఉండరు (21:8), భయం ఉండదు (21:12), సూర్యుడు, చంద్రుడు ఉండవు (21:23), రాత్రి ఉండదు (21:25), పాపం, కీడు ఉండదు (21:27), రోగాలు లేదా గాయాలు ఉండవు, (22:2), శాపం ఉండదు (22:3). నిత్యత్వంలో పరలోకంలో ఉండేవి (ప్రక. 21–22) దేవునితో సమాధానం (21:3,7,22). నిత్యనూతనత్వం (21:5), జీవజలం (21:6, 22:1), ఊహించలేని అందం 21:16), ఐశ్వర్యం (21:18–21), వెలుగు (21:23, 22:5). జీవవృక్ష ఫలం (22:2), నిరంతరమైన దేవునిసేవ (22:3) యేసు సింహాసనం మీద కూర్చొని నిరంతరమైన ఏలుబడి (22:5).

**పరలోకం విశ్రాంతి స్థలం** (హెబ్రీ 4:2–11, ప్రక. 14:13), సంపూర్ణమైన జీవం (1 కొరింథీ 13:12), పరిశుద్ధత (హెబ్రీ 12:14, ఎఫెసీ 2:21), ఆనందం (1 థెస్స 2:19, యూదా 24), మహిమ (2 కొరింథీ 4:17) ఆరాధన (ప్రక

7:9–12, 19:10) అది నిత్యత్వం వరకు కొనసాగును (యోహా. 6:51, 1 పేతురు 1:25, 2 పేతురు 3:18, 2 యోహా. 2:, హెబ్రీ 13:8, ప్రక 1:8, 22:13). మరింత సమాచారం కోసం జేర్రీస్మోయర్ రచించిన “బైబిలు ప్రవచనం” అనే గ్రంథాన్ని చదవండి!

**ఇప్పుడు అనుదిన జీవితం మీద ప్రభావం** – రాబోయే విషయాలను చూస్తూ ఉన్నప్పుడు, యేసును రక్షకునిగా అంగీకరించామనే నిశ్చయతకు కోరాలి. ఆయన నీ జీవితానికి ప్రభువై ఉండాలి. ఈ విషయములో మనం ఆదరణను, ప్రోత్సహాన్ని పొందగలం – మనం భూమిమీద జీవించే ఈ జీవితంలోని సమస్తం తాత్కాలికం అని ఎరిగి యేసు కోసం ప్రతి నిముషం జీవించేలా మనకు సహాపడాలి. ప్రభువు రాకడను గురించిన సత్యానికి మరియు ఆయన ఎదుట మనం నిలువబడతామనే సత్యానికి, మనం అనుదిన జీవితాన్ని జీవించుటకు గల సంబంధం ఎంతో అద్భుతం – ఆయన పరిశుద్ధుడు గనుక ఆయన కోసం ఎదురుచూచే ప్రతి ఒక్కడు కూడ పరిశుద్ధంగా ఉండాలి.”

**ముగింపు :** బైబిలో బయలుపరచినట్లుగా నిత్యం నుండి నిత్యత్వం వరకు గల చరిత్రను మనం చూశాం. చరిత్రను కాలనుగుణంగా విభజించి ముందు కాలం, తరువాత కాలానికి ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉందో చాశాం.

యేసు వరకు సంఘటనలు నేపథ్యంలో మనం పాత నిబంధన పునాదిని చాశాం. తరువాత యేసు జీవితం యొక్క నిర్మాణాన్ని చాశాం. అఖరుగా, యేసు ఏమి సాధించుటకు వచ్చాడో ఆ విషయాలతో కూడిన నూతన నిబంధన మిగతా విషయాలలో ఏ విధంగా నిర్మించబడిందో చూశాం.

నీవు ఈ గ్రంథంలో దేవుని వాక్యాన్ని చదివేలా ప్రేరేపిస్తుందని నేను ఆశిస్తున్నాను. నీవు బైబిలును చదువుచుండగా సరైన అవగాహన కలిగిస్తుందీ గ్రంథం. బైబిలు కేవలం చరిత్ర అస్థిపంజరం కాదు, అది మన అధ్యాత్మిక పోషణ కారకము కూడాను. నీవు నేర్చుకునేది నీకు పోషణ ఇవ్వడమే కాకుండా నిత్యత్వానికి నీవు తీసుకొని పోయేది (యెష. 40:8, 1 పేతురు 1:25) ఆయన వాక్యాన్ని నీవు చదువుతూ ఉండగా దేవుడు నిన్ను సమృద్ధిగా దీవించును గాక!

**ముగింపు మాటలు :**

ఈ గ్రంథాన్ని వ్రాయుటలోని అధికృతను నేను ఆస్వాదించాను. దీనిని చదువుతున్నందుకు ధన్యవాదాలు. నీ స్పందనను వినగోరుచున్నాను. ఈ గ్రంథాన్ని మెరుగుపరచుటకు ఏవైన సూచనలు , ప్రశ్నలు , ప్రార్థనావసరతలు ఉంటే, దయచేసి నాకు వ్రాయండి. నా ఈ మెయిల్ – jerry@smoyer.net.

ఆయనను నీవు సేవిస్తూ ఉండగా దేవుడు నిన్ను దీవించును గాక ! ధన్యవాదమలు. ఆయన రాకడ కోసం వేచి చూస్తూ ఉండుము. ఏ గడియలోనైనా ఆయన రావొచ్చును!

– జెర్రీ స్మోయర్

